
ంధ్రసచిత్రవారపత్రిక
16.2.73



1971 వ సంవత్సరపు బ్రిటన్ క్రీడాకారిణి రాకుమారి "ఆనీ"

పురుషుడు
ఎప్పుడూ మహారాజే.
అతని మగువ
అతనికి మహారాణి.
వారి పాప ఆనందరాశి.

కుటుంబంలోగల
అనేక ప్రవృత్తులే
మఫత్‌లాల్
బట్టలకు ప్రేరేపకాలు!



మెఫ్రిన్ ఎస్టర్‌కాట్ టెరొసెల్

గిలిగింతలు పెట్టే రకాలలో,
ముదురు రంగులలో, ముచ్చటైన
ప్రింట్లతో 'మెఫ్రిన్' 100%
పాలియెస్టరు చీరలు మరియు
పాలియెస్టరు కలిపిన కాటన్ చీరలు;
'మెఫ్రిన్' పాలియెస్టరు కలిపిన
డ్రెస్ మెటీరియల్సు — తేలికయైన
లాన్సు, వేసవి కాంబ్రిక్సు మరియు
సొగసైన, మనోహరమైన
పాప్లిన్సు, హుందాయైన రంగులలో,
చారలలో, గళ్లలో 'ఎస్టర్‌కాట్'
పాలియెస్టరు కలిపిన కాటన్
సూటింగులు; ఆధునికమైన,
అద్భుతమైన రంగులలో మరియు
ప్రింట్లలో 'టెరొసెల్' పాలియెస్టరు
కలిపిన కాటన్ షర్టింగులు.

మఫత్‌లాల్
గ్రూప్

హైదరాబాద్ నోట్ బుక్

హైదరాబాదులేఖ వ్రాస్తూ శ్రీయుతులు తిరుమలరామచంద్రగారు డిశంబరు 3వ తేదీన జరిగిన విప్లవ వివాహమును హర్షించుచూ వ్రాసిన సమాచారములో మేనరికం చేసుకోవటమేదో తప్పు చేసేటట్లు వ్రాశారు. దొంగతనంగా యింట్లోనించి పారిపోయి ఎవరినో పెండ్లిచేసుకోవడమనేది సమాజ విప్లవముగా తీసుకోవచ్చు. కాని సమాజముతో వధూవరులిద్దరూ ధైర్యముగా ముందు నిలబడి వేయిమంది పండిత వంశములో పుట్టిన వారి పెద్ద వారు మనస్ఫూర్తిగా ఇచ్చే ఆశీర్వచనములు తెచ్చు కుంటేగాని సమాజము వారి విప్లవ వివాహాన్ని ఒప్పుకున్నట్లు అవదు. అట్లు కానిచో వారి వివాహము వారిద్దరి స్వయంకృతాభిప్రాయముగానే వుండిపోయి సమాజ ఉద్ధారణకేవిధమైన తోడ్పాటు లేకపోవును.

—మామిడిపూడి వేంకటకృష్ణన్, (మదరాసు)

దండగ

హైదరాబాద్‌నోట్‌బుక్‌లో కుక్కలు ప్రస్తావన వచ్చింది. మొరిగె కుక్కలు హైదరాబాద్‌లో వుంటే పురపాలకులేం చేయగలరు? మొరిగే కుక్కలను అదుపులో పెట్టగలవారు పురపాలకు లన్నారు 'తిరుమల' వారు. నిజంకావచ్చు. తిరుమల వారి కోరికప్రకారం పురపాలకులు కుక్కలనోళ్ళు కట్టి దానికి ఏం చేయాలన్న సలహాకోసం ఢిల్లీ పరుగెత్త గలరు! అదో ఖర్చు దండగ.

—శ్యాం ప్రభాకరం, (చెక్కలి)

అ పో హ లు

నాగార్జునసాగర్ నీటిని ఆంధ్ర — తెలంగాణాల మధ్య పంపకం గురించి కొందరు కొన్ని అపోహలకి లోనయినట్లు తెలుస్తున్నది.

ఈ క్రింది వివరాలని బట్టి నిజాన్ని తెలుసుకోవచ్చు!

* 1967—68 ఇరిగేషన్ సంవత్సరంలో ఎగువ కాలువలోకి (తెలంగాణా పక్కకి) సుమారు 77 వే. కో. ఘ. అ.ల నీటిని వదిలారు.

* అదే ఏడు కుడి కాలువలోని (ఆంధ్రప్రాంతం పక్కకి) సుమారు 74 వే. కో. ఘ. అ. నీటిని వది లారు.

* 1969 లో తె.వి.కా.సం. పేర 'ప్రత్యేక తెలంగాణా జిందాబాద్'' అన్న శీర్షికలో వెలువడిన కరపత్రంలో మాత్రం '90 శాతం సేద్యపు నీటి పారుదల సౌకర్యాలు ఆంధ్రప్రాంతానికి లభిస్తే'' యని పేర్కొందిట. దానిని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జనసంబంధ శాఖవార్కు 29—1—1969 నాడు విడుదల చేసిన ఉత్తరం లోని సమాచారమే సరియైన ఇవ్వటం జరిగింది.

—ఒక విలేఖరి

ఉత్తరాలు

నిన్న - నేడు - రేపు

నిన్న ఏముందంటే...

వెనుకటి కెవడో నువ్వు శనగపప్పు పట్రా.
నేను పొట్టు పట్టుకొస్తాను.
ఇద్దరం కలిసి ఊదుకుతిందాం అన్నాట్ట.
మనం సరేసరే అన్నాం ఎంతతెలివి తక్కువ వాళ్ళం.

వెనకటి కెవడో నువ్వు నా నోట్లో వేలుపెట్టు
నేను నీ కంట్లో వేలు పెడతాను అన్నాట్ట.
మనం సరేసరే అన్నాం.
ఎంత అమాయకులం మనం.

వెనకటి కెవడో నువ్వు మా ఇంటి కొచ్చినప్పు
డేం తెస్తావ్
నేను మీ ఇంటి కొచ్చినప్పు డేం ఇస్తావ్‌అన్నాట్ట
మనం సరేసరే అన్నాం
ఎంత బుద్ధిహీనులం మనం.

మద్రాసులో తమిళులతో కలిసుందాంరి
అనుకున్నాం— 'విడవిల్లే' పొమ్మన్నారు.
మూటాముల్లె సర్దుకొని చాప కర్రా చంకన
పెట్టుకొని
కర్నూలులో కాపరం పెట్టబెట్టి హైదరాబాదు
చేరాం
'జాగా నహీ' పొమ్మన్నారు చివరికి.

నేడు జరుగుతున్న దేమంటే...

గుంటూరో విజయవాడో వెళ్ళి అలుపు తీర్చుకొని
కుదుటబడదాం అనుకుంటే
ఆయాసం తగ్గించుకొని హాయిగా బతుకుదాం
అనుకుంటే
అరెస్టులు, కాల్పులు, కర్ఫ్యూ, మాటవలట్ట్లే
నాలుగు,
భాష్పవాయువు, లాఠీ చార్జీలు, సీ ఆర్ పీ
మిలటరీ, పోలీసులు.


సుఖం శాంతీ లేకుండా చేశారు.
నీ ఇంట్లో నీకు స్థానం లేదు.
నీ గడ్డపై నీకు స్వాతంత్ర్యం లేదు.
నీ రాష్ట్రంలో నీకు ప్రతిపత్తి లేదు.


నీవంట్లో నెత్తురు చల్లబడింది.
ఢిల్లీవాళ్ళ పిరికి మాటలు విని.
నీ గుండెలో ధైర్యం తగ్గింది.
ఢిల్లీవాళ్ళు ఇచ్చిన వాగ్దానాలు నమ్మి.
నీ ఎముకల్లో గట్టి తగ్గింది.
నీకు ఢిల్లీ గాలి సోకింది.

ఇప్పటికైనా నిద్రలే
ఆంధ్రులది ఆరంభ శూరత్వం అనే మాట
తొలగించాలి.
ఉద్యమానికై నిలబడు.
ఆశయం సిద్ధించేదాకా
అపర పరశురాముడివై అవతరించు.

రేపు నువ్వు ఏం చెయ్యాలంటే...

ప్రకాశాన్ని గుర్తు తెచ్చుకో
ప్రతాపంతో పోట్లాడు.
పట్టాభిని తలుచుకో
పట్టుదలతో ఎదురొడ్డు.
దుగ్గిరాలని తలచుకో
ధైర్యంతో ముందుకు పో.
గురజాడని మననం చేసుకో.
గురిచూసి లక్ష్యం సాధించు.
పొట్టి శ్రీరాములు మాట గుర్తుంచుకో.
గట్టివాళ్లమని రుజువు చెయ్యి.
ఉక్కు కాకాని పేరు నిలబెట్టు.
దేశభక్త కొండా, దేశోద్ధారక నాగేశ్వరరావు
అపరచాణక్యుడు కళా వెంకటరావు.
పెద్దవాళ్ళ ఆశీస్సులు మనకున్నాయి.
పద ముందుకు.





కాల్షియం శాండోజ్ బిడ్డకు ఎందుకు ఇవ్వాలో హేతువు లెన్ని?
బిడ్డ నోటిలో పళ్లన్ని
ఎముకలు, పళ్లు దృఢంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దలకన్న పెరిగే పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. కాల్షియమును దేహమునకు తేలికగా లభింప చేస్తుంది కాల్షియం శాండోజ్. కమ్మని రాస్ప్బెరీ రుచి గలిగి, చప్పరించుటకనువైన బిళ్లల రూపంలో, పరిశుద్ధమైన కాల్షియమును లభింప చేస్తుంది కాల్షియం శాండోజ్.
రోజుకు 4-6 బిళ్లలు ఇస్తే చాలు. ఎముకలు, పళ్లు దృఢంగా పెరగటమేకాక విటమిన్లు సి, డి, B12 ప్రయోజనం కూడా లభిస్తుంది.
కాల్షియం ఉత్పత్తులలో, యావత్ప్రపంచంలో సిద్ధహస్తులైన శాండోజ్ వారిచే అది తయారు చేయబడింది.
కాల్షియం-శాండోజ్®
SANDOZ
ప్రతి రోజు ప్రతి వారికి
పెరుగుదలకు కాల్షియం
4 నెలల్లో కాల్షియం తీసుకున్న పిల్లలు తీసుకోని వారి కన్న త్వరగా పెరిగారని శాస్త్రీయ పరీక్ష ఋజువు చేసినది.

dCP/CS/4f te

మనకి నాయకత్వం కొరత లేదు.
ఉద్యమం పెల్లుబికించి
విప్లవం చెలరేగింది
అటు ఢిల్లీ నుంచి ఇటు హైదరాబాద్ దాకా
గడగడలాడించి నీ ఆశయం నెరవేర్చుకో.

టి. వి చెప్పినట్లు చెయ్యి— సీఆర్ పీ హుష్‌కాకి
తెన్నేటి చెప్పినట్లు విను— మిల్టరీ ఖబడ్దార్.
ఎ బి నడిపించినట్లు నడు— ఎన్ జీ వో అంతా ఏకం కండు
అచ్యుతమాట చెవినపెట్టు— అంతిమ విజయం మనదే

రక్తంతో సంతకం చేసి
మనసా వాచా కర్మణా
త్రికరణ శుద్ధిగా ఉద్యమంతో నడు.
నీ ఆశయం ఆశ కాదు. దురాశ అంతకంటే కాదు.
అది నీ హక్కు— ఆ మాటకొస్తే జన్మహక్కు.

అమ్మకీ జై ఇందిరమ్మకీ జై
ఆవూదూడా జిందాబాద్
అని వెర్రిగా గొర్రెల మందలా
గుడ్డెద్దు చేలో పడట్లు చేసావ్.

తల్లే తనయుడిని దూషిస్తోంది.
కంచే చేను మేస్తోంది
ఇప్పుడు నీకు కావల్సింది పార్టీ కాదు.
పట్టుదల. యెలుగెత్తి చెయ్యెత్తి జై ఆంధ్రా
అంటూ సాగిపో ప్రచండ సూర్య తేజస్సు
తో కదలి పో. ముందుకు పో అంతిమ
విజయం మనదే.

—కె రాధారో, (హైదరాబాద్)

ఉత్తరాలు

విశాఖపట్నం

ఈవుత్తరం కాలోచితంగా వుండకపోవచ్చు. ఆలు చూలు లేకుండా అన్న సామెత స్ఫురించవచ్చు. అయినా రాస్తున్నాను

ఆంధ్రదేశంలో యింత జననష్టం ధననష్టం జరిగింతరువాత ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అవతరించడమో లేక ముల్కీచట్టం రద్దు కావటమో ఖాయం. శ్రీమతి ఇందిరాగాంధీ వున్నంత వరకు ముల్కీచట్టం రద్దుకావటం అసంభవం అందుచేత ప్రత్యేకాంధ్రరాష్ట్రం యేర్పడ్డం తప్పదని అనుకోవచ్చు. అప్పుడాంధ్రులు ప్రాంతీయాభిమానాలకు తావివ్వకుండా ఆధునికంగా అభివృద్ధికి వుపయుక్తమైన నగరాన్ని రాజధానిగా యెన్నుకోవాలి బిడారు వర్తకుల్లా గుడారాల్లో వుండొద్దని మనవి చేసుకుంటున్నాను.

ఈ ఆధునిక యుగంలో ఒకనగరం యొక్క ప్రాముఖ్యం, భౌగోళికంగా దాని వునికి, బయటి ప్రపంచంతో అన్ని మార్గాల్లో (గాలి, నీరు, భూమి) దానికున్న ప్రయాణ సౌకర్యాలు, వృత్తిజీవంతమైన వాతావరణం మీద ఆధారపడివుంటుందన్న విషయం అందరకు తెలిసిందే ఈ లక్షణాల్ని దృష్టిలో వుంచుకొని పరిశీలించినట్లైతే ఆంధ్రదేశంలో విశాఖపట్టణం కంటే మరో అనువైన స్థలం కనపట్టంలేదు.

ఉక్కుకర్మాగారాల్లాంటి భారీ పరిశ్రమలు స్థాపించడానికనువైన భూభాగం, కూతవేటు దూరంలో నడచిపోయే నగరాల్లాంటి నోడలకు సురక్షితమైన రేవు, మధ్య నిర్విరామంగా తిరిగే రైలు బళ్ళు, పక్కనే వందానికి దిగుతున్న విమానాలు ఒకేచోట ఒకేసారి చూసే అవకాశం ఆంధ్రదేశంలో మరోచోట లేదనుకుంటాను

మూడువైపుల యెర్రటి కొండలతో లధగాధన అభిరుచుల కనుగుణ్యంగా నగరాన్ని నగిషీ చెక్కవచ్చు, వూరుమధ్య మెట్లమీద వుద్యానవనాలు వికసింపజేయవచ్చు, మనోహరమైన మెరీన్‌డ్రైవ్ వేయవచ్చు

సాంస్కృతికంగా అభివృద్ధి చెందిన వూళ్ళలో విశాఖకూడా ఒకటి ఆంధ్రవిశ్వవిద్యాలయం వుండనే వుంది చలనచిత్ర పరిశ్రమ సుళువుగా అభివృద్ధి చెందే వాతావరణం అవకాశం లేక పోలేదు

ఇదంతా నొకయెత్తు కేంద్రప్రభుత్వం దృష్టి విశాఖమీద వుండటం నొకయెత్తు కేంద్రం యిచ్చే ప్రాముఖ్యతకు తోడుగా రాష్ట్రప్రభుత్వం కూడా రాజధాని ప్రతిపత్తి యిచ్చినట్లైతే అతిస్వల్పకాలంలో అంతర్జాతీయ విమానాశ్రయంతో బాటు మన విశాఖ కూడా దేశ ముఖ్యనగరాల జాబితాలో నిస్సందేహంగా చేరుతుంది

—ఆర్ సత్యనారాయణ పట్నాయక్
(జి. వుదయగిరి)

(63వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర
వారపత్రిక


వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

శుక్రవారం : 16—2—73
శ్రీవిరోధినామ సం॥ పుష్యమాస ॥ శు॥ చతుర్థి
సంపుటము : 66 సంచిక : 22

స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం స్నేహలత.
(ఫోటో. అనంత్‌దేశాయ్)


నేను విన దలుచుకోలేదు
ఆంధ్రుల ఇబ్బందులు
ఆందోళనకి ముందు
ఎంత విచారకరం! ఆంధ్రులెప్పుడూ నాతో చర్చించనేలేదే
ఆంధ్రుల్లో ఆందోళన వార్తలు
ఇప్పుడు
ఎంత హాయిగా ఉంది!
విజయవాడ రేడియో స్టేషన్ మూత!
సైన్యం
సి.ఆర్.పి.
ప్రజలని భయపెడుతూ మదపుటేనుగుల స్వైర విహారం
బయలు పడే ప్రయత్నం
సమైక్యత
సమైక్యతా వాదులు

హైదరాబాద్ నోట్ బుక్


తిరుమల రామచంద్ర

డాక్టర్ రెడ్డి స్పష్టీకరణ

ఆ మధ్యన రెడ్డి విద్యార్థి వసతి గృహంలో జరిగిన సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ సమైక్యం తన వాంఛితమని ఎలుగెత్తి చాటిన డాక్టర్ చెన్నారెడ్డి, నెల తిరగకముందే, ఇంద్రజిత్— క్షమించండి— చంద్రజిత్ యాదవ్ వర్గం నియమించిన హైపవర్ సంఘం సభ్యుడయి వుండీ కూడా జనవరి 21 వ తేదీన ఆ రెడ్డి విద్యార్థి వసతిగృహం ఆవరణలోనే జరిగిన తెలంగాణా కాంగ్రెస్‌వాదుల సమావేశంలో- కాదు కాదు- మహాసభలో ప్రత్యేక తెలంగాణారాష్ట్ర సంసిద్ధికి శాంతియుత, రాజ్యాంగబద్ధ పద్ధతులతో ప్రయత్నించడం అవసరమని పునరుద్ఘాటించడం కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చునేమో కాని, ప్రజాభీష్టం మన్నించడమంటే ఏమిటో, ప్రజోద్యమ శక్తి అంటే ఏమిటో తెలుసుకొన్నవారు చాల హర్షించారు. నాయకుడనేవాడు, మహాత్ముని అనేవాడు, తత్త్వవేత్త అనేవాడు నీలాకాశంనుంచి పిడుగులాగ జనమధ్యంలోకి ఊడిపడడు; నాయకునికీ, అనుయాయులకు ఒక్క అడుగు ముందూ వెనకా వుంటుంది, కొన్ని కొన్ని సందర్భాలలో, కాని ఆ పన్నెండు అంగుళాలే చరిత్రలో పన్నెండు మైళ్ళ— పన్నెండామడలు అవుతుంది. ఎవరు ఏమన్నా, ఎవరు కాదన్నా, డాక్టర్ చెన్నారెడ్డికి జనబలం వున్నమాటను ఆయన రాజకీయ ప్రత్యర్థుల మనస్సులకు తెలుసు. శ్రీ చొక్కారావు, శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీ వంటి సమైక్యవాదులూ జనాభీష్టం గ్రహించి ఇటు రావడం చాలమందికి కనువిప్పు కావాలి. ఆయారాం, గయారాములు ఎప్పుడూ, ఎక్కడా వుంటారు. వారి విషయం మనకు వద్దు.

రాష్ట్రపతి పాలన తర్వాత

రాష్ట్రపతి పాలన విధించబడినా, కొన్ని అనాహూతాలు జరుగుతుండడం నగరంలో ప్రముఖులు కొందరికి కష్టదాయకంగానే వుంది. రాష్ట్రపతి పాలన ఉద్దేశం అనంత



విజయవాడలో ఇటీవలి ధ్వంసకాండ దృశ్యం.

పరిస్థితి సంపూర్ణంగా భిన్నంకావడమేకాని, అందతుకు పద్ధతులుకాదని రాజనీతి పండితుల అభిప్రాయం. ఉభయ ప్రాంతాల శాసన సభ్యులు తమ వాంఛితాలను అటు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి, ఇటు డాక్టర్ చెన్నారెడ్డికి స్పష్టపరచి, ఆంధ్రప్రాంతంవారు రిపబ్లిక్ దినోత్సవం కానుకగా తమ ఇస్తీఫా పత్రాలూ ఇంద్రప్రస్థానికి ప్రత్యేక దూతతో పంపారు గనుక, శాసన సభను సమావేశపరచి బలాబలాలు తేల్చడం పాడికాదా ?— అన్నది పలువురి అభిప్రాయం. 'శాసన సభలో బలం మాత్రం చాలదు, పూర్వం శాసన సభలో బలం వుండి, తెలంగాణాలో ఉద్యమం అణగారిపోలేదు గదా అని అంటే, విభజన సమస్యపై ఎన్నికలో, రెఫరెండమో పెట్టండి ఒక్క పిట్ట ప్రతికూలలగా ఓటుచేస్తే ఒట్టు!—' అన్నారు ఒక తటస్థ ప్రముఖులు. రాష్ట్రపతిపాలన వచ్చింది కదా! ప్రధాని పంచసూత్ర ప్రణాళికను గురించి, కలసివుంటే కలదు సుఖం సూక్తిని గురించి ప్రసంగించేవారు ఒక్కరయినా, కృష్ణా—గోదావరులు దాటివెళ్ళి నచ్చజెప్పిన పాపానపోయారా ? ఎన్నిమంచి అవకాశాలను చేజేతులా జారవిడుచుకున్నారు పాపం!— అన్నారు మరొక రాజకీయ విద్యార్థి. ఏమైనా, 'ప్రధానిని మనం ఇంతగా సమర్థించినందుకు ఇదా మనకు బహుమానం?' అని ఒక శాసన సభ్యురాలు అనడం మాత్రం దగ్గరివారికి విచారం కలిగించింది; ఇతరులకు నవ్వులాటయినా.

ఆంధ్ర పితామహుని సంస్మరణ

తెలంగాణా తల ఎత్తుకొనడానికి జరిగిన ఉద్యమాలన్నిటిలోను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధం కలవారు ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావుగారు. ఆయన 88 వ జయంతి జనవరి 22న శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో శ్రీ దాశరథి రంగాచార్యుల అధ్యక్షతన జరిగింది. **అప్పుడు. అటువంటినాయకులు ఇప్పుడ**

లేకపోయారే అన్న భావం ప్రతివారికి కలిగింది. హనుమంతరావుగారితో సన్నిహితంగా పనిచేసిన శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు, రావి నారాయణరెడ్డి, కోదాటి నారాయణరావు ఆయన గుణగణ సంకీర్తన చేసి, కృషిని వివరించారు. ఆయన ఉద్యమం కృషిని గురించి శ్రీ కేశవగోపాల్, రచనా వ్యాసంగం గురించి శ్రీ చింతపట్ల సుదర్శనం వ్యాసాలు చదివారు. హనుమంతరావుగారు ఒక సంస్థ; ఒక వ్యక్తి కాదు; ఆంధ్రప్రదేశ్ విడిపోయినా, ఆయన ఆంధ్రపితామహుడే, తెలంగాణా పితామహుడు కాదు అన్నది ఆయనను సన్నిహితంగా కొన్నేళ్లపాటు దర్శించిన నా నమ్మకం.

తెలుగు వెలుగు

పాపం! ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంవారు జనవరి 21 వ తేదీనుంచి వారం వారం ప్రసారిస్తున్న తెలుగు వెలుగు ప్రత్యేక కార్యక్రమం సమ్మెక్యరక్షణకు ఏం తోడ్పడుతుంది! శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు పరిశోధనా పరమేశ్వరులనడంలో సందేహంలేదు, వారి వ్యాసాలు సమ్మెక్యవిఘ్నను, ప్రాచీన ప్రాభవ నవనీతాని శ్రోతలకు అందిస్తున్నవన్నదీ నిస్సంశయమే కాని, చలువలు ముంచుకొచ్చినప్పుడు అమృతమూ పనిచేయదు; గరళమూ ... చేయదు.

శ్రీ పి. ఆర్. రాజుకు సన్మానం

జనవరి మధ్యన నవ్యనాటక సంస్థ 8 వ అఖిలభారత సంగీతనాటక పోటీల నిర్వహించిన సందర్భంలో ప్రముఖ చిత్ర కారుడు, భారత కళాపరిషత్ గౌరవ కార్య దర్శి శ్రీ పి. ఆర్. రాజు సన్మానించబడ్డారు.

ఢిల్లీలో జరుగుతున్న ఆసియా 72 ... పారిశ్రామిక ప్రదర్శనాన్ని అందులో క... ఏవిధంగా ప్రదర్శితమయింది స్వయంగా దర్శించి, నివేదిక సమర్పించడానికి ఆంధ్ర ప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ ఆర్టిస్ట్స్ సంస్థ శ్రీ పి. ఆర్. రాజును, శ్రీ మనోహ... ...త్‌ను జనవరి ఆఖరువారంలో ఢిల్లీ... పంపింది. ఇంతకుముందు ఈ సంస్థ శ్రీయుతులు బోలేకర్, చంద్రశేఖర్, నరేంద్రరాయ్ అనే చిత్రకారులనూ పంపింది.

శ్రీ వి. కె. రావు


ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా వున్న శ్రీ వల్లూరి కామేశ్వరరావుగారు (ఐ. సి. ఎస్) రాష్ట్రపతి పాలనలో గవర్నరుకు మొదటి సలహాదారుగా నియమితులు కావడం అందరికీ హర్షకారణమయింది; రాష్ట్ర విభజనలో ఎవ్వరికీ అన్యాయం జరుగదనే విశ్వాసమూ కలిగింది.

శ్రీ రావుగారు మద్రాసు లయోలా కళాశాలలో పట్టభద్రులై కేంబ్రిడ్జికి వెళ్ళి పట్టభద్రులై 1937 లో ఐ. సి. ఎస్. అయ్యారు. స్వాతంత్ర్య సంసిద్ధివరకు బెంగాల్‌లో వివిధ పదవులు నిర్వహించారు. స్వాతంత్ర్యానంతరం విశాఖ కలెక్టరుగాను, ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ శాఖల కార్యదర్శిగా పనిచేసి, 1959 నుంచి 63 వరకు కేంద్రంలో పనిచేసి, ఆంధ్రప్రదేశ్‌కువచ్చి వివిధ పదవులు నిర్వహించి ప్రధాన కార్యదర్శి అయ్యారు.

శ్రీ రావుగారు నిరాడంబరులు, చక్కని మర్యాద, ఆప్యాయం ఒలికే పలకరింపు, నిష్పక్షపాతంగాను, న్యాయంగాను పనులు జరుగుతాయి వీరివల్ల అనే విశ్వాసం ఎదుటివారికి కలిగించే చూపులు, ప్రవర్తన, కృషి మున్నగు వాటితో వాస్తవమైన అలనాటి ఐ.సి.ఎస్.ల సత్సంప్రదాయాన్ని తలపిస్తున్న శ్రీ రావుగారు, ఈ క్లిష్ట సమయంలో మొదటి సలహాదారు కావడం హర్షదాయకం కాక మరేమవుతుంది?

ఉపశ్రుతి

'మావోళ్లు ఎప్పుకే పువ్వరని మీరంటున్నరు గని మా రెడ్డిసాబ్ ఇస్పీచ్ విన్నరు గదా?' అన్నాడు ఒకసభలో ఒక శ్రోత నాతో. 'అయినా మీ పద్ధతి మాత్రం పెద్దక్క ఒలి తెగితే (కట్నం విషయం పరిష్కారమైతే) చిన్నక్క ఒలి తెగుతుంది అన్న మీ సామెతగానే వుందండీ!' అన్నాను.



విజయవాడ వీధులలో సైనిక విహారం

ఆకాశవాణి — ప్రశాంతంగా వుంది

వై. యాదగిరి



ఆకాశవాణి, వార్తలు చదువుతున్నది అవాంతరాల అబద్ధాలరావు

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉంది. నిన్న విజయవాడ, విశాఖపట్నాల నుంచి బయలుదేరి వెళ్ళే అన్ని రైలు బళ్ళను వారం రోజులపాటు రద్దుచేసినట్లు దక్షిణ మధ్య రైల్వేవారు ప్రకటించారు. అనంతపురంలో నిన్న జరిగిన స్వల్పమైన కాల్పులలో కనీసం అయిదుగురు మరణించినట్లు అధికార వర్గాల అంచనా.

ముఖ్యమంత్రి నిన్న ఢిల్లీ చేరుకున్నారు. ఆయన కేంద్రనాయకులతోనూ, సివిల్, మిలిటరీ అధికారులతోనూ చర్చలు జరుపుతారు.

ప్రత్యేక రాష్ట్రమే తమ ప్రగాఢ వాంఛ అని, ఆంధ్రుల అన్యాయాలను సహించబోమని తెలంగాణాకు చెందిన కొందరు శాసన సభ్యులు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

గత రెండు నెలలుగా సమ్మె జరుపుతున్న రాష్ట్ర ఎన్. జి వోలు తిరిగి తమ పనులకు హాజరవుతున్నారని, సచివాలయము, రాష్ట్ర ఇతర పట్టణాలలో పనులలో హాజరయిన సంఖ్య నూటికి తొంభై శాతం అని నిన్న హైదరాబాదులో ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు

సామ్యవాదానికి, ప్రభుత్వ ప్రగతిపథ ధోరణికి ఆటంకం కలిగించేందుకే ఆంధ్రోద్యమం జరుగుతున్నదని, కొందరు స్వార్థపర శక్తులు, అసాంఘిక మూలాలు, పెట్టుబడిదారులు ఉద్యమం కొనసాగిస్తున్నారని కొంతమంది పేర్లు ప్రకటించని శాసన సభ్యులు హైదరాబాదులో ఒక ప్రకటన చేశారు.

పూర్తి వివరాలు,

ఆంధ్రప్రదేశ్ నలుమూలలా పరిస్థితి ప్రశాంతంగా వుంది. నిన్న అర్ధరాత్రి కొద్దిగా పొద్దుపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని నూటికి నూరుపాళ్ళు అన్ని నగరాల్లో పరిస్థితి ప్రశాంతంగా వుందని మా ప్రత్యేక విలేఖరి బోగట్టా.

విజయవాడ డివిజనులోని అన్ని రైళ్ళ రాకపోకలను ఒకవారం రోజులపాటు రద్దుచేసినట్లు ద మధ్య రైల్వేవారు ప్రకటించారు. విజయవాడ, గుంతకల్లుల మధ్య రైలు పట్టాలను ఆందోళనకారులు పూర్తిగా తొలగించినట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ఆస్తులకు జరిగిన నష్టాలను ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తిచేయవచ్చునని, కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు ఆంధ్ర ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అనంతపురంలో నిన్న జరిగిన పోలీసుల కాల్పుల తరువాత పరిస్థితి ప్రశాంతంగా ఉంది. నిన్న కాల్పులలో మరణించిన పండ్రెండు సంవత్సరాల బాలుడు, మరిద్దరు స్త్రీల భౌతిక కాయాలను పోలీసులు మృతుల బంధువర్గాలకు అప్పగించారు

ముఖ్యమంత్రి నేటి తెల్లవారుఝామున ఢిల్లీ చేరుకున్నారు. ప్రశాంతంగా వున్న ఆంధ్రనగరాల పరిస్థితి గురించి ఆయన కేంద్రనాయకులతోనూ, మిలిటరీ అధికారులతోనూ చర్చలు జరిపి ఆంధ్రప్రాంతానికి కనీసం రెండు, మూడు బటాలియన్ల ఆర్మీ యూనిట్లు అవసరమని, కేంద్రనాయకులపై ఒత్తిడి తీసుకు రాగలరని ఆయన సన్నిహిత వర్గాలవారు నొక్కి చెప్పారు.

ఆకాశవాణి, మీరు వార్తలు వింటున్నారు.

'ఆంధ్రుల అన్యాయాలు — తెలంగాణీయుల అవస్థలు' అనే ఒక ఉద్గ్రంథాన్ని నిన్న రాష్ట్రమంత్రి ఒకరు ఆవిష్కరించారు ఆంధ్రులు మద్రాసు ఉమ్మడి రాష్ట్రం ఉండినప్పటి నుంచి పొందిన లాభాలు, తెలంగాణాలో వారు స్వార్థంతో స్థాపించిన కోట్లాది రూపాయల విలువ చేసే కర్మాగారాలు, సంస్థలు గురించి అందులో కూలంకషంగా చర్చించారు అని, ఈలాంటి ఉద్గ్రంథాలు ఇంకా ప్రాయవలసిన అవసరమున్నదని ఆయన అన్నారు.

ఇప్పుడే అందిన వార్త......

నిన్న హైదరాబాదు నగరంలో అత్యవసరంగా జరిపిన సమావేశంలో రాష్ట్ర నాయకులు ఒకరికి 'ఆంధ్రకిశోర' బిరుదు ప్రధానం చేశారు; స్వార్థశక్తులు, పెట్టుబడి వర్గాలకు చెందిన స్త్రీలు, పురుషులు, బాలురు ఆయన నియోజక వర్గంలోని ఇంటికి వెళ్ళి ఉద్యమంలో చేరమన్నప్పుడు ఆయన అందుకు ప్రతిఘటించి వెంటనే హైదరాబాదుకు చేరుకున్న సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఈ సన్మానం గావించారు. ఈ సమావేశానికి తండోపతండంగా జనం హాజరై ఆయన ధైర్యాన్ని శ్లాఘించారు. శ్రీ ప్రకాశంగారి తర్వాత ఆంధ్రకిశోర బిరుదు పొందిన వారిలో ఈయన రెండవ వాడని శ్రోతలకు తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ప్రశాంతంగా వుందని కేంద్ర ప్రతినిధి వర్గం ఒకటి ప్రధాన మంత్రికి తమ నివేదిక సమర్పించారు. ప్రధానమంత్రి బంగ్లాదేశ్ విముక్తి

పేదలకు శ్రద్ధాంజలి ఘటించేందుకు నేడు ఢాకా చేరుకుంటారు. అంతవరకు ఆంధ్రప్రదేశ్‌లోని తాజా రాజకీయ పరిస్థితిపై చర్చలు వాయిదా పడతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో అరెస్టయిన వారి సంఖ్య బహు స్వల్పమని, కొంతమందిని మాత్రమే ముందు జాగ్రత్త చర్యల క్రింద అరెస్టు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రతినిధి ఒకరు తెలియజేశారు ఎట్టి అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడకుండా ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని జైళ్ళను ఖాళీ చేయించి సిద్ధంగా వుంచవలసిందని కోరడానికి జైళ్ళశాఖా మంత్రి నిన్న లక్నో చేరుకున్నారు.


ఎన్. జి. వో.లు త్వరత్వరగా తమ విధులకు హాజరవుతున్నారు. రాష్ట్ర కార్యాలయాలలో పరిస్థితి ప్రశాంతంగా వుంది. నిన్న రాజభవన్ నుంచి విడుదలయిన ఒక ప్రకటనలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి చెందిన కొందరు నాయకులను కొంతమంది సివిల్ సర్జన్లను ఉద్యోగంలోంచి తాత్కాలికంగా బర్తరఫ్ చేసినట్లు ప్రకటించారు.

ఏది ఏమైనప్పటికీ ప్రశాంత పరిస్థితి నెలకొనే దాకా, ఆంధ్రోద్యమ నాయకులతో చర్చలు అసంభవమని కాంగ్రెసు నాయకులు శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ శంకర్ దయాల్‌శర్మలు స్పష్టం చేశారు.

చిన్న రాష్ట్రాలవలన దేశ పురోగతి దెబ్బతింటుందని, దేశ రాజకీయ భవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడుతుందని ప్రధాన మంత్రి గతరాత్రి ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజించడం వలన దేశంలో ఇతర రాష్ట్రాలపై ప్రభావం ఏర్పడుతుందని, అందువలన ఎట్టి పరిస్థితులలోనైనా ఆంధ్ర, తెలంగాణీయులు కలిసి ఉండాలని ఆమె అన్నారు

ఇప్పుడే అందిన తాజావార్త ... కాకినాడ సమావేశంలో రాష్ట్ర విభజన జరగకపోతే హింసాయుతమైన విప్లవం జరుగుతుందని, ప్రపంచ చరిత్ర పుటలు మార్చివేస్తుందని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రెండు లక్షల మంది హాజరయిన ఒక సమావేశంలో ప్రకటించారు.

ముఖ్యమంత్రి గతరాత్రి పొద్దుపోయిన తరువాత ప్రధానమంత్రితో అర్థరాత్రి అయిదు



గ మ ని క

ఉత్తరాలు రాసేవారు తమ పూర్తి పేరు, చిరునామా ఇవ్వటం అవసరం. ఇవి లేని వాటిని ప్రచురణకి పరిశీలించ లేము.

సంపాదకుడు
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఆకాశవాణి...

సెకన్లపాటు ఆంధ్రప్రదేశ్‌లోని తాజాపరిస్థితిపై సుదీర్ఘమైన చర్చలు జరిపారు. ఆయన ఆ తరువాత దేశీయ వ్యవహారాల మంత్రిని, రక్షణమంత్రిని విడివిడిగా కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీకి ప్రయాణంచేయడం త్రిశతమానం దాటిన సందర్భంగా ఆయనకు ఘనమైన ఒక సన్మానసభ ఏర్పాటు చేయబోతున్నారు ఇటీవలే నూతనమంత్రులుగా ప్రమాణస్వీకారంచేసిన అష్టమంత్రులు ఈ సన్మానసభకు సారధ్యకులుగ వుంటారని ఈ సభ తాత్కాలిక కన్వీనరు ఒకరు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ప్రశాంతంగా వుంది మూడునెలలుగా సాగుతున్న ఆంధ్రోద్యమసందర్భంగా పలునగరాలు, పట్టణాలు, గ్రామాలలో వీధులలో పేరుకుపోయిన తుపాకీ తూటాలు, బాష్పవాయువు గోళాలు, రాళ్ళు, గాజుపెంకులు, ఇతర భస్మీపటలం తొలగించేందుకు, సైనిక సహాయం కోరాలని ఆంధ్రపురపాలక సంఘాల అధ్యక్షులు జరిపిన ఒక ప్రత్యేక సమావేశంలో కేంద్రాన్ని కోరారు.

ఆకాశవాణి, మీరు వార్తలు వింటున్నారు.

ఆకాశవాణిని స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా మార్చాలని ఇవాళ కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఆకాశవాణి భవనం ఎదుట ప్రదర్శనాలు జరిపారు. ఆకాశవాణి వాస్తవ విరుద్ధమైన వార్తలు ప్రసారంచేస్తున్నదని వారు ఒక వినతిపత్రంలో ఆరోపించారు. అయితే ఈ ఆరోపణ సత్యదూరమని ప్రసారశాఖ మంత్రి తీవ్రంగా ఖండించారు.

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగానే ఉంచుతూ, తెలంగాణాకు మరో గవర్నరును, రాష్ట్రహైకోర్టులో అదనపు ప్రధాన న్యాయమూర్తిని నియమించడంవలన సమస్య కొంతవరకు పరిష్కారం కావచ్చునని సమైక్యతను బలపరుస్తున్న కొందరు శాసనసభ్యులు ఒక ప్రకటనచేశారు.

ప్రత్యేక బడ్జెట్లు, అదనపు ముఖ్య కార్యదర్శి, రెండు విడివిడిఉద్యోగ సంఘాలు రెండు ఈజీటు ఒకటే నిష్పత్తిలో ఉద్యోగ పంపకాలు చాల సమ్మతమైనవేనని వారు అభిప్రాయ



పడ్డారు అయితే జంటనగరాలలో ఆంధ్రుల రక్షణకోసం ఉమ్మడి పోలీసు దళంతోపాటు, ఇద్దరు పోలీసు కమిషనర్లు ఉండాలని, జంటనగరాలలో నేరాలుచేసిన ఆంధ్రులను, తెలంగాణీయులను విడివిడిగా ఆయా ప్రాంతాలకు చెందిన అధికారులే అరెస్టు చేయాలని వారు కోరారు.

వచ్చేనెలలో జంటనగరాలలో ఆంధ్రులకు ప్రత్యేకంగా కట్టిన ఆసుపత్రి భవనానికి ప్రారంభోత్సవం జరుగుతుంది. ఆంధ్ర ప్రాంతాలవారు స్థాపించే కళాశాలలో ప్రవేశం రెండూ ఈస్టు ఒకటి నిష్పత్తిలో ఉండాలని తెలంగాణాకూ చెందిన విద్యార్థి ఫ్రంట్ ఒకటి నిన్న హెచ్చరించింది.

వార్తలు ముగించేముందు విశేషాలు మరోసారి..

మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ప్రశాంతంగా వుంది. కాకినాడ, విశాఖపట్టణం, విజయవాడ, అనంతపురం జిల్లాలకు చెందిన అన్ని కుగ్రామాలలోనూ వారం రోజులపాటు నిరవధికంగా కర్ఫ్యూ విధించారు రేపు కేంద్రనాయకులు కొందరు ఆంధ్రలో విమాన పర్యటన చేస్తారు.

ఆకాశవాణి, వార్తలు ఇంతటితో సమాప్తం. ●

ఒక వారం విపరీతం

ఘాటాక్షుడు

లారీ బోల్తా

దక్షిణ వైనాడు జిల్లా కల్పట్టి అనే వూరి సమీపంలో ఓ లారీ బోల్తా కొట్టినందువల్ల (9 వ తేదీ) ఒకవ్యక్తి మరణించాడనీ, ముగ్గురు ఆడవారితోసహా మొత్తం 11 మంది గాయపడ్డారనీ వార్త చెప్పింది. లారీలో అంత మందెలా వున్నారో చెప్మా!

చేపల పులుసులో విషం

కరూరులో 35 ఏళ్ళ చెన్నమ్మ, ఆవిడ పిల్లలు శాంతి, పచ్చయ్యప్పన్, సెల్వి, మారి, నటరాజన్ కలిసి చేపల పులుసు పోసుకుని అన్నం తిని, ఆవెంటనే స్పృహతో పడిపోయారట. వైద్య సహాయం



జరిగేలోగానే పచ్చయ్యప్పన్, శాంతి చనిపోయారట. ఆ పులుసు తిన్న ఓ కుక్క కూడా చనిపోయిందట. చేపలలో విషం వుందా, లేక పులుసులో విషం కలపబడిందా అన్న విషయం పోలీసు ఆలోచిస్తున్నారట.

కాకినాడ సమావేశానికి వెళ్తున్న బస్సుకి ప్రమాదం

కాకినాడ ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యుల సమావేశానికి 50 మందిని తీసుకు వెళ్తున్న బస్సు (21వ తేదీన) తుని ప్రాంతంలో ప్రమాదానికి గురైన ఫలితంగా తొమ్మండుగురు చనిపోయారట. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారట.

కూలిపోయిన యాత్రికుల విమానం

200 మంది హాజీ యాత్రికులను సౌది అరేబియా నుంచి నైజీరియాకు తీసుకు వెళ్తున్న ఓ బోయింగ్ 707 (జోర్డాన్) విమానం మొన్న 22వ తేదీన కానో నగర ప్రాంతంలో నేలకూలిన ఫలితంగా సుమారుతొంభై ఆరుగురు చనిపోయారట.

విచారణలో అత్యాచారం

బెంగుళూరు కిర్లోస్కరు కర్మాగారంలో, క్లర్కు పని చేస్తున్న కృష్ణమూర్తి అనే ఆయన్ని అదే కర్మాగారంలో పని చేస్తున్న కొందరు పనివారు డిశంబరు ఆరో తేదీన తన్నారన్న విషయం మీద మొన్న ఫదో తేదీ ఆ ఆఫీసు అధికారులు విచారణ జరుపుతున్నారట. అదే సమయంలో కృష్ణమూర్తి, ఆ నిందితులైన పనివారూ విచారణ జరుగుతున్న హాల్లోకి వచ్చారట. వస్తూనే ఆ యిద్దరు పనివారూ చట్టున కృష్ణమూర్తిని కత్తితో పొడిచేశారట. విచారణ చేస్తున్న ఆఫీసర్లు వారిని అడ్డుకునేసరికి ఒకతను పారిపోయాడట. శివనాగి అనే ఆఫీసరుకు కూడా పొట్టలో విపరీతమైన గాయం అయ్యిందట. కృష్ణ మూర్తి చనిపోయాడనీ, శివనాగి పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుందనీ పోలీసులు తెలియజేశారు.

దొంగల అఘాయిత్యం

11 వ తేదీ రాత్రి రెండు గంటలకు బెంగుళూరు విశ్వేశ్వరపురంలోని ఓ యింటి తలుపు ఇద్దరు దొంగలు తట్టి, తలుపు తెరిచిన ముసలావిడ నోరు మూసి, ఓ స్తంభానికి కట్టేసి, ఆ యింట్లోంచి 14 వేల ఖరీదు చేసే నగలూ నట్రా తెచ్చుకున్నారట.




గుండెలో గుండు సూదులు

మద్రాసులో 24 ఏళ్ళ కల్యాణరామన్ అనే ఓ వ్యక్తి గుండెజబ్బు కారణంగా జనరల్ ఆసుపత్రిలో చేరాడట. ఎక్స్‌రే పరీక్షలో అతని గుండెలో ఒకటి, ఆ చుట్టుపక్కల మూడు— మొత్తం నాలుగు గుండుసూదు లున్నాయట. ఈ విషయం తెలియజేస్తూ, ఏటివల్ల లోపలికి ఏ ప్రమాదమూ లేదని, అతనికి వచ్చిన గుండెజబ్బుకూ, యీ గుండు సూదులకూ ఏ సంబంధమూ లేదని డాక్టర్లన్నారట.

బోల్తాకొట్టిన బస్సు

పాల్ఘాటు జిల్లాకు చెందిన పల్లి వద్ద 7 వ తేదీ ఓ బస్సు బోల్తా కొట్టిన కారణంగా ముగ్గురు మరణించారట. 60 మంది గాయపడ్డారట.



బస్సులో అంతమంది జనం వుంటే అది తిరగబడకేం చేయగలదు! జనం పుష్పప్పుడు నుంచి బస్సెక్కకేం చేస్తారు!

పనిమీద వెళితే ప్రాణంమీదకు

మాంజూర్ పట్నానికి చెందిన 45 ఏళ్ళ నారాయణసెట్టి అనే ఆయన చిత్తూరుకు దగ్గర్లో వున్న చాపురిపల్లికి ఏదో పని మీదవెళితే, అక్కడ ఆయన్ని లారీ గుద్దిందట. విపరీతమైన గాయాలతో ఆయన వెల్లూర్ ఆసుపత్రిలో మరణించారట.

హోటల్లో యువకుని శవం

బెంగుళూరు గాంధీనగరంలోని ఓ హోటల్లో ఓ రూములో 25 ఏళ్ళ యువకుని శవం దొరికిందట. ఆ హోటల్లో దిగిన ఆ యువకుడు, ఎంత తెల్లారినా రూము తలుపు తెరుచుకు రాలేదని పోలీసులకు తెలియజేస్తే, వాళ్ళొచ్చి తలుపు పగలేసి చూశారట. ఆ యువకుని పేరేమిటి, ఏ వూరివాడు, పది హత్యా, లేక ఆత్మహత్యా అన్న విషయాల మీద పోలీసులు ఆరాతీస్తున్నారు.

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి...

బి. జె. ఆర్, గుంటూరు

మగవాళ్లంతా మీ ఆఫీసు వైపుకే వస్తున్నట్టున్నారు బహుశా మీమీద స్ట్రయిక్ చేస్తారను కుంటాను...

అంచేత పారి పొమ్మనా నీ సలహా! బాగుంది నాయనా నేనేం ఫాక్టరీ యజమానినా? రాజకీయ వేత్తనా జనాన్ని చూసి దాక్కుందుకు!

జి. ఎస్. ఆర్, నాగ్‌పూరు (మహారాష్ట్ర)

స్త్రీ స్వాతంత్ర్యానికి గమ్యం ఎక్కడ? ...మాకు ఉద్యోగాలు లేకుండా చేశారు. కలహాలు చెలరేగించి శాంతిసుఖాలు లేకుండా చేశారు. బ్రాసియర్సు లేకుండా తిరుగుతున్నారు...యిదేనా 'మోడ్'గా వుండడం?

టట్! టట్. యు ఆర్ గెటింగ్ వోల్డు యంగ్ మేన్! రంగద్దాలు తీసేసి ప్రపంచాన్ని చూడు మనసులోని కల్మషాన్ని పారద్రోలి ఆడదానికేసి చూడు. అంతా అర్థం అవుతుంది

వి. ఎస్. ఆర్, గుంతకల్

ఎంత అహంభావం కల ఆడదైనా చివరకు భర్త పాదాలవద్ద దాసోహం అనవలసినదే కదా?

అయ్యో! ఎందుకూ పాపం!

ఆడదాని ఆయుధాలలో అలుక అత్యంత ముఖ్యమైనది కదా?

ముఖ్యమైనదీ, ముద్దయినదీ కూడా.

కె. ఎస్. ఆర్, పల్లూరుపాలెం

పావన్న చిత్రంలో మీరు ముందు నడవడం మీ వెనుక ఆర్ద్రగారు నడవడం ఏం బాగులేదు.

వారు సంస్కారవంతులు 'లేడీస్ ఫస్ట్' అన్న మర్యాద పాటిస్తారు అయినా, మేం యింకా ముందుకు రావలసిన వాళ్లం అని తెలిసినవారు!

మీకు వారం వారం యీ ప్రశ్నావళికి ఎంత ముట్టుతుందో సెలవిస్తారా?

ప్రాణి ఆశకి అంతెక్కడిది బాబూ, 'యత్ కించత్' అంటే చాలదా?! లేక రూపాయిపైసల్లో చెప్పాలా?

ఒక పాఠకురాలు, మద్రాసు

మీ సమాధానాలలో నిర్లక్ష్యం వైఖరి ఉంటోంది. మాలతిగారి జవాబులు చదువుతుంటే ప్రశాంతంగా వుంటుంది.

మాలతి సమతలం మీద ప్రవహిస్తున్న జీవనది. కె రా యింకా కొండచరియలలో కొట్టుకుంటున్న పిల్లనది

మీ పాతఫోటో ఒకటి చూశాను. చింపిరి తల సాదాచీర నొసట బొట్టు లేకుండా భుజాలవరకు నిండుగా కప్పుకొన్న కొంగు... మిమ్మల్ని సుమంగళి అని ఎవరూ అనుకోరు.

ఫరవాలేదు— నిజం నాకు తెలుసు కదా!!

ఎల్. జె. ఎస్., బి. ఎస్. డి., బళ్లారి

...మొత్తానికి పత్రిక చేతిలోకి రాగానే ప్రశ్నావళి చదవాలనిపిస్తుంది.

ధాంక్యూ— ఆ మేరకు నేను కృతకృత్యురాల నన్నమాటే!

డి. జి. బి, కొమరగిరిపట్నం

చిలిపిగా అల్లరి చేసేవారికి ఎక్కువ గౌరవం వుంటుందా? లేక గాంభీర్యంగా వుండి ఎవరితోటీ మాట్లాడకుండా వుండే వారికే గౌరవం ఎక్కువగా వుంటుందా?

చిలిపితనం వెనుక ఎప్పుడూ లోకాన్ని సునిశితంగా చూసే తత్వం వుంటుంది గాంభీర్యం పేరిట ఎవరినీ పట్టించుకోని వారి వెనుక— స్వార్థ చింతనకే ప్రాధాన్యం వుంటుంది

వి. ఏ. ఆర్., వి. ఎస్. ఆర్, నరసన్నపేట

ఆడపిల్లలు కట్నాలు పుచ్చుకొనే రోజులు వస్తాయనా మీ ఆశ?

ఆశ కాదు కోరిక!

మంగళసూత్రం అనే లైసెన్సుబిళ్ల మెళ్లో వేసుకుని చెడుతిరుగుళ్లు తిరిగే ఆడవారి నేమనాలి?

చెడు తిరుగుళ్లు నిరూపించి ఆ లైసెన్సు తీసేసుకోవాలి— చేవవుంటే— ఎందు కొచ్చిన ఉట్టి కబుర్లు— కార్యాచరణ లేకుండా

ఎన్. ఎస్. డి, విజయపురిసౌత్

ఎదుటి మనిషితో మాట్లాడే టప్పుడు కళ్లల్లోకి చూస్తూ మాట్లాడుతారు. అలా చూస్తూ మాట్లాడక పోతే—మాటలు చెవుల కెక్కవంటారా?

మాట ఎలాగేనా చెవిన పడుతుంది. కాని సూటిగా చూస్తూ మాట్లాడకపోతే— నిజాయితీ లోపించినట్టు అనిపిస్తుంది. 'షిఫ్ట్ ఐస్'ని నమ్మకని కదా నానుడి?

సత్యశ్రీ, కొత్తగూడెం

దైవలీల. ధనలీల యీ రెండిటికీ కల తేడా ఏమిటి?

దైవలీల మన చేతులలో లేనిది. ధనలీల కొంత గల్గినది.

ఆర్. ఎస్. ఆర్, కల్లూరు

కట్నాలిచ్చి, మర్యాదలిచ్చి మహాలక్ష్మి లాంటి కన్న కూతుర్నిచ్చి అల్లునింటికి సాగనంపినాక కూడా చీటికి మాటికి బహుమతులు కావాలని వేధించే అల్లుళ్ల అలుకలు ఎలా తీర్చకలరు? ఈ పద్ధతుల్లో తప్పెవరిది?

పుచ్చుకుందుకు వెనకతీయని వాళ్లదే మీరు వినలేదా— అల్లుని మంచితనం— తెల్లని కాకులు ఉండవని!

ఎస్. ఎస్. ఆర్, విశాఖపట్నం

మనిషి కనీస ధర్మం ఏమిటి?

తను మనిషిలా బ్రతకడం ఎదుటివాడిని మనిషి అని గుర్తించి, మనిషిలా బ్రతక నివ్వడం

ఎమ్. పి. ఎమ్. ఆర్, రాజమండ్రి

మద్రాసు నగరాన్ని గురించి, మహిళ అను గురించి, మంగళసూత్రాన్ని గురించి భలే రాస్తూంటారు మీరు.

ఏం? ఎందుకు రాయకూడదు— ఐ లైక్ దెమ్ ఆల్

ఎస్. ఎస్. ఎస్, కొమరగిరిపట్నం

వేర్వేరు కులాల స్త్రీ పురుషులు వివాహం చేసుకొంటే వారి పిల్లలు ఏ కులానికి చెందుతారు?

భర్త కులానికి.

ఎమ్. ఎస్. ఆర్, ఆళ్ళగడ్డ


స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః అంటారు కదా? మన మన దేశాన్ని స్త్రీలే పాలిస్తున్నారే?

అయితే ప్రళయం త్వరలోనే వస్తుందన మాట! (సారీ మీరు ఎదురు చూసేది విప్లవం కాబోలు!)

కె. ఎమ్. ఎమ్, జమ్మలమడుగు


మా చెల్లెలు మీకన్నా ఎక్కువే చదివింది మీతో పోటీచేస్తే ఏం చేస్తారు?

వేల్లో?! ●


విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO. LTD.
HYDERABAD
అచ్చమైన
మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం
అనుభవించండి.
42
పైసలకు
10*
వి ఎస్ టి తయారీ
భారత దేశపు అత్యధికంగా అమ్ముడుబోయే సిగరెట్!

కాలానికి ప్రతినిధులు

జె. సుబ్బలక్ష్మి



సీతమ్మకు నవ్వొచ్చింది — తనచుట్టూ పరుచుకునివున్న ఆ చిన్న చిన్న మూటలను చూస్తుంటే. ఎంత లేదన్నా ఏడెనిమిది మూటలదాకా తయారయ్యాయి ఇవన్నీ రైలులో పెట్టుకుని పట్టుకెళ్లడం ? కాసేపు ఆలోచనలో పడింది.

మంచినీళ్లు తాగడానికి అటొచ్చిన రఘునాథంగారు 'ఏమిటే అవి ? అన్ని మూటలు కట్టిపెట్టావేమిటి?' అన్నారు.

సీతమ్మ మాట్లాడలేదు. ఒకసారి తలెత్తి భర్తవంక చూసి మళ్ళీ తన పనిలో పడింది.

రఘునాథంగారు పెద్దగా నవ్వారు. ఆ నవ్వుచూసి సీతమ్మకు ఉక్రోషం పుట్టుకొచ్చింది. 'ఏం ? ఎందుకలా నవ్వుతారు?' అని అడిగింది.

కూజాలోంచి నీళ్లు వంచుకుంటూ అన్నారు రఘునాథంగారు : 'నువ్వు అప్పుడప్పుడు నవ్వొచ్చేపన్లే చేస్తూంటావులే!... మరీ చాదస్తం గాకపోతే ఏమిటి ? అక్కడ వన్నీ దొరకవా, ఇక్కడినుంచి మోసుకెళ్లడం?'

'దొరకవని కాదు, దొరుకుతాయి. కాని బజారు వస్తువులు ఇంట్లో చేసినంత బాగా వుంటాయా మీరే చెప్పండి. పోనీ ఇంట్లో కోడలు చేసుకుంటుందేమోఅను కోడానికీ లేదు. అవన్నీ చేసుకోడానికీ దానికి తీరికా ఓపికా రెండూ లేవు...'

'ఆఁ...ఆఁ.. సర్లే పట్టుకెళ్లు పట్టుకెళ్లు. కాని రైలుకిహ టైం గంటసేపే వుంది. ఆ సంగతి గుర్తుంచుకుంటే చాలు.'

సీతమ్మ చేతులు వేగం పుంజుకున్నాయి. గబగబా అన్నీ సర్ది పెడుతూ అంది:

'ఆఁ...నాదెంతసేపు లేండి సర్దుకోడం ఏదో వాళ్ల కిష్టం గదా అని ఇవన్నీ పట్టుకెళుతున్నాను గాని, రెండు చీరలు ఓ సంచీలో వేసేసుకుంటే అయిపోతుంది, నేను తయారయినట్టే.'

నోటితో అయితే తొందరగా అనగలిగింది గాని, రైలువేళయినా ఆవిడ ఇంకా ఏదో సర్దుతూనే వుంది. వంటింట్లో ఏవి ఎట్లా వుండాలో, రోజూ ఎవరెవరికి ఏమేమి చెయ్యాలో అన్నీ ఏకరువు పెడుతూనే వుంది. జాగ్రత్తలు చెబుతూనే వుంది పిల్లలకి.

'ఆఁ.... .. ఇహ బయల్దేరగమ్మా టైమయింది రిక్షా తీసుకొస్తా' అంటూ తల్లిని తొందరపెట్టాడు చిన్న కొడుకు శీను.

'నేను తయారుగానే వున్నా. నువ్వెళ్లి రిక్షా తీసుకురా!'

శీను అటు వెళ్లగానే ఇటు కూతురికి మళ్లీ హెచ్చరికలు చెయ్యసాగింది సీతమ్మ: 'ఇదిగో వంటింట్లో వున్న జాడీల్లోని పచ్చళ్లే వాడుకోండి తెల్సిందా? దేవుడి గదిలో వున్న జాడీలు తాకబోకండి. అవి మడి పచ్చళ్లు. రోజూ బద్ధకించకుండా పాలమీగడ తీసి ఆ పెరుగుచిప్పలో పడెయ్యి. వుండు రెండు మూడురోజులకోసారి చిలికితే ఇంత వెన్నపూస వస్తుంది.. అంతలో

'రిక్షా వచ్చింది సామాన్లేవి?' అంటూ హుషారుగా లోపలికొచ్చాడు శీను.

'పెద్ద సామాన్లేం లేవులే. ఆ చిన్న ట్రంకుపెట్టి; రెండు సంచులు అంతే...' అంటూ దేవుడిగదిలోకి వెళ్లి దండం పెట్టుకుని పంచపాళీలోని కుంకం తీసి బొట్టు పెట్టుకుంది సీతమ్మ.

అంతలో దేవుడి గది గుమ్మంలో కొచ్చిన రఘునాథంగారు 'ఎన్నాళ్లుంటావ్ అక్కడ?' అని అడిగారు. ద్వారబంధం పట్టుకుని తనవేపే చూస్తూ నిల్చున్న భర్తకేసి క్షణం సేపు రెప్పవాల్చకుండా చూసింది సీతమ్మ ఆయన కళ్లల్లో ఇదివరకటి చురుకు, నిబ్బరం లేవు. ఏమిటో అలసిపోయినట్టుగా బరువుగా వున్నాయి. తల్లిని వదలి వుండలేని పిల్లాడిలా తనవేపు బెంగగా చూస్తున్న ఆయన్ని చూస్తుంటె 'పోని ప్రయాణం మానుకుందామా?' అనిపించిందా క్షణం సీతమ్మకు. కాని మళ్లీ తనమీద తనకే చిరాకేసింది 'ఈ బలహీనతవల్లేగా తనెక్కడికీ పోకపోవడం? ఏమైనా సరే వెళ్లి తీరాలి. అయినా తను ఎన్నాళ్లు పోతోంది గనక? మహా అంటె పది పదిహేనురోజులు. అంతవరకూ తను లేకుండా వుండరేమిటి?' అనుకుని మనసు గట్టిచేసుకుని బయటికి వచ్చింది.

'స్టేషన్‌వరకూ రానా?' రఘునాథం గారు సీతమ్మ వెనకాలే వస్తూ అడిగారు. ఆయన గొంతు ఎప్పటిలా గంభీరంగా కాకుండా ఏమిటోలా వినిపించింది సీతమ్మకు.

'అక్కర్లేదులెండి, శీను వస్తున్నాడుగా, రైలెక్కించి వస్తాడు.' రిక్షా ఎక్కుతూ అంది సీతమ్మ...భర్తవేపు చూస్తే తన కళ్లల్లో నీళ్లు తిరగడం అతను చూస్తాడేమో అని భయం:

పిల్లలందరికీ వెళ్లొస్తానని చెబుతూండగానే రిక్షా కదలి వేగం పుంజుకుంది.

రైల్లో చోటు బాగానే దొరికింది. అంతేకాదు, మంచి తోడూ దొరికింది. హైదరాబాద్ చేరుకునేవరకూ సుఖంగానే ప్రయాణం చేసింది సీతమ్మ. కాని రైల్లో రాత్రి నిద్ర మాత్రం పట్టలేదు. ఆమె మనసంతా హైదరాబాదులోని కొడుకు సంసారాన్ని ఊహించుకోవడంలోనే వుండిపోయింది

తనిప్పుడు వెళ్ళక వెళ్ళక మొట్టమొదటిసారిగా పెద్దకొడుకు శేఖరం ఇంటికి వెళుతోంది శేఖరానికి పెళ్లయి ఏడెనిమిదేళ్లయినా అతని కాపురాన్ని చూసి సంతోషించే భాగ్యం మాత్రం ఇప్పుడే కలుగబోతోంది. రెండేళ్లకో మూడేళ్లకో అతనే భార్యా పిల్లలను తీసుకుని తన దగ్గరకు రావడమేగాని తను మాత్రం వెళ్లడం ఇదే మొదటిసారి ఎప్పుడూ ఏదో ఒక బాదరబందీ తనకు ఇల్లూ, సంసారం, భర్త, పిల్లలూ, చుట్టాలూ, పక్కాలూ వీటితోటే సరిపోతుంది తనకు. ఈసారి ఎలాగో కాస్త తెరిపి చేసుకుని ఇల్లు కదల గలిగింది. అదీ వాడు మరీ మరీ వ్రాశాడు గనక 'ఎప్పుడూ మేం రావడమేగాని అమ్మను ఒక్కసారైనా పంపరు ఎలాగైనా వీలు చూసుకుని నాలుగు రోజులపాటు పంపించండి!' అని.

కుసుమ కాస్త పెద్దదయి, ఇల్లు చూసుకునే పాటి ఈడొచ్చింది కాబట్టి తనిప్పుడైనా వెళ్ళగలుగుతోంది...

శేఖరం తనను చూసి ఎంత మురిసిపోతాడో! రాధా పిల్లలూ ఎంత సంబరపడి పోతారో! పాపం! ఇద్దరూ ఉద్యోగాల కెళ్లిపోతారు. ఆదరాబాదరాగా ఏదో ఇంత తినిపోవడమేగాని నోటికి రుచిగా ఏదైనా చేసుకుని తినడానికైనా తీరుబడుండదు. తనక్కడున్న నాలుగురోజులూ వాళ్లకు కావలిసినవన్నీ చేసిపెట్టాలి పిల్లలు 'నాయనమ్మా, నాయనమ్మా' అంటూ ఒక్క క్షణం కూడా తనను వదలిపెట్టరేమో బహుశా!...

సీతమ్మ ఆలోచనలిలా సాగుతూండగానే రైలు హైదరాబాదు చేరుకుంది. స్టేషన్‌లో రైలాగగానే ఆమెకళ్లు కొడుకు కోసం ఆత్రంగా వెతకసాగాయి.

ప్లాట్‌ఫారం మీద అటూ ఇటూ తిరుగుతూ తల్లికోసం గాలిస్తున్న శేఖరాన్ని చూడగానే సీతమ్మ మొహం విప్పారింది. శేఖరంకూడా తల్లిని చూసి గబగబా పెట్టె దగ్గరికి వచ్చాడు.

కూలీని పిలిచి సామాన్లు దింపమంటున్న కొడుకును వారిస్తూ 'కూలీ ఎందుకులే, పెద్దసామాను లేమున్నాయని...? రెండు సంచులు ఒక చిన్నపెట్టె అంతేగా?' అంది సీతమ్మ. కాని శేఖరం ఇవేవీ వినిపించుకోలేదు. సామాన్లు పట్టుకు నడుస్తున్న కూలీ వెనకాలే స్టేషన్ బయటికి నడిచాడు.

వెనకనుంచి శేఖరాన్ని చూస్తూ నడుస్తున్న సీతమ్మ 'క్రిందటిసారి చూసినప్పటికన్న ఇప్పుడు చిక్కాడు' అనుకుంది మనసులో. ఆమాట పైకే అనేదిగాని అతనంత దూరంలో వున్నాడుగా?

స్టేషన్‌బయటికి రాగానే ఒక టాక్సీని కేకేశాడు శేఖరం. సామాన్లన్నీ టాక్సీలో పెట్టించి తల్లికోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు.

తల్లివచ్చి టాక్సీలో కూర్చోగానే తను డ్రైవర్‌పక్కన కూర్చుని పోనిమ్మన్నాడు.

సీతమ్మకు రైలు దిగినప్పటినుంచీ ఒకటే ఆశ్చర్యం. 'కొడుకు ఇంతగా ఎలా మారిపోయాడా?' అని 'ఎప్పుడూ హుషారుగా కబుర్లు చెబుతూ అందర్నీ నవ్విస్తూ సందడిగా తిరిగే శేఖరమేనా వీడు? ఇంత ముభావంగా వుండడం ఎప్పుడు నేర్చుకున్నాడు?' అనుకుంది.

'తను అంతదూరం నుంచి వచ్చింది కదా 'ఇంట్లో అందరూ కులాసా' అని ఒక్క ముక్క అడగడేం అనుకుంది.

శేఖరం టాక్సీ అద్దాల్లోంచి ముందుకే చూస్తూ కూచున్నాడు గాని వెనక్కి తిరిగి తల్లితో ఒక ముక్కకూడా మాట్లాడలేదు.

ఇహ మౌనంగా వుండలేకపోయింది సీతమ్మ. 'రాధా పిల్లలూ కులాసాయేనా నాయనా?' అని తనే ముందుగా అడిగింది.

'ఆఁ...అంతా కులాసేనమ్మా...' అని మళ్లీ మౌనం వహించాడు శేఖరం.

తనంతట తానుగా పలకరిస్తేనన్నా

తనతో మాట్లాడుతాడనీ, రాధా, పిల్లలూ తనకోసం ఎంతో ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారని చెబుతాడనీ ఇన్నేళ్ళుగా పిలుస్తూంటే ఇప్పటికైనా రాగలిగావని సంతోషం వెలిబుచ్చుతాడనీ ఎంతగానో ఆశించిన సీతమ్మకు ఆ ముక్తసరి జవాబుతో ఆశాభంగం కలిగింది.

ఆ తరువాత నోరు మెదపకుండా టాక్సీలోంచి బయటి రోడ్డుకేసి చూస్తూ కూచుంది. ఇంతవరకూ చిన్న చిన్న ఊళ్లే తప్ప పెద్ద పట్టణాలెప్పుడూ చూడలేదు సీతమ్మ. అంత పెద్ద పట్టణంలోని పెద్ద పెద్ద రోడ్లనీ, విడతెరపి లేకుండా ప్రవాహంలా సాగిపోతున్న జనసందోహాన్నీ, వాహనాలనూ చూస్తూంటే ఆమెకు మతిపోయినట్లనిపించింది. ఏ కాస్త సందు దొరికినా ఛర్రున దూరిపోయే ఆటోరిక్షాలను చూసి ఎక్కడ టాక్సీకి గుద్దుకుంటుందోనని పించిందావిడకి. బయటికి చూడడం మానేసి కొడుకువేపు తదేకంగా చూస్తూ కూచుంది.

అలా చూస్తూ కూచున్న ఆమెకి చిన్నప్పటి శేఖరం కనిపించినట్లయింది..

అప్పుడు శేఖరం ఇలా ముభావంగా ఏమీ పట్టనట్లు వుండేవాడు కాదు. తను కాసేపు ఎక్కడికన్నా వెళ్లివస్తే చాలు దుంప తెంచేసేవాడు 'ఎక్కడికెళ్లావ్? ఎందుకెళ్లావ్? నన్నెందుకు తీసుకెళ్లలేదు? నాకోసం ఏం తెచ్చావ్?' అని

కాలానికి ప్రతినిధులు

ప్రశ్నల వర్షం కురిపించేవాడు. చదువుకుంటూ చదువుకుంటూ మధ్యలోనే లేచొచ్చి తినడానికేమైనా పెట్టమని సాధించేవాడు. ఇహ ఏమీ పెట్టకపోతే ఇహ వాడి అల్లరి చెప్పనలవి కాదు. బాగుచేసి పెట్టుకున్న బియ్యం పారబోయడమో పప్పులూ ఉప్పులూ కలిపేసి గందరగోళం చేయడమో ఏదో ఒకటి చేసేవాడు. తన ఒడి వాడికి దిండు. కాళ్లు తిమ్మిరెక్కాయి లెమ్మన్నా లేచేవాడు కాదు. తన ఒళ్లో తలపెట్టి పడుకుని ఏదో ఒక పుస్తకం చదువుతూ అటూ ఇటూ దొర్లుతూ వుండేవాడు.

'అలాంటి శేఖరం ఈనాడు ఇలా మారిపోయాడేమిటి?' అని సీతమ్మ మనసు తెగ బాధపడింది. ఒకేచోట కూచున్నా ఎక్కడో దూరంలో వున్నట్లు ఇద్దరికీ ఏం సంబంధం లేనట్లు కూర్చోవాలంటే సీతమ్మకు చాత కాలేదు.

'పిల్లలిద్దరూ అల్లరిచేయకుండా చక్కగా చదువుకుంటున్నారా నాయనా?'

'ఆఁ..' అంతే!

ఇంక ప్రశ్నలడిగి కూడా ప్రయోజనం లేదనిపించింది సీతమ్మకు. 'చిన్నప్పుడు వసపిట్టలా వాగుతూండే శేఖరానికి తల్లితో మాటాడ్డానికిప్పుడు మాటలే కరువయ్యాయా!' అనుకుంది. తను రావడం అతని కిష్టంలేదేమోనన్న అనుమానం కూడా తలెత్తింది ఆమెలో. కాని అంతలో తనను పంపమని పదే పదే తండ్రికి అతను వ్రాసిన ఉత్తరాల సంగతి గుర్తొచ్చి ఆ అనుమానాన్ని మనసులోంచి నెట్టేసింది సీతమ్మ.

మరో అయిదునిముషాలకల్లా టాక్సీ గబుక్కున ఆగింది. ఒక పెద్ద బిల్డింగు. అది క్రిందంతా వరసగా దుకాణాలు. సీతమ్మ టాక్సీలోంచి తొంగి చూసింది. రెండంతస్తుల మేడది. 'పైన ఇళ్లున్నాయి కాబోలు!' అనుకుంది.

టాక్సీ తలుపు తెరిచాడు శేఖరం. సీతమ్మ దిగింది. 'ఇదే కాబోలు తమ ఇల్లు! తమ ఇల్లా? అవును మరి, తన కొడుకు ఇల్లు తనది మాత్రం కాదూ?'

శేఖరం వెనకాలే నడచి మెట్లెక్కసాగింది సీతమ్మ. ఎడంచేతిని నడుంమీద ఆనించుకుని, కుడిచేత్తో రేలింగ్ పట్టుకుని నెమ్మదిగా ఒక్కొక్క మెట్లే ఎక్కుతోంది. శేఖరం చకచకా మెట్లెక్కేసి చివరిమెట్టు దగ్గరాగి వెనక్కి చూశాడు. తల్లి ఇంకా సగం మెట్లు కూడా ఎక్కలేదు.


'ఆయాసంగా వుందా?' అని అడిగాడు.

'ఆయాసంగా వుండదూ మరి? తనెన్నడైనా మేడమెట్లెక్కిందా అసలు? అదీ ఈ వయసులో?' అనుకుంటూ 'అవున్రా.. అలవాటు లేదుకదూ, అందుకని కాస్త ఆయాసంగానే వుంది' అంది.

చటుక్కున ఆమెకొక సంగతి గుర్తొచ్చింది. శేఖరం చదువు పూర్తి చేసుకుని ఊరికి వచ్చాడప్పుడు. ఇంకా ఉద్యోగం రాకపోవడంతో ఇంట్లో ఖాళీగానే వుండేవాడు.

తనొకరోజు నూతిలోంచి నీళ్లు తోడుకు వస్తూ దొడ్లో కాలుజారి పడిపోయింది. తనగది కిటికీలోంచి చూసిన శేఖరం పరుగెత్తుకు వచ్చి తనను లేవదీశాడు. అతనెంత ఆసరా ఇచ్చి తనను లేవదీసినా ఒక్క అడుగుకూడా వేయలేకపోయింది తను. తనకంత దెబ్బ తగిలినందుకెంతో బాధపడిపోయిన శేఖరం 'పోనీ ఎత్తుకుని తీసుకెళమంటావమ్మా?' అన్నాడు. అంత బాధలోనూ అతని మాటలకు నవ్వొచ్చింది. తనకు సిగ్గుకూడా వేసింది.

'ఛ! పోరా చిలిపిమాటలూ నువ్వూను'



అంది తను.

'ఏం? తప్పేముంది? చిన్నప్పుడు నువ్వు మమ్మల్ని ఎత్తుకుని మోయనే?' అని ఎదురుప్రశ్న వేశాడు శేఖరం.

అలాంటి శేఖరం ఇప్పుడు తనింతగా రొప్పుతూంటే 'ఏమ్మా ఆయాసంగా వుందా. ఎక్కలేవా?' అంటూ వచ్చి కాస్త చెయ్యిపట్టుకున్నైనా ఎక్కించడేం?' అను కుంది.

ఎలాగో అవస్థపడి పైకొచ్చేసింది సీతమ్మ. కొడుకు వెనకాలేమౌనంగా నడవ సాగింది. చివరివరకూ వెనుదిరిగి చూడ నైనా చూడకుండా వెళ్లిన శేఖరం మూసి వున్న ఒక తలుపుదగ్గర ఆగాడు.

'అయితే ఇదే ఇల్లు కాబోలు!' అను కుంది సీతమ్మ.

'ఎవర్నీ కేకేయకుండా అలా నిలబడతా డేం?' అని ఆమె అనుకునేంతలో శేఖరం తనచేతిలోని పెట్టె కిందపెట్టేసి కాలింగ్ బెల్ నొక్కాడు. అది లోపల ఎక్కడో 'ట్రుర్ ర్ ర్ ... ట్రుర్ ర్ ర్' మని చప్పుడు చేయడం వినిపించింది.

వెంటనే తలుపులు తెరుచుకున్నాయి. ఒక అమ్మాయి తలుపుదగ్గర నిలబడి వుంది. చేతిలోని సంచిని ఆమె కందించి పెట్టెవేపు చూపుతూ 'లోపలిగదిలో పెట్టు ఇవన్నీ' అన్నాడు శేఖరం.

కొడుకు వెంట లోపలి కడుగుపెట్టిన సీతమ్మకు ఒక్కక్షణం అభిమానంతో మనసు ఉప్పొంగి పోయింది. తనకొడుకు తన స్వంత ఆర్జనతో ఏర్పరచుకున్న ఆ ఇంటిని చూస్తూంటే ఆమెకు అమితానందం కలి గింది.

కాసేపు తలుపుదగ్గరే నిలబడి ఆ గది నంతా పరకాయించి చూసింది. గోడలకు చక్కని లేతరంగు, పెద్ద పెద్ద పువ్వులతో గదినిండా పరచిన అందమైన తివాసీ, ద్వారాలకూ, కిటికీలకూ కర్టెన్లూ, సోఫా సెట్లు, టీపాయ్—ఇంకా ఎన్నో అలంకరణ వస్తువులతో ఆగది చూడ ముచ్చటగా వుంది. ఇది తన కొడుకు ఇల్లు అను కుంటూంటే మనస్సు గర్వంతో ఉప్పొంగి పోతోంది.

ఇంతలో ఏళ్లనిండని చిన్న పాప తన గదిలోంచి ఇవతలికి వచ్చింది. పాప చాలా అందంగా వుంటుంది. అసలామెను చూస్తే

కాలానికి ప్రతినిధులు

ఇద్దరు పిల్లల తల్లని ఎవరూ అనుకోరు చాలా నాజూకుగా గులాబీ పువ్వులా వుంటుంది.

తన దిష్టే తగులుతుందేమోనన్నట్టు కోడలుమీది నుంచి చటుక్కున చూపు మరల్చుకుంది సీతమ్మ.

గదిలోంచి వచ్చి తల్లి వెనకాల నక్కిన పిల్లలమీద పడిందామె దృష్టి. నాయనమ్మను గుర్తుపట్టినట్టు వాళ్ల కళ్లు చెబుతున్నాయిగాని, దగ్గరకు రావడానికి మాత్రం ఏదో సంకోచం అడ్డొస్తోంది వాళ్లకు.

సీతమ్మకు ఇహ తన మనసులోని మమతను ఆపుకోవడం సాధ్యంకాలేదు.

చటుక్కున వంగి బాబు చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కుంది. మొహంనిండా ముద్దులు నింపేసింది. వాడికిది నచ్చలేదు కాబోలు ఆమె చెయ్యి విడిపించుకోడానికోసం పెనుగులాడుతున్నాడు.

తమ్ముడి అవస్థ చూసి చప్పట్లు కొడుతూ నవ్వసాగింది పాప. అది చూసి మరింత సిగ్గుపడిపోయాడు బాబు.

'రండి...అప్పచ్చులు పెడతా...' అని ఇద్దరినీ దగ్గరకు పిల్చింది సీతమ్మ.

కాని అంతలోనే రాధ అడ్డొచ్చి 'ఆఁ... ఇహ పదండి స్నానంచేసి అన్నం తిందురుగాని, మళ్లీ స్కూల్‌కి టైమయిపోతుంది.' అని పిల్లలను తొందర పెట్టింది.

భార్య మాటలను శేఖరం విన్నాడులా వుంది, బట్టలు మార్చుకుంటూన్నవాడల్లా అలాగే వచ్చి 'ఇప్పుడా అప్పచ్చుల గొడవేం పెట్టుకోకమ్మా సాయంకాలం పిల్లలు బడి నుంచి వచ్చాక చూసుకోవచ్చు' అన్నాడు

పిల్లలు తల్లి వెనకాలే లోపలి కెళ్లిపోయారు. సీతమ్మకేం చెయ్యాలో తోచలేదు పిల్లలు వెళ్లినవేపు అలా దిగ్భ్రమతో చూస్తూ నిల్చుండిపోయింది.

అది గమనించిన శేఖరం 'అమ్మా, ఇహ నువ్వుకూడా తొందరగా స్నానం చేసెయ్యమ్మా. వంట అయిపోయింది. మళ్లీ మాకు ఆఫీసులకు లస్యమయిపోతుంది.' అన్నాడు. మళ్లీ ఆమె మాట్లాడేలోగానే 'నీ పెట్టె ఆ గదిలో వుంది' అని వేలితో చూపించాడు.

సీతమ్మ యాంత్రికంగా కదలి ఆ గదివైపు అడుగులేసింది.

*　　*　　*

కాలం కదలనట్టే అనిపిస్తోంది సీతమ్మకారోజు. పిల్లలిద్దరూ బడికెళ్లిపోయారు. కొడుకూ—కోడలూ ఆఫీసులకెళ్లిపోయారు. పనిపిల్ల వెనక వరాండాలో పడుకుని హాయిగా నిద్రపోతోంది సీతమ్మకు మాత్రం ఏం తోచడంలేదు. పడుకుంటె నిద్ర రాలేదు పోని ఏదైనా పనిచేద్దామంటె పనేమీ కనపడలేదు ఇంట్లో నలుగురు మనుషులతో చేతినిండా పనితో సందడిగా తిరిగిన ప్రాణమేమో ఈ ఒంటరితనాన్నీ, నిశ్శబ్దాన్నీ భరించలేక పోయింది సీతమ్మ. లేచివచ్చి బాల్కనీలో నిలబడింది రోడ్డు మీద తిరుగుతూన్న రకరకాల మనుషుల్నీ రకరకాల వాహనాలనీ చూస్తూ కాలం గడపసాగింది.

సూర్యుడు మెల్లిమెల్లిగా కిందికి జారుతున్నాడు. సాయంకాలం అయినకొద్దీ రోడ్డుమీద రద్దీ ఎక్కువయింది. స్కూళ్లు వదిలారు లాగుంది బస్సుల్లో రిక్షాల్లో, కాలినడకన ఇళ్లకు వెళుతూన్న పిల్లలు కనిపిస్తున్నారు.

కాసేపటికల్లా ఇంట్లోని కాలింగ్‌బెల్ మోగడంతో సీతమ్మ హుషారుగావచ్చి తలుపు తీసింది. రాము, ఉష బడినుంచి తిరిగి వచ్చారు.

అంతసేపూ నిశ్శబ్దం తాండవిస్తున్న ఆ ఇంట్లో పిల్లలు రాగనే సందడి మొదలయింది. సీతమ్మ ఎంతో ఆపేక్షగా వాళ్లను పలకరించింది. తనకు తోచిన ప్రశ్నలన్నీ అడిగింది: 'బడి వదిలారా?' 'బడి దూరమా, దగ్గరా?' 'మేష్టర్లు మంచి వాళ్లేనా?' 'ఏ క్లాస్ చదువుతున్నారు?'—ఇలా ఎన్నో ప్రశ్నలు వేసింది. స్కూల్‌డ్రెస్ విప్పి మామూలు బట్టలు వేసుకుంటూ అన్నిటికీ ముక్తసరిగా జవాబిచ్చి ఊరుకున్నారు పిల్లలు.

ఇంతలో పనిపిల్ల లేచి వాళ్లు విప్పి పెట్టిన స్కూలు బట్టలు మడతపెట్టి, వాళ్లనిదర్నీ లోపలికి తీసుకెళ్లి, స్టీల్ డబ్బాలో మూతపెట్టిన టిఫిన్ వాళ్లిద్దరికీ పెట్టింది. వాళ్లు తినడం పూర్తిచేయగానే వాళ్ల ఆటవస్తువులన్నీ తీసుకుని పార్కుకు వెళదాం రమ్మంది. పిల్లలు ధానమ్మగారినీ, నాయనమ్మతో కబుర్లు

ఆంధ్రవిజయం

అలుగుటయె ఎరుంగని ఆంధ్రులు అలిగిన నాడు
సాగరమ్ము లన్నియు ఏకము గాక పోవునే
ఈ మంత్రులు పదివేవు రయిన వచ్చి నిలతురే!
నా పలుకులు విని విశ్వసింపుము, ఇందిరమ్మా!!!

జెండాపై జై ఆంధ్రము
ముందు ఆంధ్ర ప్రజా నీకమున్ గాార్చి
సుబ్బారెడ్డి స్యందన మెక్కి
నారి సారించు చున్, సారథ్య మొసంగ,
విశ్వనాథుండు, లచ్చన్న ప్రజా వాహినిన్ నడుప

ఒక్కడు, ఒక్కడున్ నీ మొర ఆలకింపడు
ఇందిరా! సంధి సాసగన్
విభజనను విశ్వసింపుము
ఆపలేరిక హరిహరాదులైన
ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్ర స్థాపనన్,
(తిరుపతి వెంకట కవులకు కృతజ్ఞతాంజలితో)

—కశింకోట ప్రభాకరదేవ్.



క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పొడరు—దుస్తులను తెల్లగా ఉతుకుటకు మేలు రకపు తెలుపుచేసే పదార్థము కలది

క్రొత్త డెట్‌కు అదనముగా శుభ్రపరచే శక్తి ఉంది. అంటిపున్న మట్టిని కూడ వదిలించి, రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా చేస్తుంది.

క్రొత్త డెట్‌లో సమృద్ధిగా నురుగు వచ్చే పదార్థముంది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది, చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!

క్రొత్త సైజులు: డెట్ 200, 400, 600, 800, 1000 ప్యాకెట్లులు మరియు డెట్ నంచీ.

NEW!
TRIPLE ACTION
white det
WASHES WHITEST

ఇంకొక నాణ్యమైన డెట్ తయారు



డెట్ బిళ్ల

సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది, పూర్వము ఎప్పటి కంటె అతి తెల్లగా—మంచి నీళ్లు లేక ఉప్పు నీళ్లతో.

Shilpi HPMA 42A/72 tel

చెబుతూ ఇంట్లో వుంటామని మారాం చేస్తారనీ, తాయిలం పెట్టమని తనను వేధిస్తారని అనుకున్న సీతమ్మ ఊహలన్నీ తారుమారయ్యాయి. పిల్లలు రానన లేదు సరికదా నాయనమ్మ పిలుస్తున్నా విని పించుకోకుండా పనిపిల్లవెంట వెళ్లిపోయారు. కాసేపు సందడిగావున్న ఇల్లు మళ్లీ భయంకర నిశ్శబ్దాన్ని పులుముకుంది.

మళ్లీ ఒంటరిగా మిగిలిపోయిన సీతమ్మ నిరాశగా నిట్టూర్చింది. ఆ ఇంట్లో అలా ఒంటరిగా వుండడం ఆమెకు కష్టమని పించింది. కాని ఏం చేస్తుంది? ఎక్కడి కన్నా వెళదామన్నా కొత్త ఊరు. కొత్త మనుషులు అందుకని మళ్లీ వీధిలోకి చూస్తూ బాల్కనీలో నుంచుంది.

దీపాలు పెట్టేవేళకు శేఖరం రాధ ఇద్దరూ వచ్చారు ఆఫీసుల నుంచి. కాని వాళ్లతోబాటు ఇంకా ఇద్దరూ ముగ్గురు బయటివాళ్లు రావడంతో ఆమె అక్కడే నిలబడి పోయింది. డ్రాయింగ్ రూంలోంచి ఒకటే కబుర్లూ, నవ్వులూ వినిపిస్తున్నాయి వాళ్ల మధ్యలోకి తను వెళ్లలేక పోయింది. కాసేపటికి కోడలు వంటింటిలోకి వెళ్లడం చూసి తనూ గబగబా అటువేపు నడిచింది.

'ఏమన్నా చెయ్యాలా చెప్పమ్మా నే చేస్తా!' అని కొంగు దోపుకుని పనికి సిద్ధమయింది సీతమ్మ.

కాని రాధ ఒక్క ముక్కలో టక్కున జవాబు చెప్పేసింది: 'వద్దులెండి...' అని.

గోడ కానుకుని నిలబడి కోడలువేపే చూస్తోంది సీతమ్మ. రాధ ఫిల్టర్లో సిద్ధంగా వుంచిన డికాక్షను తీసి కాఫీ కలిపింది. నాలుగు ప్లేట్లల్లో బిస్కెట్లు సర్ది, ఆప్లేట్లూ కాఫీ కప్పులూ ట్రేలో పెట్టుకుని డ్రాయింగ్ రూంలోకి వెళ్లి పోయింది. వెళుతూ వెళుతూ వెనక్కు తిరిగి 'గిన్నెలో కాఫీవుంది తీసుకోండి' అని చెప్పి వెళ్లిపోయింది.

సీతమ్మ కేమిటోలా అనిపించింది. 'తన నింత పరాయిదానిలా చూస్తున్నారేమిటి వీళ్లా?' అనుకుంది కాని అంతలో 'వాళ్లు చదువుకుని ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లు. తనేమో పల్లెటూరి మొద్దు. తను వాళ్లమధ్యలో ఎలా ఇమడగలదు' అని సరి పెట్టుకుంది.

వచ్చినవాళ్లు అరగంటసేపు కూచుని వెళ్లి పోయారు. ఇహ బయటి వాళ్లెవరూ అక్కడ లేరని నిర్ధారణ చేసుకుని మెల్లిగా డ్రాయింగ్ రూంలోకి అడుగు పెట్టింది సీతమ్మ. శేఖరం పేపరు చదువుకుంటూ కూచుని వున్నాడు. రాధ లోపల బట్టలు మార్చుకుంటుందేమో! కాసేపు గుమ్మం దగ్గరే ఆగిపోయిన సీతమ్మ ఒకసారి గొంతు సవరించుకుని తను వచ్చినట్టు కొడుకుకు తెలియచేసింది. శేఖరం ఓసారి పేపర్లోంచి తలెత్తి చూసి మళ్లీ పేపరులో తలదూర్చేశాడు. సీతమ్మ అతని దగ్గరగా వెళ్ళింది. తల్లిని అంత దగ్గరలో చూసి శేఖరం ఇబ్బందిగా కదిలాడు. సోఫాలో ఒక పక్కగా జరిగి కూర్చుని మళ్లీ పేపరు చదువుకో సాగాడు. అదిచూసి సీతమ్మ కాస్త దూరంగా జరిగింది. కొడుకుపక్కన కూచుని అతని తలను ఆప్యాయంగా నిమరాలనుకున్న తన పిచ్చితనానికి తానే నవ్వుకుంది. 'అతనేం చిన్నపిల్లాడా ఏమిటి? ఇద్దరు బిడ్డల తండ్రి. తల్లినుంచి దూరంగా వుండడం సహజమే!' అనుకుని కాస్త దూరంలోవున్న కుర్చీలో కూర్చుంది.

ఎదురుగా మనిషి వుండీ, మౌనంగా కూచోవడం ఆమెకు ఏమిటోలా అనిపించింది.


'రోజూ ఇలా ఆలస్యంగానే వస్తారా ఆఫీసునుంచి?' అని అడిగింది.

'ఊఁ...' అన్నాడు శేఖరం అంతకన్న ఎక్కువ మాట్లాడడం తనకిష్టం లేనట్టు.

అంతలో రాధ వచ్చింది అక్కడికి. శేఖరం పక్కన ఆమె కూర్చోగానే శేఖరం పేపరు టీపాయ్‌మీద పడేశాడు.

'ఇతన్నేనా వినోదు చెప్పింది? నాకేం నచ్చలేదు బాబూ. ఆ కమలకీ ఇతనికీ ఈడూజోడూ ఏం బాగుండదు' అంది రాధ.

అంతలో రాధ చూపులు అత్తగారి కాళ్ల వేపు మరలాయి. కాళ్లు లాగుతున్నాయని కాళ్లను పైకి ముడుచుకుని కూచుంది సీతమ్మ. రాధ చూపులు తీక్షణంగా వుండ



డం గమనించిన శేఖరం 'అమ్మా సోఫాల మీాదా, కుర్చీలమీాదా అలా కాళ్లు పైకి పెట్టుకుని కూచోకూడదు అవి పాడవు తాయి' అన్నాడు.

సీతమ్మ చటుక్కున కాళ్లు కిందికి వదిలేసింది. చిన్నపిల్లలను మందలించినట్టు అతను తనను మందలిస్తుంటె మనస్సు చివుక్కుమంది సీతమ్మకు. 'కాళ్లు లాగు తున్నాయని అలా కూచుందిగాని తనకు ఆ మాత్రం తెలీదూ!' అనుకుంది

ఆ తరువాత రాధా, శేఖరం ఇద్దరూ చిన్నో విషయాల గురించి మాట్లాడు కున్నారు. వాళ్లమాటల్లో ఇంటివిషయాలు గాని లేక తనకు తెలిసిన వ్యక్తులగురించి గాని ఏమీా లేకపోవడంతో సీతమ్మ మౌనంగా కూచోక తప్పలేదు. మధ్య మధ్యన ఆవలిస్తూ, ఆలోచిస్తూ వాళ్ల మాటల్ని వింటూ కూచుంది.

వంటావిడ రావడంతో రాధ లేచివెళ్లి ఆవిడకు చెప్పవలసినవి చెప్పి మళ్లీ వచ్చి కూచుంది.

'అమ్మా, మేం కాస్త అలా తిరిగొస్తా మమ్మా' అన్నాడు శేఖరం.

వెంటనే ఇద్దరూ చెప్పులు తొడుక్కుని వెళ్లిపోయారు.

'నేనుకూడా వస్తానర్రా పొద్దుట్నుంచి ఇంట్లో వుండీ వుండీ విసుగ్గా వుంది' అన్నమాట నాలిక చివరవరకూ వచ్చేసింది గాని, పైకనే ధైర్యంలేక ఊరుకుంది. అసలు శేఖరమే తనను రమ్మని పిలివాలి తను రానన్నా బలవంతంచేసి తీసికెళ్లి పట్నంలో నాలుగూ చూపించాలి. అలా కాక తనకుతానై వాళ్ల వెంటబడి వెళితే ఏం బాగుంటుంది?' అనుకుంది సీతమ్మ.

అరగంటలో వంటయిందనిపించి వంటా విడ వెళ్లిపోయింది! మళ్లీ సీతమ్మ ఒక్కర్తే మిగిలిపోయింది ఇంట్లో.

ఏం తోచక తను తెచ్చిన మూటలన్నీ విప్పి, మళ్లీ కడుతూ కూచుంది. అంత దూరం నుంచి ఎంతో ప్రేమతో తెచ్చిన ఆ వస్తువులు అలా పడి వుండడం చూస్తుంటె ఆమెకు చాలా బాధ కలి గింది. ఇంట్లో కడుగుపెడుతూనే 'ఏం తెచ్చావ్ నాయనమ్మా?' అని పిల్లలు తనుపట్టి నిలేస్తారనీ, తను తెచ్చిన వస్తువులు చూసి కోడలు ఎంతో సంతోషిస్తుందనీ ఏమేమో ఊహించుకుని వచ్చిన సీతమ్మకు ఇక్కడ కొడుకూ — కోడలి ప్రవర్తనచూసి ఎంతో బాధ కలి గింది.

ఆమె ఇంకా అలా కూచునుండగానే వచ్చేశారు రాధా — శేఖరం. శేఖరం తల్లి దగ్గరికొచ్చి నిలబడి 'ఏమిటమ్మా ఇవన్నీ?' అని అడిగాడు మొహం చిట్లించి,

అతని మొహంవేపు చూడని సీతమ్మ సంబరంగా అంది:

'అప్పడాలు, వడియాలు, పిల్లలకు మిఠాయి వుండలు నీ కిష్టమైన కంది పొడి...'

రాధ భర్తవంక చూస్తూ 'కందిపొడి ఇష్టమా మీకు? ఛీ నోటికతుక్కుంటూ అసహ్యంగా ఏం బాగుంటుందని...' అంది.

శేఖరం ఏం జవాబు చెబుతాడోనని ఆత్రంగా ఎదురుచూసిన సీతమ్మ, అతనేమీ అనకపోవడం చూసి 'చిన్నప్పుడు వాడి కదంటె ప్రాణం రాధా...' అంది తనే.

అప్పటికి సర్దుకున్న శేఖరం 'చిన్నప్పు డుండే అలవాట్లన్నీ పెద్దయ్యాకుంటా యేమిటి? ఇప్పుడు నా కసలు కందిపొడే

సహించదు ..' అన్నాడు.

రాధ తృప్తిగా చూసిందతనివేపు.

సీతమ్మ ముక్కుమీద వేలేసుకుంది. 'తిండి విషయంలోకూడా పెళ్లాం ఇష్టమే నన్నమాట!' అనుకుంది.

'ఆఁ. సరే అవన్నీ ఆ మూల పడేసి భోజనానికి లే! భోజనం కానిచ్చేద్దాం ముందు' అన్నాడు శేఖరం.

* * *

అయిదు రోజులు అయిదేళ్లుగా తోచాయి సీతమ్మకి. రోజూ ఇదే వరస. అయిదవరోజు శేఖరం ఆఫీసునుంచి వస్తూనే మంచం మీద పడుకున్నాడు. అతని మొహం వాడి నట్టుండడం చూసిన సీతమ్మ మెల్లిగా గదిలోకెళ్లి 'ఒంట్లో బాగాలేదా నాయనా?' అని అడిగింది

'కాస్త తలనొప్పిగ వుంది అంతే!' అని కళ్లు మూసుకుని పడుకున్నాడు శేఖరం.

అతని నుదుటిమీద చెయ్యేసి మెల్లిగా నొక్కసాగింది సీతమ్మ. అలా నొక్కుతూంటె అతనికి హాయిగా వున్నట్టు అతని మొహంచూసి గ్రహించిన సీతమ్మ 'అమృతాంజనం రాయనా?' అని అడిగింది.

'వద్దులే! ... అంత అవసరం లేదు' అన్నాడు శేఖరం అంతలో అమృతాంజనం సీసా పట్టుకుని గదిలోకొచ్చిం రాధ మంచం మీద కూచుని అతనికి అమృతాంజనం రాయసాగింది.

'ఇహ తనకక్కడేం పని' అనుకుని బయటికి వచ్చేసింది సీతమ్మ

ఆ రాత్రి ఎంత ప్రయత్నంచేసినా నిద్రే పట్టలేదు సీతమ్మకు. ఇంట్లోవున్న భర్తా, చిన్నపిల్లలూ వూరికే గుర్తుకు రాసాగరు. తనెందుకొచ్చినట్టు ఇక్కడికి? తను రావడం ఇష్టంలేకపోతే అలా ఉత్తరాలెందుకు రాశాడు శేఖరం? ఎంత ఆఫీసరయితే మాత్రం తను కన్నతల్లిగదా? తల్లిని పిలిసించి వీడిలాగేనా చేసేది? ఇహ వెళ్లిపోవాలి. తనింకా ఇక్కడేవుండి కోడలి ఎదుట కొడుకుచేత చులకన చేయించుకో కూడదు. రేపే వెళ్లిపోవాలి' అని నిశ్చయించుకుంది సీతమ్మ మనసు కాస్త తేలిక పడడంతో హాయిగా నిద్రపట్టేసింది.


మర్నాడు పొద్దున లేవగానే కొడుకుతో చెప్పేసింది సీతమ్మ:

'నన్నివాళ రైలెక్కించెయ్యరా. వచ్చాను అందర్నీ చూశాను, ఇహ వెళ్లిపోతాను.'

'ఏం! ఎందుకమ్మా! విసుగుపుట్టిందా? నిజమేలే! మాదేమో బిజీలైఫ్ సెలవు రోజుల్లోకూడా క్షణంతీరు బాటుండదు. మరి మా ఇంట్లో కొచ్చిన వాళ్ళందరికీ విసుగేస్తుంటుంది మరి ఏం చేస్తాం? వెళ్లాలనంటె వెళ్ళు. పాపం అక్కడ నాన్నా వాళ్ళకూడా ఇబ్బందిగ వుప్పు లేక పోతే. సాయంకాలం నేను వచ్చేటప్పటికి రడీగా వుండు రాత్రి రైలెక్కించేస్తా!' అన్నాడు శేఖరం.

ఎంతో ఉబలాటపడి కొడుకింటికి వచ్చిన సీతమ్మ పట్టుమని పదిరోజులు కూడా వుండకుండనే తిరుగుప్రయాణ మయింది.

కాలానికి ప్రతినిధులు



వారఫలం

16-2-1973 శుక్రవారం మొదలు 22-2-1973 గురువారం వరకు

మేషం : మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో పోటీదారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం : అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. పోటీదారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధువులకు సహాయం చేస్తారు.

మిథునం : వృత్తిలో పోటీదారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం మధ్యలో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కర్కాటకం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో అనుకూలవార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం : అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనసంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కన్య : సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. పోటీదారిలో గౌరవం బాగుంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

తుల : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీరు శ్రమ పడినా, ఫలితం దక్కదు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి.

స్త్రీలకు—సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. అధిక వ్యయం జరుగుతుంది.

వృశ్చికం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనసంగల పరిచయాలు యేర్పడుతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రుల సహాయం లభించగలదు.

స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ప్రయోజనసంగల సంభాషణలను జరుపగలరు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం : కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో ప్రయాస కలుగుతుంది. వార మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం : ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. పోటీదారితో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. ఉద్యోగంలో శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం : మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీదారితో వాద ప్రతివాదాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

—మహేష్

కొత్త శీర్షిక ప్రారంభం!

సుఖవ్యాధుల చరిత్ర

థియొడోర్ రోస్‌బరీ

సిఫిలిస్

సిఫిలిస్ అనే వ్యాధి ఒకటి వుందని 15 శతాబ్దంలో తెలుసుకున్నారు సిఫిలిస్ వ్యాధికి కొలంబస్‌కి చాలా దగ్గర సంబంధం వున్నట్టు చరిత్రద్వారా తెలుస్తున్నది. హిస్పానియోలానుంచి తిరిగివచ్చిన కొలంబస్ నావికులద్వారా ఈ వ్యాధి యూరప్‌లో ప్రవేశించినట్టు ఆధారాలు వున్నవి జర్మనీ, ఇటలీ, స్పెయిన్, ఆస్ట్రియా దేశాల్లో 1495-1498 ల్లో ఈ వ్యాధిమీద కొన్ని పరిశోధనలు ఆరంభమయ్యాయి.

లైంగిక చర్యద్వారా ఒకమనిషినుంచి మరొకరికి వ్యాపించేవ్యాధి అవడంచేత—ఒక మనిషివల్ల ఎంతమందికయినా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. కాని, ఒకసారి ఒకరికి మాత్రమే అంటుకుంటుంది.

ఈ కారణంగా — సిఫిలిస్ నెమ్మదిగా వ్యాపించింది మామూలుగా—అంటువ్యాధులు వెంటవెంటనే అల్లుకుపోతూ వుంటాయి. బాగా వుధ్రుతంగా వ్యాపిస్తాయి. కాని, సిఫిలిస్ అని తెలియడానికి కొన్ని వారాలు పడుతుంది. అందుకే కొలంబసు వచ్చిన అయిదు సంవత్సరాలుదాకా ఈ వ్యాధి స్వరూపం తెలియలేదు.

సుఖవ్యాధులు అనబడేవి తెలియని క్రితం రోజుల్లో—కుష్ఠువ్యాధి ఒక్కటే చాలా ప్రమాదకరమైన వ్యాధిగా' పేర్కొంటూ వుండేవారు.

కుష్ఠురోగులు అపరి శుభ్రమైనవారు (అంతఃకరణలో కూడా) అని మోసెస్ అన్నాడు. మధ్యయుగంలో చాలమంది క్రయిస్తవులకి ఈవ్యాధి సోకింది. సంపన్నుల లోను పేదవారిలోనూ ఈ వ్యాధి వుండేది. కాని ఈ రోగం వున్న పేదవారు మాత్రమే దండనకి గురి అవుతూ వుండే వారు. వీరిని ప్రపంచంనుంచి బహిష్కరింప బడినవారుగా పరిగణిస్తూ వచ్చారు.

ఇప్పటికీ కుష్ఠురోగానికి ఇట్లాంటి వేర్పాటు ధోరణి వుంది.

సిఫిలిస్ గురించి చెబుతూ కుష్ఠురోగం ప్రసక్తి తీసుకురావడంలో ఒక కారణం వుంది పూర్వం, కుష్ఠురోగులంతా కుష్ఠురోగులు కాదు. వాళ్లల్లో సిఫిలిస్ రోగులూ వున్నారు. కుష్ఠురోగానికి సిఫిలిస్‌కి దగ్గర సంబంధం వుండడంద్వారా ఈ వ్యాధిని కుష్ఠురోగులతోపాటు వెలివేశారు. సిఫిలిస్ ముదిరితే కుష్ఠురోగం అనేవారు.

కొలంబసు యాత్రకి క్రితం—యూరప్‌లో సిఫిలిస్ వుండి వుండకూడదని ఎక్కడా లేదు కాని, దానికి నామకరణం జరక్క పోవడంవల్ల 'సుఖవ్యాధికి సంబంధించిన కుష్ఠు' అనేవాళ్లు అప్పట్లో.

శ్రీ ఆర్. ఆర్. విల్‌కాక్స్ అనే బ్రిటీషు శాస్త్రవేత్త—'ఓల్డ్ టెస్టమెంట్' రాస్తున్న కాలంలోనే సిఫిలిస్ వుండేదని అన్నారు. బ్యూరెట్ అనే ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు బైబిలులోని కొన్ని ఉదాహరణలు చూపించి విల్‌కాక్స్‌ని సమర్థించాడు.

సారా అబ్రహాంకి సుఖవ్యాధి వుండేది. (గనేరియా కావచ్చునని ఒక వాదం) ఆమె ఫారోకి అతని భార్యలకి — అబెమెలిక్ (గెరార్ రాజు)కి అతని పెళ్లాలందరికీ ఈ వ్యాధి అంకురింప జేసింది అని తెలియవస్తున్నది.

అన్నిటికంటే విశేషమైంది ఏమిటీ అంటే — డేవిడ్‌కి జాకోబ్‌కి సిఫిలిస్ వుండేదని చెప్పడం—

షెబా పరిశుద్ధమైనది కాదని — ఆమెతో డేవిడ్ సంపర్కం పెట్టుకున్నాడని—అందువల్ల ఆమె పరిశుద్ధమైనదనీ— షెబాకి ఒక బిడ్డ పుట్టి ఏడురోజుల్లో మరణించిందనీ— ఆ తర్వాత డేవిడ్ ఆమెని వివాహం చేసుకున్నాడని—వారిద్దరికీ పుట్టిన వాడే సోలమాన్ అనీ ఒక కథ!

రోమన్ ప్రపంచంలో చాలమంది రోమన్లకి సుఖవ్యాధులు వుండేవట. పరిపాలకుల్లో అయితే మరీను.



సుఖవ్యాధిగ్రస్తుని బొమ్మ

జూలియస్ సీజర్ — అతనితోవుండే మమురియాకి ఈ వ్యాధి వుండేదిట. క్లియోపాత్రాకి ఆమె సైనికులకీ ఈ వ్యాధి వుండేది. హీరోద్‌రాజు ఈ వ్యాధికి గురి అయ్యాడు.

టిబిరియస్ చక్రవర్తి ఈ రోగాన్ని పసిగట్టి హత్యలుకూడా చేశాడు — సెజానస్ టిబిరియస్‌కి నమ్మకమైన అనుచరుడు. అతనికి సిఫిలిస్ వుండేదని చక్రవర్తి అనుమానం. ముఖంమీద పొక్కులు, వెంట్రుకలు వూడిపోవడం చూసి అతనికి ఈ అనుమానం వచ్చింది. అందుకే — అతన్ని చంపించేశాడు.


రోమన్ చక్రవర్తి కమోడస్‌కి ఈ వ్యాధి తీవ్రంగా వుండేదట.

రోమన్ పతనం తర్వాత కొన్ని శతాబ్దా

(64వ పేజీ చూడండి)

రక్తదానం

వసుంధర



'డాక్టర్! నా రక్తం పనికొస్తుందేమో చూడండి...'

ఉలిక్కిపడి తలెత్తి చూశాను. ఎవరో అపరిచితుడు. యువకుడు. ఆరోగ్యవంతుడు.

అతని మాటలు నాకు అమృతోపమానంగా తోచాయి. నాకే కాదు. అప్పుడు నా పరిస్థితిలో ఉన్న ఎవరికైనా అంతే!

అనుకోకుండా ఒక భయంకర పరిస్థితిలో ఇరుక్కున్నాను నేను.

ఇక్కడ మంచి ఎగ్జిబిషన్ జరుగుతోందనీ—పిల్లల నిక్కడకు పంపించమనీ—నాన్నగారికి ఉత్తరం రాశాను. తమ్ముడికీ, చిన్నచెల్లెలికీ పరీక్షలట. పెద్దచెల్లెలు హేమ ఒక్కతే ఖాళీగా ఉందని-దాన్ని పంపించారు నాన్నగారు—తెలిసిన వాళ్ళెవరో ప్రయాణమైతే, వాళ్లను తోడుగా ఉంచి.

హేమ వచ్చేసరికి నా ఆరోగ్యం బాగా లేదు. తరచుగా జ్వరం వస్తోంది. నాకు బాగా నీరసంగా ఉంటోంది. ఎగ్జిబిషన్ చూపించడానికి బదులు—దానిచేత పరిచర్యలు చేయించుకోవడ మైంది నా పని.

ఒంట్లో కొంచెం కుదుటపడిం దనిపించేక—ఇంకా నీరసం తగ్గకపోయినా—ఒక రోజున హేమను తీసుకుని ఎగ్జిబిషన్‌కు బయల్దేరాను. అదృష్టం బాగుండకపోతే అంతే జరుగుతుంది.

నేను వేగంగా కదలలేక పోతున్నాను. అడపాతడపా కళ్లు తిరుగుతున్న అనుభూతి కూడా కలుగుతోంది. అటువంటి పరిస్థితుల్లో—ఏమయిందో తెలియదుగానీ—హఠాత్తుగా ఎవరో నన్ను పక్కకు లాగినట్లయింది. బహుశా హేమే ననుకుంటాను. కానీ అంతలోనే ఒక స్త్రీ ఆర్తనాదం కూడా వినిపించింది. ఆ కంఠస్వరం కూడా హేమదే ననుకుంటాను.

నాకు స్పృహ వచ్చేసరికి ఒక ప్రయివేట్ డిస్పెన్సరీలో ఉన్నాను. నా ఎదురుగా స్నేహితుడు సుందరం ఉన్నాడు. అతను చెప్పాడు. హేమకు యాక్సిడెంటయిందని—ఇంకా స్పృహ రాలేదుట. యాక్సిడెంటయిన సమయంలో అతగాడు ఆ ప్రాంతంలోనే ఉండి మమ్మల్ని చూడ్డం సంభవించిందిట. తనకు తెలిసిన ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌కు వెంటనే తీసుకు వచ్చాడుట.

ఇంతలో డాక్టర్ వచ్చి నన్ను పలకరించాడు. ఆ పలకరింపు చాలా హడావుడిగా ఉంది...'మీ చెల్లెలికి అర్జంటుగా రక్తం అవసరం. తెలిసిన బంధువు లెవరైనా ఉన్నారా?'

'ఎవరో ఎందుకు డాక్టర్! నేనే ఉన్నాను.' అంటూ చేయి ఎత్తబోయాను. ఆ నాచేయి లేవలేదు.

డాక్టర్ నవ్వి— 'మీ ఆరోగ్యం బాగా లేదు. మీ రక్తం పనికిరాదు. మీ సుందరం గారు కూడా తన రక్తం ఇస్తానన్నారు. కానీ టెస్టుచేస్తే ఆయన రక్తం పనికి రాదని తేలిపోయింది. అర్జంటుగా చెప్పండి. రక్తదానం ఇచ్చే బంధువు లెవరైనా ఉన్నారా మీకిక్కడ?'

నాకు మళ్లీ కళ్లు తిరిగినట్లనిపించింది. హేమకు రక్తం కావాలి. అదీ నేనూ ఒకే రక్తం పంచుకు పుట్టాం. దానికి రక్తం కావాలి. నాదగ్గర రక్తం ఉంది. కానీ అది పనికి రాదు. దప్పికలో ఉన్నవాడికి సముద్రపు నీరు ఎంత ఉపయోగమో ఇప్పుడు దానికి నా రక్తమూ అంతే!

త్వరత్వరగా గుర్తు వచ్చిన ఇద్దరు ముగ్గురు బంధువులపేర్లు చెప్పాను. అందులో ఒకరికి ఫోన్ ఉంది. మిగతా వాళ్ళని సుందరం మోటార్ సైకిల్ మీద వెళ్ళి వెదికాడు కానీ పని జరుగలేదు. రక్తదానం ప్రసక్తి వచ్చేసరికి ఆ బంధువులకు అర్జంటుపనులు తగిలి మమ్మల్ని చూడ్డానికి కూడా రా వీలుకాలేదు.

డాక్టర్ అంటున్నాడు— 'సమయం మించి పోతోంది, ఎవరో ఒకరు దొరికితే బాగుండును.'

నేను సర్వశక్తులూ కూడదీసుకుని అన్నాను —'నేను ఆసహాయస్థితిలో ఉన్నాను డాక్టర్—మీరే నా చెల్లిని రక్షించాలి. ఎంత డబ్బయినా ఫరవాలేదు...'

డాక్టర్ అదోకలా నవ్వేడు —'ఇప్పుడు కావలసింది డబ్బుకాదు—రక్తం...'

అవును, నిజమే! డబ్బు, రక్తం ఒకటి కాదు.

రక్తం ధారపోసి డబ్బు సంపాదించే ప్రజలనేకులున్నారీదేశంలో, సంపాదించడంలోని కష్టాన్ని తెలియజెప్పడంకోసం —'ఇది డబ్బు కాదురా—నా రక్తం' అంటారు చాలా మంది. అయితే—రక్తంతో డబ్బు సంపాదించ వచ్చునేమోగానీ—డబ్బుతో రక్తాన్ని సంపాదించడ మంత సులభంకాదు. ముందు మనక్కావలసిన రక్తంగల మనిషి దొరకాలి. ఆతరువాతనే డబ్బు పనిచేసేది. ఆ మనిషి ...దొరుకుతాడా? హేమ బ్రతుకుతుందా?

హేమ అంటే నాకు ప్రాణం. దానికీ నాకూ ఆరేళ్ళు తేడా. దానికీ నేనంటే ఎంతో ఇష్టం. అది ఎంతో మంచిదికూడా. అసలది మంచిది కావడంవల్లనే—దేవుడు తొందరగా దాన్ని తీసుకుపోవాలనుకుంటున్నాడేమో—

నేను మళ్ళీ అన్నాను— 'మీరు చెప్పేది నిజమే డాక్టర్—కానీ ఆ రక్తం ఎవరైనా ఇచ్చేమాటయితే—ఎంత డబ్బయినా...'

'డాక్టర్—నా రక్తం పనికొస్తుందేమో చూడండి!'

అమృతోప మానాలైన ఈ మాటలువిని నేను తలెత్తి చూశాను. ఎవరో అపరిచితుడు. యువకుడు. ఆరోగ్యవంతుడు. బహుశా మా సంభాషణను కొంత విని ఉండాలి.

హేమ అదృష్టం బాగుంది. అతనిరక్తం పనికి వచ్చింది.

నా చెల్లి బ్రతికింది!

అయితే నా చెల్లిని బ్రతికించిన యువకుడు మాత్రం ఇంకా అపరిచితుడుగానే ఉండిపోయాడు. తన వివరాలేమీ తెలుపకుండానే అతను తన కర్తవ్యాన్ని ముగించుకుని వెళ్ళిపోయాడు.

తర్వాత సుందరం చెప్పినదాన్నిబట్టి నాకు తెలిసిన దేమిటంటే—సుందరం రోడ్డుకాసి —రిక్షావాళ్ళనీ వగైరాలని పలకరించి రక్తదానం గురించి అడిగే ప్రయత్నంలో ఉండగా—దారిన పోతున్న ఈ యువకుడు విషయం గ్రహించి సాయం చేయడానికి వచ్చాడట. ఎంత నొక్కించి అడిగినా అతను వివరాలేమీ చెప్పలేదుట.

అతన్ని కలుసుకోలేక పోయినందుకు నాకు చాలా బాధ కలిగింది. తర్వాత నెలల్లో ఇంటికి వెళ్ళినపుడు — వివరంగా అతణ్ణిగురించి అమ్మకు చెప్పాను. అప్పుడు అమ్మ— 'అతగాడు మానవ మాత్రుడయుండడు. హేమను బ్రతికించడంకోసం వచ్చిన దేవదూత. వచ్చాడు. పని ముగించుకుని వెళ్ళిపోయాడు. మరి మనకు కనబడడు—' అంది.

ఆ మాటలు నిజమేనేమో.

* * *

నేనందరివంటివాడనూ కానని అని పిస్తూంటుంది నాకు. ఎదుటివారి కష్టాలకు చలించిపోయే సున్నితహృదయమూ, ప్రతివారికీ సహాయం చేయాలనే కోరికా, ఎవ్వరికీ బాధ కలిగించని మనస్తత్వమూ, సంఘంలోని మూఢాచారాలూ, దురాచారాలూ నిర్మూలించాలన్న ఆశయమూ, నలుగురికీ ఆదర్శప్రాయంగా నిలవాలన్న అభిలాషా ఉన్నాయి నాకు.

ఇన్నీ ఉన్న నాలో ఒకటే లోపముంది. ఆ లోపంవల్లనే నాలోని ఈ విశిష్ట లక్షణాలు వెలికి రాకుండా ఉండిపోయాయి. నాలో ఇటువంటి భావాలు చెలరేగుతున్నాయని ఎవరూ అనుకోలేనిస్థితిలో ఉన్నాను—ఆ లోపమేమిటంటే నాలో ఉండవలసినంత ఆవేశంలేదు. అందుక్కారణం - నేను వాస్తవికతను బాగా అర్థం చేసుకుని మసలడమే ననుకుంటాను.

ఆకలితో అలమటించే నిరుపేదలను చూసినపుడు నాలో ఆవేశం కలిగేమాట నిజం. అయితే ఆ ఆవేశం ఎంతోసేపు నిలబడదు. జేబులో ఉన్న ఒక్కరూపాయీ అవతలవాడి కిచ్చేస్తే...అవతలివాడి కాపూటకు ఆకలి తీరవచ్చు. కానీ మర్నాడేమవుతుంది? ప్రతీపూటా ఆతడి ఆకలి తీర్చేశక్తి నా.కెక్కడిది? అలా తీర్చలేనపుడు ఈ రోజు మాత్రం అతనికీ డబ్బు ఎందుకివ్వాలి? రూపాయి నాకు చాలా విలువైనది. ఎంతో అవసరమైనది. ఎంతో గొప్పకార్యాన్ని సాధిస్తూన్నప్పుడు తప్ప— ఆ రూపాయిని - ఇతరులకోసం ఖర్చుపెట్టకూడదు. ఇన్ని ఆలోచించుకుని, దానం చేయడం మానేస్తాను, బిచ్చగాడి దృష్టిలో— ఆలోచించి దానం మానేసిన నేనూ, ఆలోచించకుండా దానం చేయని మంహోడూ ఒకటేగదా!

ఆర్థికంగా చెప్పుకోదగ్గ స్తోమతులేదు నాకు. అందుక్కారణం మేము జీవించే పద్ధతి మాత్రమే. అనగా మేము అప్పర్ మిడిల్‌క్లాస్‌కు చెందినవారం. మా దేశంలో వీరికి మించిన పేదలులేరు.

వీరికీ పేదవాళ్ళమని చెప్పుకునేందుకు నామోషీ. చిన్నవాళ్ళతో తిరగడం నామోషీ. చిన్నచదువులు చదవడం నామోషీ. ఇంటో పనిమనిషి లేకపోయినా, సినిమాకి బాల్కనీ టికెట్ కొనకపోయినా నామోషీయే! వీరు ఖరీదైన బట్టలు కడతారు. విలాసంగా జీవితం గడుపుతున్నట్లు కనబడ్డానికి ప్రయత్నిస్తారు. సేవాసంస్థలకు చందాలనిస్తూంటారు. ఈ ఖర్చులకూ, ఆదాయానికీ సరిపడక వీరుపడే ఇబ్బందులు— ఇన్నీ అన్నీ కావు. మా నాన్నగారూ ఆ వీరిలో ఒకరు. నేను లక్షణాలన్నీ మా నాన్నగారి వద నుంచి సంతరించుకున్నాను. అందువల్లనే తాహతుకు మించిందే అయినా యమ్మెస్సీ చదివాను. తక్కువ ఆదాయం గలవారికిచ్చే సగంజీతం కన్సెషన్‌కు అప్లయ్ చేయడానికి—నేను చదువుతున్నంత కాలమూ కూడా మా నాన్నగారంగీకరించలేదు. మా కెప్పుడూ ఒక్కటేభయం—ఎదుటివారు మమ్మల్ని పేదవారనుకుంటారేమోనని.

అలా అనుకుంటారేమోనన్న భయం ఒకవిధంగా నాకుపయోగించింది. నేను డబ్బు బాగా సంపాదించాలనే ఉద్దేశ్యంతో


అందమైన అతివకు
అపూర్వమైన క్రొత్త రకపు సబ్బు
LUX
LUX SUPREME
లక్స్ సుప్రీమ్
బ్యూటీ క్రీమ్ కూడ కలిగినది
లక్స్ సుప్రీమ్ మీ ముఖ చర్మము పట్టువలె మృదువుగా, అందముగా ఉండుటకు అపూర్వమైన క్రొత్త సబ్బు. దానిలో మాత్రమే బ్యూటీ క్రీమ్ కూడ ఉంది.
పుష్కలముగా వచ్చే దాని నురుగులో బ్యూటీ క్రీమ్ ఉన్న అనుభవము మీకు నిజంగా కలుగుతుంది.
లక్స్ సుప్రీమ్‌యొక్క నురుగు మీ ముఖమునకు మెరుగులు పెడుతూంటే, దాని క్రొత్త సువాసనతో మీరు వెలుగొందుతారు.
లక్స్ సుప్రీమ్‌తో మీ అందమునకు రాణింపు చేకూర్చుకోండి.
బ్యూటీ క్రీమ్‌గల ఏకైక సబ్బు యిదే.
బెంగుళూరు, హైదరాబాదు, సికిందరాబాదులలో లభిస్తోంది.
హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన తయారు.

మాత్రమే—చాలా కష్టపడి చదివాను. అనుక్షణమూ కష్టపడి చదవాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుంటూనే పాఠాలు చదివాను. ఎన్నడూ—నా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాననే తలపును కలలోకి కూడా రానీయలేదు. నేనెంత సామాన్యుణ్ణో దీన్నిబట్టే అంచనా వేయవచ్చు.

అనంతరం నాకొక ప్రయివేటు కాలేజీలో ఉద్యోగావకాశం వచ్చింది. అందుకు నాన్నగారి పలుకుబడీ ప్లస్ వేయి రూపాయల లంచం తోడయాయి.

లంచమంటే నాకు పరమ అసహ్యం. కాలేజీలో అనేక పర్యాయాలు నేను దేశంలో లంచగొండితనాన్ని రూపుమాపవలసిన అవసరాన్ని గురించి బల్లగుద్ది వక్కాణించి—బహుమతులు సంపాదించుకున్నాను.

కానీ జీవితం కాలేజీలో లేదు. కాలేజీ బయట మాత్రమే ఉంది. ఆదర్శాలు నమ్ముకుంటే, పాటించి తీరాలనుకుంటే జీవితం సాఫీగా ఉండదు. నా ఒక్కడి జీవితం ఎలా పోయినా ఫరవాలేదు, మా నాన్నగారు, నా తమ్ముడు, ఇద్దరు చెల్లెళ్ళు, అమ్మ—అందరి జీవితాలూ నా జీవితంతో ముడిపడి ఉన్నాయి. నేనేదో సంపాదిస్తాననే ఆశతోనే నాన్నగారు నన్నింత వరకూ చదివించారు. లేకపోతే చాలా మందికిలాగే నేనూ ఏ మెట్రిక్‌తోనో ఆపేసి వంద రూపాయల జీతంతో గానుగెద్దు జీవితం గడపాల్సి ఉండేది. నాకోసం ఎంతో కష్టపడ్డ నాన్నగారికి సహాయపడడం — నా కనీస బాధ్యత. ఆ బాధ్యను తీర్చుకోవడం కోసం ప్రాణం ఇచ్చినా తప్పులేదు. అటువంటిది— లంచం—అదీ నా సొమ్ముకాదు, నాన్నగారి సొమ్మునే ఇవ్వడంలో తప్పేముంది? ఒక మహాకార్యాన్ని సాధించే ఉద్దేశ్యముంటే —అందుకు అడ్డదారులు తొక్కినా తప్పలేదు. ప్రజలకు మేలుచేసే ఉద్దేశ్యంతో శ్రీరాముడంతటివాడు స్త్రీ హత్య చేశాడు. అటువంటప్పుడు నేను...

నాలాంటి సామాన్యుడి తలిదండ్రులకు సాయపడ్డం కంటె మహాకార్య మేముంటుంది? అందుకే నేను ఒక అవినీతిపరుణ్ణి స్వయంగా ప్రోత్సహించి ఉద్యోగం సంపాదించుకున్నాను. ఇది నా పతనానికి మొదటి మెట్టు మాత్రమే!

వివాహం విషయంలో నాకు చాలా పట్టు

రక్తదానం

దల ఉండేది. నా వివాహం అందరివంటిదీ కాకూడదనీ— అందరూ గొప్పగా చెప్పుకునే విశేషముండాలనీ అనుకునేవాడిని. ఆ అభిప్రాయంతోనే—ఎవరైనా బాలవితంతువును గానీ లేక తక్కువకులం పిల్లనుగానీ చేసుకోవాలని అనుకున్నాను మొదట్లో. నా అభిప్రాయాలను పసిగట్టిన మా నాన్నగారు నాకో రోజున ఉపన్యాస మిచ్చారు. అది బహుమతి సంపాదించడం కోసం చేసిన ఉపన్యాసం కాదు. నేనేమైనా పొరబాటు చేస్తానేమోనన్న భయంతో. తన సంసారపు భవిష్యత్తు గురించి కలవరపాటుతో చేసిన ఉపన్యాసమిది.

ఆ ఉపన్యాస సారాంశ మేమిటంటే — నాకిద్దరు చెల్లెళ్లున్నారు. వాళ్లకు వివాహాలు జరిపించడానికి — తండ్రిగా ఆయన కెంత బాధ్యత ఉందో, పెద్దకొడుకుగా నాకూ అంతే ఉంది. ఆంధ్రదేశానికి సంబంధించినంత వరకూ — వర్ణసంకరాలూ, వితంతు వివాహాలూ జరిగిన ఇంట్లోని ఆడపిల్లలకు పెళ్లికావడం— ఈ శతాబ్దంలోని అసంభవాలలో ఒకటి! నేనేమి చేసినా —ఇంట్లోని ఎవరి భవిష్యత్తుకూ నష్టం వాటిల్లని పద్ధతిలో చేయాలి.

అసలే వాస్తవికత ప్రభావానికి లొంగిపోయేవాడిని నేను. నాన్నగారి ఉపన్యాసం నన్ను కదిలించింది. ఆ తర్వాత నేను చుట్టూ ఉన్న ఈ ప్రపంచాన్ని పరిశీలించి ఆయన ఉపన్యాసం చాలా అర్థవంతమైనదని గ్రహించాను. పనిగట్టుకుని సంస్కరణలకు దిగడం కంటె, సాఫీగా బంధువులతో జీవితం గడపడమే, మేలనిపించింది. అందువల్ల — వివాహ విషయంలో నా అభిప్రాయం మరోవిధంగా మార్చుకున్నాను. మా కులంలోనే ఒక పేద పిల్లను పెళ్ళిచేసుకుని — కనీసం ఒక అమ్మాయికైనా వరకట్న పిశాచి కోరల బారినుండి తప్పించిన తృప్తిపొందాలని. ఈ నిశ్చయం కలిగిన వెంటనే నాన్నగారికి చెప్పలేదు. ముందు వారి దృష్టిలోఉన్న పేద బంధువుల్లో ఒక అందమైన అమ్మాయిని ఎన్నుకున్నాను.

ఆ అమ్మాయిపేరు పద్మ. పేరుకంటే కూడా మనిషి బాగుంటుంది. ఆ అమ్మాయి వరుసకు నాకు మరదలవుతుంది. చుట్టపు చూపుగా ఏడాదిక్రితం మా ఇంటిక్కూడా వచ్చింది— తలిదండ్రులతో కలిసి. అప్పుడు మా అమ్మ ఆ అమ్మాయినిచూసి ముచ్చటపడి— 'ఎవరింటి కోడలవుతుందోగానీ — చిదిమి దీపం పెట్టుకోవచ్చు' అంది. అమ్మ ఆ అభిప్రాయం వెలిబుచ్చగానే — ఆ అమ్మాయిని చిదిమిదీపం పెట్టుకునే అవకాశం— అమ్మకే ఇవ్వాలనుకున్నాను నేను. అప్పట్నించీ ఆమెను ప్రేమించడం మొదలుపెట్టాను. ప్రేమ అనే పదాన్ని వాడడం ఎంతవరకూ సమంజసమో నాకే తెలియదు. ఎందుకంటే ప్రేమ అనుకోకుండా దానంతటది కలుగుతుందంటారు. నేను ఎన్నుకుని ఓ అమ్మాయంటే ఇష్టపడ్డం ప్రారంభించాను. ఆ ఇష్టానికి ప్రేమ అని పేరు పెట్టాను.

నా కుద్యోగం వచ్చిన ఆర్నెల్లకే నాన్నగారు నా వివాహం గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. ఆయన ఆలోచింప జేసింది— అనేకమంది ఆడపిల్లల తలిదండ్రులు. చాలామంది బంధుత్వాలు కలుపుకుంటూ మా ఇంటికి చల్లకొచ్చేవారు! దాచినముంతను చాలాసేపటికిగానీ బయటకు తీసేవారు కాదు. అలా వచ్చినవారిలో పద్మ తండ్రికూడా ఉన్నాడు. ఖచ్చితంగా నాన్నగారాయన కొక్కరికే జవాబు చెప్పేశారు. 'మాకు కావలసిన కట్నం మీరివ్వలేరు. వేరే సంబంధాలు ప్రయత్నించుకోండి—' అని.

అప్పుడే నేను షాక్ తిన్నాను. నేను ప్రేమించిన పద్మ నాకు దక్కదా అని నేను కలవరపడ్డాను. పద్మ దక్కదన్న బాధ కంటే— నా ఈ ఆశయంకూడా నెరవేరడం లేదన్న బాధే ఎక్కువగా కలిగింది నాకు. కొంచెం కోపంకూడా వచ్చింది.

నెమ్మదిగా అమ్మదగ్గరజేరి గొణగడం ప్రారంభించాను. నా గొణుగుడు అమ్మ నాన్నగారికి రిలే చేసింది. 'ఇప్పుడు మనకు డబ్బంత అవసరమేమొచ్చింది— సంప్రదాయమైన పిల్లను కట్నంలేకుండా చేసుకుంటే యేం—' అన్నది నా ప్రశ్న.

నాన్నగారేమీ కలవరపడ్డట్టు కనబడలేదు. ఆయనకు నామీద నమ్మకముంది — నేను తర్కానికి లొంగిపోయేవాడినని నన్ను లొంగదీసే తర్కంకూడా ఆయనకు తెలుసు.

'మనకు డబ్బు అవసరమేమిటీ అనికదూ

మవ్వు అడిగావు. నిజానికి మనకు డబ్బు అవసరం లేదు. కానీ అనుకోకుండా మన కిప్పుడు పదివేలు అవసరమయాయనుకో— అప్పుచేశామనుకో— అప్పుడు మనకు— ఆ డబ్బు పోగుచేయడానికి — ఇప్పుడున్న పరిస్థితుల్లో— ఎంతకాలం పదుతుంది?'

లెక్కల్లో నాకున్న ప్రావీణ్యం తెలిసుండే మా నాన్నగారీ ప్రశ్న వేసుంటారు. కానీ ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి లెక్కల్లో ప్రావీణ్యం చాలదు. జీవితంలో అనుభవం కావాలి. జీవితం ఎల్లకాలమూ ఒక్కలాగే ఉండదు.

అనుకోని ఖర్చులు అతిధులరూపంలో, రోగాలరూపంలో, పెరిగే ధరలరూపంలో— ఇలా కృష్ణుణ్ణి పరిమార్చడానికి వచ్చే రాక్షసులలాగ అనేక రూపాల్లో వస్తాయి. వాటిని జయించడానికి దైవశక్తి అవసరం. అది కృష్ణుడికే ఉంది. మనకు లేదు. అదీకాక నాకు వివాహమైతే క్రమంగా పిల్లలు పుట్టుకు వస్తారు. సంసారం పెరుగుతుంది. ఇప్పటికే నిలవ చెప్పుకోదగ్గదిగా లేదు.

'చాలా సంవత్సరాలు పడుతుందనుకోండి. కానీ అంతడబ్బు మనకెందుకు— ఏం చేసుకుంటాం?' అన్నాను నేను అసహనంగా.

నాన్నగారు నవ్వారు. 'అంత డబ్బు మనకవసరం లేదనిపిస్తే నువ్వు పద్మను పెళ్ళి చేసుకుందుకు నాకూ అభ్యంతరంలేదు. కానీ హేమకూ్కడా నీలాంటి అభిప్రాయాలే ఉన్న ఓ కుర్రాణ్ణి చూసిపెట్టు.'

ఈమాటలనేసి ఆయన అక్కణ్ణించి లేచిపోయారు. నేను మాత్రం వెంటనే లేవలేకపోయాను. ఇది ఆయన నాకు పారేసిన ఛాలెంజ్ !

నాకు వెంటనే పౌరుషం వచ్చింది. బోలెడు ఆవేశం వచ్చింది. కానీ చెప్పేనుగా — నేను వాస్తవికత ప్రభావానికి తొందరగా లొంగిపోతానని—

కొద్దిక్షణాలపాటు నాకీ సంసార బంధాలంటేనే అసహ్యం కలిగింది. హేమ పెళ్ళికి అవసరమయే కట్నంకోసం — నేను కట్నం పుచ్చుకోవాలా ? ఎందుకు పుచ్చుకోవాలి? పుచ్చుకోను. ఈ బంధాలను త్రెంచుకుని పద్మను పెళ్ళిచేసుకుంటాను. ఒక్కణ్ణీ హాయిగా వేరుకాపురం పెట్టుకుని నా ఆశయాల ప్రకారం జీవిస్తాను.

అంతలోనే నా అంతరాత్మ (అంతరాత్మే అయి ఉండాలి. అయి ఉండాలని ఎందుకంటున్నానంటే అది బతికి ఉందన్న నమ్మకం నాలో పూర్తిగా లేదు) నన్ను తిట్టింది. 'నీకు పద్మ ముఖ్యమా, హేమ ముఖ్యమా—నీ తోడబుట్టిన చెల్లి హేమ. నిన్ను ప్రాణప్రదంగా ప్రేమించిన చెల్లి హేమ. పదహారు సంవత్సరాలకు పైగా నీతో కలిసి మెలిసి తిరిగిన హేమ సౌఖ్యాన్ని—ఎప్పుడో ఒకసారి చూసిన పద్మ కోసం— నాశనం చేస్తావా?' అని ఒకే ఒక

రక్తదానం

ప్రశ్న వేసింది.

ఆ ప్రశ్నకు నా దగ్గర జవాబులేదు. హేమ అంటే నాకున్న అభిమానం చెప్పడానికి మాటలు చాలవు. దానికోసం నేను ప్రాణాలైనా త్యాగం చేయగలను. అటువంటప్పుడు నాలోని ఆశయాలను త్యాగం చేయలేనా?

నేను తెలివైన వాడినే అనిపిస్తోంది. నేను వేయబోయే ప్రతీ తప్పటడుగూ నన్ను జీవిత సౌఖ్యానికి దగ్గర చేస్తోంది. ఆ విషయం గ్రహించే నేను తప్పటడుగులు వేస్తున్నాను. కానీ తప్పటడుగులు వేయడానికి మరో కారణాన్నాపాదించుకుని నన్ను నేనే మోసం చేసుకుంటున్నాను. అందుకే గదా తెలివితేటలు అవసరమయేది!

వెంటనే నేను నాన్నగారితో చెప్పాను పశువును సంతలోకి తోలవచ్చునని. ఆ మాట నా నోట రాగానే నాన్నగారి ముఖం వికసించింది. సంతలోకి తోలారు. అమ్మకానికో పేరయ్యగారు కుదిరారు. ఆయనకు నా గుణగణాలు కంఠోపాఠం. నన్ను గురించి నాకే తెలియని అనేక విశేషాలాయనకు తెలుసును.

అడపాతడపా తెలిసిన విశేషాలను బట్టి సంతలో నాధర పదివేల వరకూ పలుకనున్నదని తెలిసిపోయింది. ఈ ధరసంగతి లాగుండగా—నేను హేమ కోసం లోపాయికారీగా ప్రయత్నాలు చేసిచూశాను. ఎక్కడ చూసినా, ఎంత చచ్చు పెళ్లికొడుకైనా—మా ఇంటి ఆడపడుచును చేసుకోడానికి అయిదువేలు తక్కువలో కట్నం కుదిరేలా లేదు. మా హోదా అటువంటిది. హేమను సుఖపెట్టే పెళ్ళికొడుకు ధర పదివేల లోపులో ఉండడం కష్టం.

ఈ సంగతి తెలుసుకున్నాక నాకు నేనెంత అల్పుణ్ణో అర్థమయింది. అన్నీ నాన్నగారి మీదనే వదిలేయడం ఉత్తమమని గ్రహించాను. అంతేకాదు—నాన్నగారి వద్ద ఇంకా చాలాపాఠాలు నేర్చుకోవాలనీ—లేకపోతే సగం విద్య తెలిసిన అభిమన్యుడి గతే నాకూ పడుతుందనీ తెలుసుకున్నాను. అర్జునుడివంటి నాన్నగారు నాకున్నారు. ఆయన గుత్వాన్ని స్వీకరించాలి నేను.

చిట్టచివరకు ఒకసంబంధం చాలా దగ్గర్లోకి వచ్చింది. నా విద్యుక్త ధర్మంగా నేను పెళ్లిచూపులు చూసివచ్చాను. పిల్ల అనాకారి కాదు. నా కళకు ఆకర్షణీయంగా కూడా కనిపించింది. బియ్యే మొదటి సంవత్సరం చదువుతోందిట. ఒక్కర్తే ఆడపిల్ల. ఆమె అన్నగారు అమెరికాలో ఉన్నాడట. పిల్ల తండ్రికి స్వంతఇళ్ళూ, ఉద్యోగమూ ఉన్నాయి. ఆస్తిపాస్తులాట్టే లేవుగానీ ఉద్యోగం మంచిది. ఈ సంబంధం నాన్నగారి కన్నివిధాలుగా వచ్చింది—ఒక్క కట్నం విషయంలో తప్ప. ఒక్కర్తే ఆడపిల్ల కాబట్టి—ఎలాగో అలా తల తాకట్టయినా పెట్టి—ఏడెనిమిది వేలవరకూ ఇవ్వగలననీ—అంతకుమించి ఇవ్వలేననీ పిల్లతండ్రి అన్నాడట.

చెప్పొద్దూ—నాన్నగారికి నామీద చాలా అభిమానం, పదివేలు కట్నమివ్వడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నప్పటికీ—ఆయన ఈ సంబంధానికే ఎంతో ఇష్టపడ్డారు. అందుక్కారణం—పిల్ల కాస్త అందంగా ఉన్న సంబంధ మిదొక్కటే ! అందుకే ఆయనతో బేరాలు ప్రారంభమయ్యాయి. ఈ బేరాలలో నేనేమి పాల్గొనే అవకాశంలేదు. సంతలో పెట్టిన పశువుకు బేరాలతో నిమిత్తమేముంది ? మాటలు నడిచేది — దాని యజమానికీ, కొనుక్కునేవాడికీ మధ్య ! ఈ బేరానికి సంబంధించి నంతవరకూ నేను పశువునే.

చివరకు బేరం కుదిరింది. కట్నం ఎనిమిదివేల అయిదువందలు.

నాకు పెళ్లి అయిపోయింది. పెళ్లికి అమెరికాలో ఉన్న నా బావగారు రాలేదు. రానూపోనూ అయేఖర్చులు భరించలేక అతను అక్కణ్ణించే గ్రీటింగ్స్ పంపించేశాడు. అతను రాకపోవడం మా అమ్మ, నాన్నగార్లకు నచ్చలేదు. నేనుమాత్రం కొంత వరకూ అర్థం చేసుకున్నానతన్ని.

వివాహమయేక నేను కొంతకాలంపాటు నా పరిసరాలను మరిచిపోయాను. రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయ్. నా భార్య సుశీల చాలా మంచిది. నన్ను దైవంలా చూసుకుంటుంది. ఒకరితో దెబ్బలాడే మనస్తత్వంలేదు. అందువల్ల ఇంట్లోకూడా ఏ గొడవలూ లేకుండా బాగానే గడిచిపోతోంది.

నా వివాహమైన అయిదారు నెలలకు నాన్నగారు నన్ను పిలిచారు 'నిన్నరాత్రి పేరయ్యగారు హేమకొక మంచి సంబంధాన్ని నిశ్చయపరిచారు' అన్నారాయన.

'నాకేం తెలుస్తుంది. అన్నీ మీరే చూడగలరు. మీకు నచ్చినది నాకూ నచ్చుతుంది.' అన్నాను నేను.

'అదికాదు—' అన్నారాయన— 'కుర్రాడు బీటెక్ ప్యాసై సైంటిస్ట్‌గా పని చేస్తున్నాడు. పొరుగు రాష్ట్రంలో ఉంటున్నప్పటికీ అదేమంత ఫరవాలేదు. ఏడాదికోసారి ఇంటికొచ్చి పోతూనే ఉంటాడు. చాలా బుద్ధిమంతుడు. కుర్రాడు హేమకు ఈడూ జోడుగా ఉంటాడు, అన్నట్లు...' అని ఆయన జేబులోంచి ఒక ఫోటో తీసి ఇచ్చారు.

ఫోటో చూశాక వరుడు—అన్నివిధాలా నన్నుమించిన వాడనిపించింది. హేమ చాలా అదృష్టవంతురాలని కూడా అనిపించింది—మరి...

'కట్నంకూడా వారికి ఎక్కువ ఆశలేదు. ఆరువేలు చాలుట,' అన్నారు నాన్నగారు. 'కట్నం తీసుకునే ఉద్దేశ్యం వారి కసలు లేదుట. కానీ ఇద్దరు కూతుళ్ల పెళ్ళిళ్ళు చేసిన అప్పుతీర్చడం కోసమని ఈ కట్నం కావాల్సొచ్చిందట—ఈ సంగతులు పేరయ్యగారు చెప్పారనుకో—'

'మరి బీటెక్ చదివాడంటున్నారు. సైంటిస్టుగా ఉంటున్నాడంటున్నారు. ఇద్దరు ఆడపిల్లల పెళ్లి వాళ్లింటో జరిగిందంటున్నారు. ఆరువేల కట్నాని కొప్పుకుంటున్నారంటే...' అన్నాను నేను అనుమానంగా. నా రేటే ఎనిమిదివేల అయిదొందలు. ఇతనిదీ కనీసం అంతకు తక్కువుండకూడదు.

నాన్నగారు నవ్వారు. 'వాళ్లు అట్టే ఉన్నవాళ్లు కారు. వాళ్లది మనలా దర్జా అయిన సంసారమూ కాదు. వాళ్లకు స్వంత ఇల్లు లేదు. సెంటు భూమి లేదు. రెక్కలే ఆధారం. రెండేసివేల కట్నమిచ్చి—ఇద్దరి ఆడపిల్లల పెళ్లిళ్లూ చేసేసేట్ట—హఠాత్తుగా నాన్నగారు స్వరం తగ్గించి—ఆయన అప్పగారి ప్రవర్తన అట్టే మంచిది కాదని చెప్పుకుంటారు. అందువల్లకూడా ఎవరూ వాళ్లింటికి సంబంధానికి వెళ్లడం లేదు. అయితే నేను కుర్రవాణ్ణి గురించి విచారించాను. అతగాడు చాలా బుద్ధి

(40వ పేజీ చూడండి)

డుంబు చెప్పిన కథ - కథ అడ్డం తిరిగింది - బుజ్జాయి



(అయిపోయింది)

సినిమా

అసాధ్యుడు కృష్ణ!

✱ అని హీరో కృష్ణను సంబోధించడంలో మీకు అభ్యంతరం వుండదనుకుంటా. అతగాడ్ని యిలా ఎందుకు చెప్పతున్నానో తెలుసా?

కృష్ణకు తగిలినన్ని గట్టిదెబ్బలు, మరెవ్వరికీ తగిలియుండవు. ఆయనకు నటన ఏం తెలుసు? అన్న మహానుభావు లనేకులు యిప్పుడాయన యిచ్చే తేదీలకోసం వెంటబడుతున్నారు.

స్వయంకృషి, ఆత్మవిశ్వాసం, ప్రజలపై నమ్మకం కృష్ణ నేటి వున్నతస్థానానికి దారి చూపాయి. కృష్ణరెండు అసాధారణ ౹యాలను సాధించాడు. నటుడిగా మరియు ్మాతగా నిలబడ్డాడు.

దేవుడు చేసిన మనుషులు!

'పండంటి కాపురం' చిత్రనిర్మాత, కృష్ణ తమ్ముడు, అయిన జి. హనుమంతరావు నెలకొలిపిన కొత్తసంస్థ యిది. కథను ఆయనే వ్రాశారు. మాటలను మోదుకూరి జాన్సన్ సమకూర్చారు. చిత్రం పేరు 'దేవుడు చేసిన మనుషులు' హీరో కృష్ణ సమర్పించు ఈ చిత్రం పూర్తి రంగుల్లో నిర్మించబడుతుంది.

జనవరి 17 న రికార్డింగ్ !

'దేవుడు చేసిన మనుషులు' చిత్రంయొక్క మొదటిపాట రికార్డింగు జనవరి 17 న విజయాగార్డెన్ థియేటర్లో జరిగింది. విప్లవకవి శ్రీశ్రీ వ్రాసిన పాటకు, సంగీత సారధి రమేష్‌నాయుడు స్వరకల్పన చేశారు. పాట యొక్క పల్లవినిమాత్రం వ్రాస్తున్నాను.

'దేవుడు చేసిన మనుషుల్లారా,
మనుషులు చేసిన దేవుళ్లారా,
వినండి మనుషుల గోల
కనండి దేవుడి లీల'అన్న ఈ పాటను

మృదు మధురంగా పాడారు. ఈ పాటను కథానాయకుడు ఎన్టీరామారావుపై చిత్రీకరిస్తాము' అన్నారు నిర్మాత హనుమంతరావు.

పెద్ద పెద్ద తారలు !

'దేవుడుచేసిన మనుషులు' చిత్రంలో వెండితెర మహామహులందరూ పాల్గొనడం ఒక విశేషం. నందమూరి తారకరామారావు, కృష్ణ, అన్న దమ్ములుగా నటించే ఈ కథలో జగ్గయ్య, ఎస్వీరంగారావు, నాగభూషణం, సత్యనారాయణ, జము[illegible], విజయనిర్మల, విజయలలిత, ఎస్వరలక్ష్మి ముఖ్య పాత్రలను పోషిస్తారు.

ఈ చిత్రానికి కోటగిరి గోపాలరావు కూర్పును, తోట—రామలింగం కళను, వి. ఎస్.ఆర్. స్వామి ఛాయను నిర్వహిస్తున్నారు. ఎన్నో మంచి చిత్రాలను సృష్టించిన వి. రామచంద్రరావు ఈ చిత్రానికి దర్శకుడు. తారకరామ విడుదల.

వాణిశ్రీ పునర్జన్మం!

మళయాలంలో ఢంకా మ్రోగించిన 'పునర్జన్మం' తెలుగులో నిర్మితమవుతుంది అన్న వార్తను మీకు అందచేసియున్నాను. వి. ఎస్. బోసు దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రానికి ముళ్ళపూడి రచన చెయ్యడానికి అంగీకరించారు.

నాయకీ, నాయకులుగా వాణిశ్రీ, కృష్ణ నటిస్తారు. మార్చి నుండి షూటింగు వుంటుంది అన్నాడు కొత్త దర్శకుడు బోసు.

స్నేహబంధం ప్రారంభం!

శ్రీవాణీ కంబైన్స్ నిర్మిస్తున్న చిత్రం యిది. ఈ సంస్థను 'హంతకులు—దేవాంతకులు' చిత్ర నిర్మాతలలో ఒకరైన ఎస్. వి. సుబ్బరాజు సాపించారు. కథను కూడా ఆయనే వ్రాశారు.



'ప్రేమపక్షులు'లో ప్రకాశ్, చంద్రకళ

'చిన్ననాట నుండి అంటే పదవ ఏట నుండి పిట్టకథలు, బుజ్జికథలు వ్రాసే అలవాటు నాకు వుంది. పెరిగి పెద్దయ్యాక, నవలా రచన కూడా ప్రారంభమయింది. ఆనాటి అనుభవం నేటి నా కథ కథనానికి వుపయోగపడింది,' అన్నారు నిర్మాత ఎన్. వి. సుబ్బరాజు.

ఆత్రేయ పాటలు

'స్నేహబంబం' చిత్రానికిగాను ఆచార్య ఆత్రేయ యిప్పటికి నాలుగు పాటలను వ్రాసి యిచ్చారు. అవన్నీ జెమినీ కోటేశ్వ్రరావుచే జనవరి 17నుండి 19వరకు రికార్డింగు చెయ్యబడ్డాయి. ఈ చిత్రానికి సత్యం సంగీత సారధి. వ్రాసిన నాలిగింటిలో ఒక పాట భలేభలేగా వుంది. పదేపదే పాడుకునే విధంగా అమరింది. అంత చక్కటిపాటలో కొంతయినా మీకు తెలుపకపోతే ఎలా?

'స్నేహబంధము
ఎంత మధురము
చెరగనిది కరగనిది
జీవితాంతము', అనే యీపాటను సుశీల, బాలసుబ్రమణ్యం, రామకృష్ణ పోటాపోటీగా పాడారు.

ఫిబ్రవరి షూటింగు:

'స్నేహబంధం' షూటింగు ఫిబ్రవరి 17న వీనస్ స్టుడియోలో ప్రారంభం అవుతుంది, అన్నారు నిర్మాత సుబ్బరాజు.

కృష్ణ-జమున:

పై చిత్రానికి దాసరి నారాయణరావు మాటలను, రామచౌదరి ఛాయను నిర్వహిస్తున్నారు. నాయకీ, నాయకులుగా జమున, కృష్ణ నటిస్తున్నారు. ప్రధాన పాత్రలను గుమ్మడి, కృష్ణంరాజు, సత్యనారాయణ, రాజబాబు, అల్లురామలింగయ్య, లీలారాణి, రమాప్రభ పోషిస్తారు. బి. అచ్యుత రామరాజు సమర్పించే యీ చిత్రానికి అన్నపూర్ణా పంపిణీదారులు. దర్శకుడు మీ అభిమాన పాత్రుడయిన పి. చంద్రశేఖరరెడ్డియే.

అక్కినేని పాత్రలో రాజేష్‌ఖన్నా

'ప్రేమనగర్' చిత్రం తెలుగులో ఎంత విజయం సాధించిందో, తమిళంలో కూడా అలాగే చేసింది. ఇప్పుడు హిందీలో కూడా నిర్మించబడుతుంది.

విజయా—సురేష్ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించే 'ప్రేమనగర్' చిత్రంలో అక్కినేని పాత్రను రాజేష్‌ఖన్నా పోషిస్తారు. తమిళంలో శివాజీ ధరించారు.

కథానాయిక లతగా 'డ్రీమ్‌గర్ల్' హేమమాలిని అంగీకరించింది. ఈ చిత్రానికి ఇందర్‌రాజ్ ఆనంద్ రచన్ను, ఎస్. డి. బర్మన్ సంగీతాన్ని సమకూర్చగలరని, నిర్మాత రామానాయుడు చెప్పారు.

ప్రముఖ నిర్మాత, వాహిని స్టుడియో అధినేత, ఫిలింఛేంబరు అధ్యకులు అయిన బి. నాగిరెడ్డి సమర్పించు యీ చిత్రానికి తెలుగు, తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించిన కె. ఎస్. ప్రకాశరావు దర్శకులు అని వేరే వ్రాయాలా?

ఎం. ఎస్. రెడ్డి చిత్రానికి కె. ఎస్. పి. ఆర్!

ఉపకారం చేసిచేసి వుత్తముడు అనిపించుకున్న కౌముదీ ఆర్ట్ పిక్చర్స్ అధినేత ఎం. ఎస్. రెడ్డికి 'ఊరికి వుపకారి' చిత్రం కొంత వుపయోగం చేసిపెట్టింది అని చెప్పవచ్చు.

ఆంధ్రదేశంలో ఈ చిత్రం మరింతగా ప్రదర్శింపబడియుండేది, అక్కడ వుద్రిక్త వాతావరణం లేకపోతే. అయినా, 'ఊరికి వుపకారి' మంచి బిజినెస్ చేసింది.

తాము తీయబోయే తదుపరి చిత్రానికి,



'మల్లమ్మ కథ'లో విజయలలిత;

బాక్సాఫీస్ దర్శకుడు కె.ఎస్. ప్రకాశరావును పెట్టడం, రెడ్డిగారి విజ్ఞతకు నిదర్శనం.

ఎందరో ప్రయత్నంచేసి, విఫలులైన ఒక మంచికథ ఎం. ఎస్. రెడ్డికి దొరికింది. ఈ కథ (ఒక భాషలో) సరికొత్త రికార్డును వసూళ్లలో చూపెడుతూవుంది. అదే కథను యిప్పుడు తెలుగులో నిర్మిస్తారు, రెడ్డిగారు. నాయకీ, నాయకులు ఎవరు? సాంకేతికవర్గం ఎవరు? అన్న సంగతులను వచ్చేవారం వార్తల్లో పాఠకులు ఎదురు చూడవచ్చు.

తమిళంలో డిమాండు!

'ఊరికి వుపకారి'చిత్రానికి తమిళయోగం పట్టేట్టువుంది. చాలా మంది కొనాలని ముందుకు వస్తున్నారు. ఇకపై ఎం. ఎస్. రెడ్డికి విజయం తప్ప మరొకటి ఉండదు.

విఠలాచార్యకి వీటూరి కథ

కష్టపడి, మెట్టుమెట్టు పైకి వచ్చిన వ్యక్తుల్లో విఠలాచార్య ఒకరు. జానపద చిత్ర నిర్మాణంలో విఠలాచార్య అద్వితీయుడు అన్నది జగమెరిగిన సత్యం.

ఆయన వల్ల ఎందరో నిర్మాతలు ధనార్జన చేసి యున్నారు. 'జానపద బ్రహ్మ' అన్న పట్టం, ఆయనకి ప్రజలు యిచ్చారంటే, ఎంత మేధావి అయివుండాలి.

కాలచక్ర భ్రమణంలో ఆయన కొంత నష్టం, కష్టం అనుభవించవలసి వచ్చింది. 'లాభం వచ్చినప్పుడు ఎగిరెగిరి పడలేదు; నష్టపడినప్పుడు దిగాలు పడలేదు; అదే ఆయనలోని గొప్పతనం.'

ఇప్పుడు విఠలాచార్య ఆఫీసులో, వీటూరి ఒక జానపద కథకు రూపం యిస్తున్నారు.

ఎన్టీరామారావు!

తను నిర్మించబోయే జానపద కథలోని నాయకుడి పాత్రను పోషించడానికి ఎన్టీ రామారావు అంగీకరించారు. ఫిబ్రవరిలో షూటింగు ప్రారంభమయ్యే యీ చిత్రానికి ఆయనే దర్శకుడు.

అందరూ కోరుకునేది...

పరిశ్రమలో అందరూ కోరుకునేది ఒక్కటే. అదేమిటంటే? 'విఠలాచార్య చిత్రం విజయం పొందాలి; ఆయన మళ్లీ విజృంభించి చాలా మందికి సహాయపడాలి.'

సావిత్రి ఆర్ట్ పిక్చర్స్!

ప్రముఖనటి సావిత్రి నెలకొలిపిన సంస్థ యిది. ఈ సంస్థలో ముగ్గురు భాగస్వాములున్నారు. ఒకరు సావిత్రి; రెండవవారు వెంకటరత్నం; మరొకరు పి. సుబ్రమణ్యం.

వీరు తలపెట్టిన చిత్రం కుటుంబ కథాంశం గొన్నదని, దర్శకత్వం నెరపుతున్న బి. వి. ప్రసాద్ చెప్పారు. కథను టి. వి. బాబు రచించారు.

'అన్యాయం తాత్కాలిక విజయాన్ని సాధించినా, న్యాయం ముందు, అది ఎప్పటికయినా బందీగాక తప్పదు' అన్నదే యీ చిత్రకథ, అన్నారు మాటలకర్త మోదుకూరి జాన్సన్.

లాయరుగా సావిత్రి!

బాబూ మూవీస్‌వారి 'మంచి మనసులు' చిత్రంలోని సావిత్రి పాత్ర పోషణ యిప్పటికీ మన కళ్లముందు మెదలుతూనే వుంది. అలాటి ప్లీడరు పాత్రను యీ చిత్రంలో సావిత్రి పోషిస్తూంది. ఈ చిత్రానికి కోదండపాణి సంగీత సారధి అయితే, సుకదేవ్ ఛాయాగ్రహణానికి, అంకిరెడ్డి కూర్పుకు, కళాకార్ కళకు, ప్రొడక్షన్ వ్యవహారాలకు పార్థసారధి కర్తృత్వం వహిస్తున్నారు. బి. వి. కి కో—డైరెక్టరుగా ఇ. మోహన్‌దాస్ పని చేస్తారు.

జనవరి 25న షూటింగు!

తెలుగు, తమిళ భాషల్లో నిర్మితమయ్యే యీ చిత్రం షూటింగు జనవరి 25న ప్రసాద్‌లో ప్రారంభమైంది.

కుమారుని ద్విపాత్రాభినయం

ఈ చిత్రంలో సావిత్రి కుమారుడు చిరంజీవి సతీష్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.

ఈ పసివాడు లోగడ ఉషశ్రీవారి 'విచిత్రదాంపత్యం'లో సావిత్రి కుమారుడి వేషం ధరించి యున్నాడు.

రేలంగి-నాగేష్!

హాస్యనటులకు అంతస్తును పెంచిన యిద్దరు పెద్ద (హాస్య)నటులు అనగా రేలంగి, నాగేష్ ఈ చిత్రంలో నటిస్తున్నారు. ముఖ్యపాత్రలను సావిత్రి, విజయనిర్మల, ఛాయాదేవి, మీనాకుమారి, కృష్ణంరాజు, ప్రభాకరరెడ్డి, రాజనాల, అల్లు రామలింగయ్య, అర్జా జనార్దనరావు, గోకిన రామారావు, ఆనందమోహన్ ధరిస్తున్నారు



'శ్రీవారు-మావారు'లో వాణిశ్రీ, కృష్ణ

తమిళంలో రవిచంద్రన్

జనవరి 17 న సావిత్రి తెలుగు, తమిళ పాత్రికేయులకి హబిబుల్లారోడ్డులోని వారి స్వంతభవంతిలో అల్పాహారవిందు యిచ్చారు.

జనవరి 15 న ఒకపాట తెలుగులో, మరొకటి తమిళంలో రికార్డు చెయ్యబడ్డాయి అని సంగీతసారధి కోదండపాణి చెప్పారు.

తమిళ చిత్రంలో రవిచంద్రన్ హీరో పాత్రను పోషిస్తున్నట్టు, సుందరరాజన్ ముఖ్యభూమికను ధరిస్తున్నట్టు తెలిసింది.

మోహన్ బ్రదర్స్ చిత్రంలో సావిత్రి!

పత్రికా రచయిత జి. వి. జి. కృష్ణ వ్రాసిన 'లక్ష్మి—సరస్వతి' కధను స్టిల్స్ సోదరులైన మోహన్‌జీ— జగన్‌జీ తెలుగులో నిర్మించదలిచారు అన్నవార్త మీకు తెలియనిది కాదు.

కన్నడంలో సరోజాదేవి ద్విపాత్రాభినయం చేసింది. రవి డైరెక్షన్‌లో ఈ చిత్రం తయారైంది ఆయనే తెలుగు ప్రతిని కూడా డైరెక్ట్ చేస్తారు. తెలుగులో జమున ద్విపాత్రాభినయం చేస్తోంది. ఈ చిత్రంలో సావిత్రి ఒక ముఖ్యభూమికను ధరిస్తుంది, అన్నవార్త నిర్మాతలద్వారా తెలిసింది.

ఫిబ్రవరిలో ప్రారంభం !

షూటింగు ఫిబ్రవరిలో ప్రారంభం అవుతుందట. ఈ చిత్రానికి ఆదివిష్ణు— దాసరి నారాయణరావు మాటలను వ్రాయ, విజయభాస్కర్ సంగీతాన్ని సమకూర్చ, ప్రకాష్ ఛాయను చేపడతారు అన్నవార్తను కూడా నిర్మాతలే నుడివారు.

ముఖ్యపాత్రలను కృష్ణంరాజు, సత్యనారాయణ, ఎస్వీరంగారావు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, జి. వరలక్ష్మి పోషిస్తున్నారు.

గిరిజ ప్రవేశం !

ఈ చిత్రంలో గిరిజ పునర్దర్శనం యివ్వబోతూవుంది. ఒక మంచి నటిని గుర్తించి, మళ్లీ ఆమెకు అవకాశం యిచ్చిన మోహన్ సోదరులు అభినందనీయులు.

రచయిత రాజయోగం

'మానవుడు—దానవుడు' విడుదలయినప్పుడే, ఆ చిత్రానికి సంభాషణలను సమకూర్చిన రచయితకి రాజయోగం వుంది అని నేను పేర్కొన్నాను. ఇప్పుడు ఎస్. వి. ఎస్. ఫిలింస్‌వారి 'డబ్బుకు లోకం దాసోహం' చిత్రం ఆ రచయిత అంతస్తును పెంచి, ఎక్కడికో తీసికెళ్లింది. అతడే మోదుకూరి జాన్సన్. బుద్ధిబలం, కలం బలం వున్న అభ్యుదయ రచయితగా ఆయన్ను పేర్కొనాలి. ఇప్పుడాయన పని భలే జోరుగా వుంది. శూరుడై పోయాడు. అరడజను చిత్రాలకు రచయిత అయ్యాడు.

జాన్సన్ చిత్రాలు !

మోదుకూరి జాన్సన్ ప్రస్తుతం వ్రాస్తున్న చిత్రాలు : పద్మాలయా కంబైన్స్, ఉషశ్రీ, రవీంద్రా ఆర్ట్‌పిక్చర్స్, సావిత్రి ఆర్ట్‌పిక్చర్స్, త్రివేణీ ప్రొడక్షన్స్, చిత్రాంజలి పిక్చర్స్. ఇవిగాక మరొక మూడు ఆఫర్లు వున్నాయి.


వస్తున్న మంచి పేరుకు తగ్గట్టు, మోదుకూరి తను చేపట్టే కధల్లో కొత్తదనాన్ని చూపెట్టి, ఎక్కువ కాలం మంచి రచయితగా వుండేందుకు ప్రయత్నించడం తన కర్తవ్యంగా భావించాలి.

తాత—మనవడు కధానాయకుడెవరు?

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించిన సందేశమిళితమైన చక్కటి కుటుంబ చిత్రమే 'తాతా—మనవడు'. ఈ కధను దాసరి నారాయణరావు వ్రాసి, ఆయనే సినిమా అనుకరణ తయారుచేసి, మాటలను కూడా రచించి, దర్శకత్వాన్ని కూడా నిర్వహించారు. ఈ చిత్రాన్ని కె. రాఘవ నిర్మించారు.

'తాతా—మనవడు చిత్రానికి కధానాయకుడు ఎవరో, నటించిన నటులకే తెలియడంలేదు. కారణం—అన్ని వేషాలు అలాటివి. వాటిని చేసిన వాళ్లు ఆ పాత్రల్లో లీనమై నటించడం వల్ల, అందరూ కధానాయకులే అన్న భావం వుత్పన్నం అవుతుంది. ఈ చిత్రంలో విలన్ లేదు; అనవసరమైన స్టంటు దృశ్యాలు లేవు; అసభ్యత అనిపించే దృశ్యాలు లేవు.

జన్మ యిచ్చిన తల్లిని, తండ్రిని లెక్క చెయ్యని ఒక కుమారుడికి, అతడికి జన్మిం



'నిజరూపాలు'లో ప్రభాకరరెడ్డి, భవాని.

చిన కొడుకు ఎలా గుణపాఠం నేర్పాడు అన్నదే యీ కథ.

ఈ చిత్రానికి రమేష్‌నాయుడు, దాసరి నారాయణరావు ఎంత కృషి సలిపారో, సినిమా చూసినప్పుడు మీకే తెలుస్తుంది. ముఖ్య పాత్రధారులందరు (రంగారావు — గుమ్మడి— సత్యనారాయణ—రాజబాబు—అల్లు రామలింగయ్య— అంజలీదేవి— విజయనిర్మల) ఆరి తేరినవాళ్లు అవడంచేత, ప్రతి పాత్ర పాకాన పడింది. ఫలితం బాగా వచ్చింది. తారకరామా పంపిణీకి మరొక మంచి చిత్రం లభించింది.

ప్రేమలూ—పెళ్ళిళ్లు

సురేష్ రామానాయుడు పర్యవేక్షణలో అనంతలక్ష్మి భాస్కరరావు నిర్మించబోయే చిత్రం యిది. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత. వి. మధుసూదనరావు దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రంలో హీరోగా నటించడానికి నాగేశ్వరరావు అంగీకరించారు.

శ్రీ బాలాజీ చిత్ర!

ఎడిటరు కృష్ణ నిర్మిస్తున్న రంగుల చిత్రం షూటింగు త్వరితగతిని తయారవుతూ వుంది. 'కథానాయకుడి పాత్రను ఒక పట్టు పడుతున్నాను. తాసిల్దారుగారి అమ్మాయి, మానవుడు—దానవుడు చిత్రాల్లో వచ్చిన పేరును మరింత పెంచుకునే విధంగా పాత్రపోషణ సలుపుతున్నాను,' అన్నారు అందాల నటుడు శోభన్‌బాబు. ఈ చిత్రానికి బొల్లిముంత సంభాషణలను, మహదేవన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

ముఖ్యపాత్రలను 'షావుకారు' జానకి, వాణిశ్రీ, జగ్గయ్య, గుమ్మడి, సత్యనారాయణ, పద్మనాభం పోషిస్తున్నారు. కూర్పులో నేర్పు సంపాదించిన కృష్ణ దర్శకుడిగా గట్టివాడు అనిపించుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. రషస్ చూసినవారు చిత్రం జనరంజకంగా వచ్చినట్టు చెపుతున్నారు. లక్ష్మి విడుదల.

ప్రకాష్! నువ్వే కావాలి!

అంది, అందాలబాల చంద్రకళ. 'నువ్వు ఎప్పుడూ నాతోనే వుండాలి; నేను నిన్ను

సినిమా

చూస్తూ మురిసిపోవాలి. నువ్వులేని జీవితం దుర్భరం. నీ సాంగత్యం నాకు స్వర్గతుల్యం' అంది చంద్రకళ.

అందమైన ఆడపిల్ల అలా అర్థించినప్పుడు, మగవాడు ఎలా కాదనగలడు?

'నీ సన్నిధి నా పెన్నిధి
నీ అందమే నా సొంతము' అంటూ ప్రకాష్ వాడిలో వాలింది, చంద్రకళ. ఆమె అందాన్ని, అనురాగాన్ని తనివితీర ఆస్వాదించాడు ప్రకాష్. చాలు, 'కట్' అన్నారు దర్శకుడు చిన్నపరెడ్డి. అంటే ఈ దృశ్యం 'ప్రేమపక్షులు' లోనిదని మీకు తెలిసే ఉంటుంది.

సినిమా నటిగా జయకుమారి

'ప్రేమపక్షులు' చిత్రంలో యిద్దరు నాయికలున్నారు. చంద్రకళ, విజయలలిత ఆ పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సినిమానటి వేషాన్ని జయకుమారి ధరిస్తూంది. కథను ఉషశ్రీ వ్రాయ, మాటలను జాన్సన్ సమకూర్చ, చిన్నపరెడ్డి దర్శకత్వం నెరప, అనిల్‌ప్రభాస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

మద్రాసులో 'ప్రగతి విజ్ఞాన సమితి'

దేశాభ్యుదయాన్ని కోరుతూ అభ్యుదయ భావాలు గల వారందరు కల్సి 'ప్రగతి విజ్ఞాన సమితి' అనే పేరుతో ఒక సంస్థను స్థాపించారు. ఈ సమితి భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుటకూ, సభ్యులను చేర్పించుటకు తాత్కాలికంగా ఒక కమిటీని ఏర్పాటు చేసారు.

అధ్యక్షులు : కె. ప్రత్యగాత్మ. కార్యదర్శి : 'రైతుకుటుంబం' చిత్ర నిర్మాత పి. వి. సుబ్బారావు.

కార్యవర్గ సభ్యులు : జి. రామినీడు, ఏ. పూర్ణచంద్రరావు (పాపం పసివాడు), వల్లం నరసింహారావు, ఏ. బి. సాంబశివరావు.

ఈ సమితి ఆశలు, ఆశయాలు క్రింద పొందుపరుస్తున్నాను.

(1) మద్రాసులోగల వివిధకళాకారులు, ప్రగతిశీలమైన వివిధ వైజ్ఞానిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజానీకాన్ని వుత్తేజపరచవలసిందిగా ఈ సమితి విన్నవించుకొంటోంది.

(2) ఇందిరాగాంధి పంచసూత్రప్రణాళికను, ముల్కీనిబంధనల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న దారుణ హత్యాకాండను ఈ సమితి తీవ్రంగా ఖండిస్తోంది.

(3) ముల్కీని రద్దు చేసి, ఇరుప్రాంతాలవారికి ఆమోదయోగ్యమైన రాజకీయ పరిష్కారాన్ని జరపాలని, ఈ వుద్యమంలో పాల్గొని జైలుకెళ్లినవారిని విడుదల చెయ్యాలని, అమాయకుల ప్రాణాల బలిగొన్న సి. ఆర్. పి.ని, మిలిటరీని వెంటనే ఆంధ్రప్రదేశ్‌నుండి ఉపసంహరించాలని ఈ సమితి హెచ్చరిస్తోంది.

(4) వీరవియత్నాం ప్రజలపై అమెరికన్ ఫాసిస్టు పాలకులు జరుపుతున్న అమానుష బాంబుదాడులను విరమించాలని ఈ సమితి హెచ్చరిస్తోంది.

ప్రజా నాట్యమండలి సభ్యుడు, నటుడూ, ప్రముఖ సినీకళాకారుడు 'పెరుమాళ్లు' మృతికి, ముల్కీ వుద్యమంలో తమ ప్రాణాలను పోగొట్టుకున్న వీరపురుషులకు తమ సంతాపాన్ని తెలియచేస్తోంది ఈ 'ప్రగతి విజ్ఞాన సమితి.'

సినిమా చూస్తూ కన్నీరు కార్చాను

అంది, ఊర్వశి శారద. ఏ సినిమా అండీ? అని నేను ప్రశ్నించాను.

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజెస్ నిర్మిస్తున్న 'శారద' చిత్రంయొక్క రషస్ చూశాను. శారద పడే కష్టాలను, నష్టాలను చూసినప్పుడు నా కళ్లు చెమ్మగిల్లాయి. నాకు తెలియకుండా మనస్సులోనుండి దుఃఖం పొంగి, కన్నీళ్ల రూపంలో బయల్వెడలింది, అంది ఆ పాత్రను పోషించే శారద.

శారద అనుభూతి

'మీ నటన్నుగూర్చి మీరే చెప్పుకుంటున్నారా?' అన్నాను తమాషాగా. 'ఎవరు చేసినా, అంతే జరుగుతుంది. నేను ఒక స్త్రీగా సినిమాను వీక్షించాను. ఆవిడ

అనుభవించే కష్టాలు, నష్టాలకు కన్నీరు కార్చని స్త్రీ వుండదు అని నేను నమ్ముతున్నాను', అని ఆ పాత్ర కలకాలం తన గుండెల్లో నిలిచిపోయే పాత్రగా వుంటుంది అని చెప్పి, దర్శకుడు విశ్వనాథ్‌గారి ప్రతిభను మెచ్చుకుంది.

'శారదను' నిర్మిస్తున్నది పి. రాఘవరావు; పంపిణీ చెయ్యబోయేది జోతీ నారాయణరావు; ముఖ్యపాత్రలను పోషిస్తున్నది శోభన్, జయంతి, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు; సంగీతాన్ని చక్రవర్తి, సంభాషణలను బొల్లిముంత, కూర్పును అంకిరెడ్డి, ఛాయను జి. కె. రాము నిర్వహిస్తున్నారు.

దేవదాసిగా విజయలలిత

పుట్టడం దేవదాసిగా పుట్టినా, ఆ కుల వృత్తిని చేపట్టి, జీవితాన్ని నెట్టడం సుతరామూ ఇష్టంలేదు నాట్యకత్తె సరసకు. కాని తల్లి కనకానికి, కనక పురుషుడెవరికైనా కట్టబెట్టాలని పేరాశ. ఇక మేనల్లుడు లింగం సరేసరి. అత్తదగ్గర అత్తమాట. మరదలిదగ్గర మరదలిమాట. తన మూగ బాధను ఆ భగవానుడివద్దనే మొరపెటుకుంది సరస.

ఒకనాడు కాలికి గజ్జె కట్టి, పాట పాడుతూ మైమరచి నాట్యం చేస్తుంటుంది సరస దైవసాన్నిధ్యంలో.

'సరిసరి ఈవేళ— ఈ బిగువేల
గడసరి నాసామి రావేల!' అంటూ

తన బాధను వినే నాధుడెవరైనా వున్నారా అని పరవశించి పాడుతుంది. సరిగ్గా అదే సమయానికి సంగీత ప్రియుడు వేమారెడ్డి ఆలయ ప్రాంగణంలో అడుగిడి శృతికలిపి పాడ సాగాడు. అతనిపాట కనుగుణంగా పాదాల కదిలించి నాట్యాభినయం చేసింది సరస. తన ఎదలో చోటివ్వమని అతని పద చెంత వాలిపోయింది. కనకానికిది నచ్చలేదు. వేమారెడ్డి చిన్నవాడు, వున్నవాడు అయినా తండ్రిచాటు బిడ్డ అని నిరాశ చెందింది. 'ముందు సరసను తన సరసన చేర్చుకోనీ' అని లింగం సముదాయింపు మాటతో 'సరే' అని ఒప్పుకుంది.

'మల్లమ్మకథ'లోని ఈ సన్నివేశంలో సరసగా విజయలలిత, వేమారెడ్డిగా రామకృష్ణ, కనకంగా రమాదేవి; లింగంగా రాజబాబు నటించారు.

వేటూరి రచించిన ఈ పాటకు కోదండపాణి సంగీతాన్ని సమకూర్చారు. యన్. వి. భుజంగరావు సమర్పించు ఈ చిత్రంలో కృష్ణ, శారద, గుమ్మడి, నాగయ్య, ప్రభాకరరెడ్డి, రాజనాల, హేమలత, రాధాకుమారి, బాలయ్య, లీలారాణి, పద్మనాభం, బేబీ శ్రీదేవి ముఖ్యపాత్రధారులు.

కూర్పును, దర్శకత్వాన్ని ఎం. సంజీవి నిర్వహిస్తున్న ఈ చిత్రానికి రచన్ను వేటూరి, కళను కుదరవల్లి, కోడైరక్షన్ను కె. వి. రావు, నిర్మాణ నిర్వహణలను డి. కోటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. లక్ష్మీ ఫిలింస్ విడుదల చేసే ఈ చిత్రానికి బి. వెంచురామయ్య నిర్మాత.

—శ్రీనివాస్



'తాతా—మనవడు'లో విజయనిర్మల, రాజబాబు.

మంతుడు. అదేగదా మనక్కావలసింది...' అన్నారు.

కట్నం తక్కువ అడిగాలనిపిస్తే—ఇన్ని రకాల ఆలోచనలూ, ఆరాలూ వస్తాయన్న మాట—అనుకున్నాను. ఎందుకో ఆ ఫోటో చూసేక—హేమ ఆ కుర్రాడితో సుఖపడుతుందని నాకు అనిపించింది.

'నాకు బాగానే ఉన్నట్లు తోస్తోంది—మీకు నచ్చితే అన్నీ సెటిల్ చేసేయండి—' అన్నాను.

'అదికాదు—కట్నం ఆరువేలయితే—పెళ్లి ఖర్చు మరో అయిదారువేలు ఈజీగా అవుతుంది—' అన్నారు నాన్నగారు.

నాగుండె గుభేలుమంది.

నాపెళ్లి కట్నంలో అన్నిఖర్చులూ పోగా సుమారు ఆరువేలు మిగల్చగలిగాం. దాన్నిలాగే బ్యాంకులో నాపేర జమకట్టారు. ఇప్పుడు హేమకోసం అది ఖర్చుచేసేయాలి. అంతసొమ్మూ—ఆరువేలూ — కాక—మరో ఆరువేలు.

నాన్నగారిదగ్గర ఇప్పుడు రెండువేలున్నట్లుంది. ఇంకా నాలుగువేలు...అమ్మ బాబోయి—ఇప్పటికిది ఒకపెళ్లి—ఆతర్వాత...

అసలు ఏఖర్చులూ లేకుండా, కట్నం ప్రసక్తిలేకుండా పెళ్లిళ్లు జరిగిపోతే—కాకుల్నికొట్టి గెద్దలకు వేసే ఈ పద్ధతి ఉండదుగదా అని ఒక్కక్షణంపాటు అనిపించింది. కానీ ఇది విషవలయం — పిల్లి మెడలో గంటకట్టేదెవరు?

ఆలోచించదల్చుకోలేదు నేను. 'మీ ఇష్టం. మీరెలాగో అలా డబ్బు తీసుకొస్తే—తీర్చడం విషయంలో నా పూర్తి సహకారం ఉంటుంది. మీమాట ఎప్పుడు కాదన్నాను?' అన్నాను.

నాన్నగారు తృప్తిగా శ్వాసపీల్చారు.

ఆ తర్వాత మరో సంవత్సరానికి హేమ పెళ్లి ఆ బీటెక్ యువకుడితో జరిగింది. మాకు తగిన దర్జాలో మేము పెళ్లిచేసి కట్నంకాక మరో అయిదువేలు ఖర్చు పెట్టారు. మాక్షేమంకోరే కొంతమంది పేదబంధువులు—ఇదే, పెళ్లిని రెండువేల ఖర్చులో జరిపించేయ వచ్చునని అంటే వారిపేద భావాలకూ, ఊహలకూ మేము గర్వంగా నవ్వు కున్నాం.

ఆ పెళ్లికి అమెరికానుంచి నాబావమరిది వచ్చాడు. పెళ్లి హడావుడిలో నేన

రక్తదానం

(30వ పేజీ తరువాయి)

తన్ని సరిగ్గా గమనించే అవకాశం లేకపోయింది. పెళ్లయ్యేకనే ... అతగాడితో మాట్లాడే అవకాశం లభించింది. ఫారిన్‌లో అతగాడి చదువైపోయిందట. ఎక్కడైనా ఉద్యోగం దొరికేలోపులో — గవర్నమెంట్ లాబొరేటరీలో పూల్ఆఫీసర్ అయ్యే అవకాశముందట.

అతను మాట్లాడుతూంటే అతన్నెక్కడో చూసినట్లనిపించింది. అనిపించడంలోనూ చాలా గట్టిగా అనిపించింది. చాలాసేపు మథనపడి ఆమాట చివరికి అనేశాను—'మిమ్మల్నెక్కడో చూసినట్లు నాకు అనిపిస్తోంది—'

అతను నవ్వాడు 'మీ నమ్మకం నిజమే. నేను మీ చెల్లెలికి మొదటిసారి రక్తదానం చేసినపుడు చూశారు—'

అవునవును. అరే అరే అతనే! నా చెల్లికి రక్తదానం చేసిన అపరిచిత యువకుడు—మా అమ్మ దృష్టిలో దేవదూత — నాకిప్పుడు బావగారు, నా భార్యకు స్వయానా అన్నగారు. కానీ...కానీ...'నా చెల్లెలికి మొదటిసారి రక్తదానం చేసినప్పుడు — అంటున్నారు. అంటే?'

'రెండోసారి కూడా మీ చెల్లికి రక్తదానం చేశాను. అప్పుడు మీరు నన్ను చూడలేదు.'

'అటువంటి అవసరం మళ్లీ నాచెల్లికి వచ్చిన గుర్తులేదే నాకు— ' అన్నాను అనుమానంగా.



అతను అదోరకంగా నవ్వాడు. ఒకే రకం పరిస్థితుల్లో—రెండుసార్లు మీ చెల్లికి నేను రక్తదానం చేశాను. ఒకసారి నేను చేసిన రక్తదానం ఆమెను బ్రతికించింది. అప్పుడు మీరు వ్యాధిగ్రస్తులు కాబట్టి మీ రక్తం మీ చెల్లికి పనికిరాలేదు. రెండోసారి—స్త్రీకి వివాహంతోనే కదా అసలు జీవితం ప్రారంభమయేది. ఆజీవితంలో ఆమె అడుగు పెట్టడానికి కట్నంకావాలి. ఈసారి మీరింకా వ్యాధిగ్రస్తులుగా ఉన్నారు. డబ్బు అనేరక్తం బొత్తిగా మీ దగ్గరలేదు. ఆ రక్తాన్ని నేను దానంచేసి ఈనాటి మీ చెల్లెలి వివాహానికి కారకున్నాయాను.' ఒక్క క్షణం అతను ఆగాడు— 'అమెరికాలో నాకు స్కాలర్‌షిప్ వచ్చినపుడు అయిదువేలు అప్పుచేసి వెళ్లాన్నేను. రెండేళ్లలో అక్కడ నేను సంపాదించినది—ఆ అప్పు తీర్చడానికీ, నా చెల్లెలి పెళ్లికి సరిపోయింది. మళ్లీ నేను నేనుగా మిగిలాను. మీరు తీసుకున్న కట్నం మీ చెల్లెలి పెళ్లికోసమే గదా, మీ చెల్లెలిపెళ్లికి కట్నం అవసరం లేకపోతే మీరు కట్నం తీసుకోరు. అయినా ఇందులో నేనూ నష్టపోయింది లేదు లెండి. మళ్లీ మరో ఆడపిల్ల తండ్రో, అన్నయ్యో రక్తదానం చేసి నా నష్టం పూడుస్తారు. దీనికి అంతం లేదు. ఇది ఇలా కొనసాగి పోవలసిందే. దీనివల్ల అందరూ నష్టపోతారు. ఎవ్వరూ బాగుపడరు. అయినా ఈ పద్ధతి మనం వీడలేము. నిరంతర రక్తదానాలతో ప్రతి కుటుంబమూ క్షీణించడానికే అంగీకరిస్తాము. మన యువకుల్లో వ్యక్తిత్వంలేదు. మీరూ అంతే, నేనూ అంతే—ఏం చేస్తాం?'

అతనిమాటలు నన్నాలోచింప జేశాయి. నిజమే—ఈనాటి యువకులు వ్యాధిగ్రస్తులు. వాళ్లలో నేనూ ఒకడినే. అతి సులభంగా పరిష్కరించగల సమస్యను—చిక్కుముడుల్లో ఇరికించేస్తాం. అసమర్థతకు కారణాలు వెతుక్కుంటాం. మాకు వ్యక్తిత్వం లేదు. ధైర్యంలేదు. అత్యంత సామాన్య జీవులం...

ఈ ఆలోచనలు నాలో వచ్చినా నాకు నా బావగారి మీద కోపం రాలేదు. అతని మాటలు నాకు బాధ కలిగించనూ లేదు. నన్నతడపార్థం చేసుకోలేదు గదా అని ఆనందించాను. ●

ఇప్పుడు
ఎంత చక్కటి నునుపు !
విలియమ్స్
స్టెయిన్‌లెస్ స్టీలు బ్లేడుతో !

మీకుబాధకలిగించి, మీచర్మాన్నికోసి, మీఅహాన్ని దెబ్బతీసే బ్లేడులకు ఇకస్వస్తి చెప్పండి. ఇంతవరకూగడ్డం చేసుకోడం రోజూఒక పెద్దబెడదే.

ఇప్పుడు, క్రొత్తవిలియమ్స్ స్టెయిన్‌లెస్ స్టీలు బ్లేడుతో అలాకాదు. ఇక మీగడ్డం ఎప్పుడూనల్లగా వుండదు. గరుకుదనం, నాట్లు పడటం, బాధకలగటం ఇక జరగవు. అవును, మళ్ళీ అతి చక్కటి నునుపు ! విలియమ్స్ స్టెయిన్‌లెస్ స్టీలు బ్లేడుతో !



Creative Unit-544-Tel.



జరిగిన కథ

రామమూర్తికి ఇద్దరు కొడుకులూ ఒక కూతురూ. భార్య కాంతమ్మ రోగిష్ఠిది. కొడుకులిద్దరిమీదా ఎన్నో ఆశలు పెట్టుకుని — వాళ్ళకి ఏ లోపం జరక్కుండా పెంచి పెద్ద చేశాడు. కాని, కొడుకుల ప్రవర్తన అతను ఆశించినట్లు లేదు. పెద్దకొడుకు ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. దాని ఫలితంగా రామమూర్తి ఉద్యోగమే పోయింది. రెండవ కొడుకు చిట్‌ఫండ్ కంపెనీకి సంబంధించిన డబ్బు పట్టుకు పోయాడు. దానివల్ల రామమూర్తి జైలుకు పోవలసి వచ్చింది. రామమూర్తి దయాదాక్షిణ్యాలతో పెరిగిన రజనీకుమార్ ఆ కుటుంబాన్ని ఆదుకున్నాడు. రజనీకుమార్ సరళని ఒక సన్మానానికి తీసుకు వెళ్ళాడు.

20

ఆమె క్లబ్బులోనికి వెళ్ళగానే క్లబ్బు ప్రెసిడెంటు సోమసుందరం కన్పించాడు.

ఆమె అతనికి నమస్కారం చేసింది.

'ఏమమ్మా! మీ నాన్న రాలేదా?' అని ప్రశ్నించాడు. సోమసుందరం.

'లేదండి! ఎవరో ఫ్రెండు వస్తున్నారని ఏయిర్‌పోర్టుకు వెళ్ళారు'

'వీడికి క్షణంకూడా తీరిక ఉండదు ఎప్పుడూ ఏదో ఒకపనే. నువ్వు యిలాగ కూర్చో' అంటూ సోమసుందరం తనకుర్చీ పక్కనున్న కుర్చీ చూపించాడు.

సరళ అక్కడ కూర్చుంది.

సభకుముందు టీపార్టీ యేర్పాటు చేయబడింది. చాలామంది సభ్యులు అప్పటికే వచ్చికూర్చున్నారు.

సోమసుందరం పక్కనే కూర్చున్న సరళ వాచీ చూసుకొంది. మూడుగంటల యాభై అయిదు నిముషాలు అయింది.

'రజనీకుమార్ వచ్చాడా?' అని సోమసుందరాన్ని సరళ అడుగుదామనుకొంది కాని యింకో అయిదు నిముషాల్లో అతనే కనిపిస్తాడు కదా!' అని ఊరుకుంది.

ఇంతలో యెవరో ఒకాయన సోమసుందరం దగ్గరకు వచ్చాడు.

అతన్ని చూడగానే సోమసుందరం లేచి నిలబడి 'నమస్కారం' అన్నాడు.

'నమస్కారం' అన్నాడు ఆ వచ్చిన వ్యక్తి వచ్చిరాని తెలుగులో.

'వీరు నా మిత్రులు షణ్ముగంగారు ప్రసిద్ధ రచయిత. వీరే యీనాటి సభకు అధ్యక్షత వహిస్తున్నారు' అని సోమసుందరం తనపక్కనే నిలబడిన సరళకు ఆ వ్యక్తిని పరిచయం చేశాడు.

ఈమె నా ముఖ్యస్నేహితుడు కాశీ విశ్వనాథం కుమార్తె కుమారి సరళ' అంటూ సరళను షణ్ముగానికి పరిచయం చేశాడు సోమసుందరం.

'నమస్కారం' అన్నాడు షణ్ముగం.

'నమస్కారం' అంటూ యెదురుగా చూసిన సరళకు మంచిబట్టలు వేసుకొని కుమారస్వామి క్లబ్బు సెక్రెటరీతో మాట్లాడడం కన్పించింది.

'కూర్చోండి' అన్నాడు సోమసుందరం.

షణ్ముగం ఆ టేబుల్‌వద్దనే సోమసుందరానికి యెదురుగా కూర్చున్నాడు.

సరళ కూడా తనకు తెలియకుండానే కూర్చుంది. కాని కుమారస్వామి లోపలకు యెందుకు వచ్చాడా?' అని ఆమె ఆలోచించడం ప్రారంభించింది. 'బహుశా బోసుగారు యీసభకు వచ్చి ఉండవచ్చును. ఆయనతోపాటు కుమారస్వామి వచ్చాడేమో అని ఆమె తనలో అనుకుంది.

క్లబ్బు సెక్రెటరీ, కుమారస్వామీ తమ వద్దకే వస్తుండడం సరళ చూసింది.

మంచిబట్టలు వేసుకున్న కుమారస్వామి ఆమెకు యెంతో అందంగా కన్పించాడు.

కుమారస్వామి తనకు దగ్గరగా వస్తున్న కొద్దీ, అమెకు కుతూహలం పెరగడం ప్రారంభించింది.

క్లబ్బు సెక్రెటరీయే కుమారస్వామిని తమ టేబులువద్దకు తీసుకొని వచ్చాడు.

అతన్ని చూడగానే సోమసుందరం షణ్ముగం కూడా లేచి నిలబడ్డారు.

సరళకూడా తనకు తెలియకుండానే మిగిలినవారితోపాటు నిలబడింది.

సరళ కుమారస్వామి ముఖంలోనికి చూసింది, అతని కళ్ళలో కొంటెతనం ఆమెకు కన్పించింది.

'వీరు రజనీ కుమారుగారు' అంటూ క్లబ్బు సెక్రెటరీ సోమసుందరానికి కుమారస్వామిని పరిచయం చేశాడు.

ఆ మాటలు విని సరళ నిశ్చేష్టురాలయిపోయింది. ఆమెకు తల తిరుగు

తున్నట్లు అనిపించింది కాని టేబులును అనుకొని ఆమె అలాగే బొమ్మలాగ నిలబడింది.

'వీరు క్లబ్బు ప్రెసిడెంటు సోమసుందరంగారు' అని సోమసుందరాన్ని రజనీకుమారుకు పరిచయంచేశాడు శ్రెకెటరీ.

నమస్కారం' అన్నాడు రజనీకుమార్.

'నమస్కారం' అన్నాడు సోమసుందరం.

'వీరు సుప్రసిద్ధ రచయిత షణ్ముగంగారు' అని షణ్ముగాన్ని శ్రెకెటరీ పరిచయం చేశాడు.

'నమస్కారం'

'నమస్కారం'

తరువాత శ్రెకెటరీ అక్కడే నిలబడిన సరళను రజనీకుమారుకు పరిచయం చేద్దామను కొన్నాడు కాని ఆమె యెవరో శ్రెకెటరీకి తెలియదు. అందుచేత అతను సరళను చూపిస్తూ 'వీరు' అని సోమసుందరం ముఖంలోనికి చూశాడు.

'ఈమె నా ముఖ్యస్నేహితుడు కాశీ విశ్వనాధం కుమార్తె కుమారి సరళ బి. యే. చదువుతుంది' అంటూ సోమసుందరం సరళను రజనీకుమారుకు పరిచయం చేశాడు.

ఆ పరిస్థితిలో సరళను చూసేసరికి రజనీకుమారుకు యెంతో నవ్వు వచ్చింది కాని అతను ఆ నవ్వును యెంతో కష్టం మీద ఆపుకొని 'నమస్కారం' అంటూ సరళకు నమస్కారం చేశాడు. యిదివరకు ఆమెను తెలియనట్లు.

రజనీకుమారు ముఖంలోని కొంటె నవ్వు అతను చేసిన దొంగ నమస్కారం చూడగానే సరళకు నిజంగా అతని చెలిమెలి వేసేద్దామన్నంత కోపం వచ్చింది. అక్కడ యెవరూ లేకపోయినట్లయితే ఆమె నిజంగా అంత పనిచేసి ఉండేది కాని చుట్టూ చాలా మంది జనం ఉండడం వలన ఆమె కూడా తనకు యేమీ తెలియనట్లు రజనీకుమారుకు 'నమస్కారం' అంటూ నమస్కరించింది.

'అలాగ కూర్చొండి' అంటూ సోమసుందరం ఆ టేబులు వద్దనే ఉన్న కుర్చీ చూపించాడు.

సరళకు యెదురుగా ఉన్న ఆ కుర్చీలో కూర్చున్నాడు రజనీకుమార్.

మిగిలిన వారందరూ కూడా కూర్చున్నారు. 'టీపార్టీ' ప్రారంభం అయింది.

'బోసుగారు రాలేదాండీ?' అని సోమసుందరాన్ని అడిగాడు రజనీకుమార్.

'ఎవరో చుట్టాలు వచ్చారట అందుచేత సభకు రావడానికి వీలుపడదు' అని ఆయన నాకు ఫోను చేశారు' అన్నాడు సోమసుందరం.

'ఇంతకాలం రజనీకుమార్ తనను



...మింత మోసం చేశాడు?' అని సరళ ఆలోచించడం మొదలు పెట్టింది. సరళను చూసి, సోమసుందరం 'యేమమ్మా' అలాగ పరధ్యానంగా ఉన్నావు?' అని అడిగాడు.

'బి. యే. చదువుతున్నారు కదండీ! ఏదో పాఠాల గురించి ఆలోచన చేస్తున్నట్లున్నారు' అన్నాడు రజనీకుమార్ మధ్యలో జోక్యం చేసుకొని.

'నీకు యేం గుణపాఠం చెప్పాలా? అని ఆలోచిస్తున్నాను' అని సరళ రజనీకుమారును గురించి తనలో అనుకొంది కాని పైకి 'అబ్బే, యేం లేదండీ' అని ఆమె సోమసుందరంతో అంది.

టీపార్టీ అయిన తరువాత సభ ప్రారంభం అయింది. క్లబ్బు అధ్యక్షుడు సోమసుందరం, సభాధ్యక్షుడు షణ్ముగం, రజనీకుమార్ వేదిక మీద కూర్చున్నారు. క్లబ్బు కార్యదర్శి వారికి పూలదండలు వేశాడు.

అనగనగా...

వలుగురైదుగురు వక్తలు రజనీకుమారు చిత్రకళా నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. రజనీకుమార్ తనకు సన్మానం చేసిన క్లబ్బువారికి కృతజ్ఞత తెలియజేశాడు.

ఆరున్నర అయ్యేసరికి సభ ముగిసింది. వివరిమట్లుకు వారు వెళ్ళిపోతున్నారు.

క్లబ్బు కార్యదర్శి, సోమసుందరం, సరళా, రజనీకుమార్ క్లబ్బు ఆవరణలో కారు ఉన్నచోటికి వెళ్ళారు.

'మీరు యెక్కడ ఉంటున్నారు?' అని రజనీకుమారును ప్రశ్నించాడు సోమసుందరం.

'కాశీవిశ్వనాథంగారి యింటి ప్రాంతంలోనే ఉంటున్నానండి' అన్నాడు రజనీకుమార్.

రజనీకుమార్ మాట విని, సోమసుందరం సరళ ముఖంలోనికి ప్రశ్నార్థకంగా చూశాడు.

'వారిని నేను దిగబెడతాను లెండి' అన్నది సరళ ముభావంగా.

'సరే. రేపు సాయంత్రం మీ నాన్నను నా దగ్గరకు రమ్మనమని చెప్పు. తను మా యింటికి రాకపోతే, నేనే మీ యింటికి వచ్చి, తన చెవులు మెలేస్తానని కూడా చెప్పు' అన్నాడు సోమసుందరం నవ్వుతూ సరళతో.

'అలాగేనండి. నేను వస్తానండి' అని సరళ సోమసుందరంతో చెప్పి కారులో యెక్కింది.

'నమస్కారం, వస్తానండి' అని రజనీకుమార్ సోమసుందరంతోను, సెక్రెటరీతోను చెప్పి కారు ముందుసీట్లో సరళ పక్కనే కూర్చున్నాడు.

సరళ కారు 'స్టార్ట్' చేసింది.

ఆ సాయంత్రం జరిగిన సంఘటన సరళకు చాలా ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని కలిగించింది. అయినా రజనీకుమార్ అంతవరకు తనకు నిజం చెప్పనందుకు అతని మీద ఆమెకు చాలా కోపం వచ్చింది.

ఆమె నేరుగా యింటికి వెళ్ళకుండా, ఒక పార్కువద్ద కారు ఆపింది. తరువాత ఆమె రజనీకుమారుతో యేమీ మాట్లాడకుండా, పార్కులోనికి వెళ్ళి జనంలేనిచోట ఒక మూలనున్న బెంచీమీద కూర్చుంది.

రజనీకుమారు కూడా పార్కులోనికి వెళ్ళి, సరళకు కొంచెం దూరంలో కూర్చున్నాడు.

సరళ ముఖం చూసి ఆమెకు కోపం వచ్చిందని అతను గ్రహించాడు. ఆమె కోపం పోగొట్టడానికి యేదో మాట్లాడాలని అనుకున్నాడు రజనీకుమార్.

'అమ్మాయిగారూ! నేను బి. యే. పరీక్షకు కట్టవచ్చాండీ?' అని ప్రశ్నించాడు రజనీకుమార్.

సరళ యేమీ మాట్లాడలేదు.

'బి. యే. పరీక్ష అంతా సినిమాల గురించే ఉంటుందాండీ?' అని అతను మళ్ళా అడిగాడు.

'మీరు బొమ్మలు గీయడం యిప్పుడే నేర్చుకొంటున్నారాండీ?' అని సరళ వెటకారంగా తిరిగి ప్రశ్నించింది.

దానికి రజనీకుమార్ యేమీ సమాధానం చెప్పలేక పోయాడు.

గృహిణులకు కొన్ని సలహాలు



మజ్జిగ (చల్ల) అర్జంటుగా అవసరమైందనుకోండి—ఏం చేస్తారు?— గోరువెచ్చని పాలల్లో కాస్త ఉప్పువేసి నిమ్మకాయ రసం పిండితే వెంటనే మంచి మజ్జిగ తయారైపోతుంది!

తరిగిన నిమ్మకాయ ముక్కలు రెండు మూడు రోజులుండాలంటే దంచిన ఉప్పుతో కలిపి ఉంచండి.

'టీ' తయారు చేయగా మిగిలిన 'పత్తి'లో కాస్సిని వేడినీళ్ళుకలిపి కళ్ళు కడుక్కుంటే కళ్ళ మంటలు తగ్గుతాయి.

తులసి ముక్కల జతకు ఉల్లిగడ్డల్ని పాతి ఉంచితే మొక్కలను పురుగు తినకుండా ఉంటుంది.

జాకెట్టు వెనక జడల చమురుఅంటుతుంది. సబ్బుతో ఉతికితే గుడ్డ కాంతి పోతుంది. కనుక గుడ్డ ముక్కతోగాని ప్రత్తితోగాని, 'పెట్రోల్' అద్ది చమురు ఉన్నభాగాల్లో రాస్తే క్రొత్త జాకెట్స్‌లా తయారవుతాయి.

గులాబి పువ్వుకు మధ్యన ఒక చుక్క కొబ్బరి నూనె వేస్తే రెక్కలుత్వరగా వూడిపోకుండా ఉంటాయి.

ముత్యాల నగలు కొన్నప్పటి షైనింగ్ లోనే ఉండాలంటే ఎరుపు పట్టు గుడ్డలో ఉంచాలి.

నిమ్మకాయల్లో రసం పూర్తిగా, బాగా రావాలంటే పిండే ముందు కాస్త వేడి నీళ్ళలో వేసి ఉంచాలి.

పసుపు మరక అంటిన గుడ్డల్నిఎండలో ఆర వేస్తే మరకలు పోతాయి.

—శ్రీ రామలక్ష్మీనారాయణమూర్తి.

కొంచెంసేపు అయిన తరువాత రజని కుమార్ సరళకు దగ్గరగా వెళ్ళి 'అమ్మాయి గారూ! మీరు యింటికి వెళ్ళడం ఆలస్యం అయితే బాబుగారు నా చెవులు మెలివేసేస్తారండి' అన్నాడు యెంతో అమాయకంగా.

రజనీకుమారు నటన చూడగానే సరళకు కోపం పోయి నవ్వు వచ్చింది.

'నీ చెవులు మెలివెయ్యడానికి బాబుగా రెందుకు? నేనే నీ చెవులు మెలేస్తాను' అంటూ సరళ రజనీకుమారు చెవి పట్టు కుంది.

'అమ్మాయిగారూ! అమ్మాయిగారూ! చెవ్వు వదలండి! నొప్పి పెడుతుంది' అంటూ రజనీకుమార్ తన చెవ్వు వదిలించు కోవటానికి ప్రయత్నించాడు.

రజనీకుమారు చెయ్యి తన చేతికి తగలగానే సరళ సిగ్గుపడి, అతనిచెవి వదిలి వేసింది.

తరువాత సరళా, రజనీకుమారూ యింటికి వచ్చారు.

ఇంటివద్ద కారు ఆగగానే, రజని కుమార్ మంచిబట్టలతో కాశీవిశ్వనాథం గారికి అన్నపూర్ణమ్మగారికి కన్పించకుండా తాతయ్య యింటికి వెళ్ళిపోయాడు.

సరళ యింట్లోనికి వచ్చేసరికి కాశీ విశ్వనాథం, అన్నపూర్ణమ్మా, ఆమె కోసమే యెదురు చూస్తున్నారు.

'ఏమమ్మా! రావడం యింత ఆలస్యం అయింది?' ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం సరళ రాగానే.

'నాన్నగారూ! నాన్నగారూ! కుమార స్వామి వట్టి మోసగాడు. మనలనందర్నీ మోసం చేసేశాడు' అన్నది సరళ ఫిర్యాదు చేస్తున్న ధోరణితో.

'ఏమమ్మా? యేం జరిగింది?' అని తల్లితండ్రులు యిద్దరూ ఆమెను ఒకేసారి ప్రశ్నించారు.

'కుమారస్వామి అతని అసలు పేరు కాదండీ! మారుపేరు చెప్పి మనల్ని మోసం చేశాడు.'

'మారు పేరా? అని ఆశ్చర్యపోయాడు కాశీ విశ్వనాథం.

'ఏమో, పాత నేరస్థుడు కాదుగదా!' అన్నది అన్నపూర్ణమ్మ కంగారుగా.

'అమ్మా! నీకు యెప్పుడూ ఒకటే భయం. కుమారస్వామి అసలుపేరు రజని కుమార్, క్లబ్బులో సాయంత్రం సన్మానం జరిగినది యితనికే' అన్నది గొప్ప రహస్యాన్ని వెల్లడి చేస్తున్న సంతోషంతో.

'క్లబ్బులో జరిగిన సన్మానం యితని కేనా?' నేనుకూడా వెళ్ళి ఉండవలసింది' అన్నాడు కాశీ విశ్వనాథం.

'అసలు యేం జరిగిందో చెప్పు సరళా!' అని అడిగింది అన్నపూర్ణమ్మ.

కారులో వెడుతున్నప్పుడు కుమారస్వామి తనతో చెప్పిన మాటలూ, తరువాత క్లబ్బులో జరిగిన సంఘటనలూ ఒక్కటి

'విశ్వనాథంగారూ! నా పేరు కుమార స్వామి' అని నేను మీతో యెప్పుడూ చెప్ప లేదు. ఆశ్రమంలో చాలామంది నన్ను 'కుమార్' అనే పిలుస్తారు. అందుచేత నా పేరు 'కుమార్' అని మీతో చెప్పాను. అది విన్న తరువాత మీరు 'కుమారేమిటి? సుమారు లాగ. లక్షణంగా 'కుమారస్వామి' అని పేరు పెట్టుకో. నేనుమాత్రం నిన్ను 'స్వామీ' అనే పిలుస్తాను' అని అన్నారు, కాబట్టి నాకు 'కుమారస్వామి' అనే మారు పేరు పెట్టిందే కాని నేను మీతో చెప్పింది కాదు.

నేను తాతయ్య మనమణ్ణని కూడా మీతో చెప్పలేదు. మొట్టమొదటిసారి నేను మీ దగ్గరకువచ్చి 'తాతయ్యకు జ్వరంగా ఉం'దని చెప్పాను. 'మీ తాతకేనా జ్వరం?' అంటూ మీరే నన్ను తాతయ్య మనమణ్ణి చేసేశారు. తరువాత నేను చెప్పింది మీరు సరిగ్గా వినిపించుకోనే లేదు' అని రజనీ కుమార్ తాను మొట్టమొదటిసారి విశ్వ నాథాన్ని కల్సుకున్నప్పుడు జరిగిన సంభాషణ వివరాలను అతనికి గుర్తుచేశాడు.

అప్పుడు కాశీ విశ్వనాథానికి ఆ సంభా షణ అంతా జ్ఞాపకం వచ్చింది. అందుచేత రజనీకుమార్ తనతో అబద్ధంయేమీ చెప్ప లేదనీ కేవలం తన తొందరపాటు వల్లనే యిలాగ జరిగిందనీ అతను తెల్సుకొన్నాడు.

కాశీ విశ్వనాథం యొక్క సంభాషణ ధోరణి అన్నపూర్ణమ్మకూ, సరళకూ పూర్తిగా తెలుసును కాబట్టి రజనీకుమార్ చెప్పినదాంట్లో అబద్ధం యేమీలేదని వారు సులువుగానే ఊహించారు.

'సరే, రజనీకుమార్! మొట్టమొదట నేను తొందరపడ్డాననుకో. కాని అప్పటి నుంచీ యింతవరకు నువ్వు మాతో నిజం యెందుకు చెప్పలేదు? అని తిరిగి ప్రశ్నిం చాడు. కాశీ విశ్వనాథం యెలాగైనా రజనీ కుమారుచేత తప్పు ఒప్పించాలనే పట్టు దలతో.

'ఏమండీ? యెంతసేపూ మీరు చెప్ప డమే కాని నేను చెప్పింది యెప్పుడైనా మీరు వినిపించుకున్నారా? మాటిమాటికి మీరు చెవి మెలిపెడతానని బెదిరిస్తుండడం వలన నేను ఊరుకున్నాను' అన్నాడు రజనీ కుమార్.

ఆ మాటలకు కాశీ విశ్వనాథం చిరు నవ్వు నవ్వి 'అయితే నా మాటలకు నువ్వు భయపడ్డా వన్నమాట. అది సరేకాని, యింతవరకూ నువ్వు మాతో నిజం చెప్ప నందుకు శిక్ష యేమిటో తెలుసా?' అని ప్రశ్నించాడు.

రజనీకుమార్ యేమీ మాట్లాడకుండా నిలబడ్డాడు

'ఇంక నువ్వు అటువంటి యింట్లో ఉండడానికి వీలులేదు' అన్నాడు కాశీ విశ్వ నాథం ఖచ్చితంగా.

'తను యెవరైనదీ తెలిసిపోయిన వెంటనే తను అక్కడ నుంచి వెళ్ళిపోవలసి ఉంటుందని రజనీకుమార్ మొట్టమొదటే అనుకున్నాడు. కాబట్టి కాశీ విశ్వనాథం మాటలు అతనికి ఆశ్చర్యాన్ని కలిగించలేదు.

'రజనీమార్ అక్కడ ఉండడానికి వీలు లేదు' అని తన తండ్రి అనడంతో సరళ మనస్సు చివుక్కుమంది.

ఆ సమయంలో సరళ ముఖంలో కను పించిన దిగులును కాశీ విశ్వనాథం గమ నించాడు.

'సరే లెండి. ఈ రాత్రికి యిక్కడ ఉండనివ్వండి. రేపు యెక్కడో గది చూసు కొని, యిక్కడనుంచి వెళ్ళిపోతాను' అన్నాడు రజనీకుమార్ క్షమించమని కోరుతున్న ధోరణిలో.

రజనీకుమార్ మాటలు విని, కాశీవిశ్వ నాథం పెద్దనవ్వు నవ్వాడు

అతను యెందుకు నవ్విందీ అక్కడ ఉన్నవారికి యెవ్వరికి తెలియలేదు.

'ఇదేనా నీ తెలివి? నేనేమన్నాను? నువ్వేమిటి అంటున్నావు?' అని కాశీ విశ్వనాథం మళ్ళా నవ్వాడు.

అప్పటికీ కాశీవిశ్వనాథం యెందుకు నవ్వాడో యెవరికీ అర్థంకాలేదు. రజనీ కుమార్ యేమీ మాట్లాడలేదు.


'నేనే మన్నాను? అటువంటి యింట్లో ఉండడానికి వీల్లేదన్నాను కాని నిన్ను వెళ్ళి పొమ్మన్నానా? రేపే ఆ యిల్లు శుభ్రం చేయిస్తాను. నీకోసం టేబులూ, కుర్చీ, మంచం, పరుపూ అన్నీ పంపిస్తాను. నేను అంటున్నదేమిటో యిప్పటికైనా అర్థం అయిందా? అని నవ్వుతూ అడిగాడు కాశీ విశ్వనాథం.

తండ్రిమాటలు వినగానే సరళముఖం వికసించింది.

తను ఊహించని ఔదార్యాన్ని కాశీ విశ్వనాథం ప్రదర్శించడం రజనీకుమారుకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కొద్దిక్షణాలసేపు అతను యేమీ మాట్లాడలేక పోయాడు.

'మీరు చాలా తమాషాగా మాట్లాడ తారండీ!' అన్నాడు రజనీకుమార్ కొంచెం సేపు అయిన తరువాత.

'నువ్వుకూడా ఆ మాటే అన్నావు. ఇంతవరకూ మా ఆవిడ ఒక్కర్తే నేను తమాషాగా మాట్లాడతాననేది' అని అంటూ



కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యా పథ్యములు

కర్ణరోగులకు

చెవులలో పుళ్ళు, నొప్పి, చీము, రసి కారడం, పురుగులు పట్టడం మొదలగు, కర్ణ రోగములన్నింటికీ యీ క్రిందివి సామాన్య పథ్యా పథ్యములు.

పథ్యములు:—

ప్రాత బియ్యపు అన్నం, గోధుమ అన్నం, బార్లీ అన్నం తినవచ్చును. పెసరపప్పూ అన్నం తినవచ్చును. ఆవు నెయ్యి వేసుకోవచ్చును. పొట్లకాయకూర, వంకాయ కూర, బీరకాయకూర, మునగకాయ కూర, కాకరకాయ కూర, చెంచలికూర తినవచ్చును. జింక, మేక, అడవికోడి, బావురుపిట్ట, తిత్తిరి, నెమలి వీని మాంసములు తినవచ్చును. తియ్యని పళ్ళు తినవచ్చును.

అపథ్యములు:—

కవకరాన్నం, చద్దన్నం తినకూడదు. గాలిలో తిరగకూడదు. మంచులో పడుకోకూడదు. శిరస్నానం చెయ్యకూడదు. బిగ్గరగా మాట్లాడకూడదు. పుల్లతో పండ్లు తోమకోకూడదు.

నాసారోగులకు

ముక్కుకి సంబంధించిన రోగములన్నింటికీ యీ క్రింద చెప్పంగినవి సామాన్య పథ్యా పథ్యములు.

పథ్యములు:—

ప్రాత వరి బియ్యపు అన్నం, ప్రాత బార్లీ బియ్యపు అన్నం తినవచ్చును. పెసరపప్పు, ఉలవపప్పు, కందిపప్పు — వీని కట్లు తినవచ్చును. అన్నంలో నెయ్యి వేసుకోవచ్చును. లేత వంకాయ కూర, లేత మునగకాయ కూర, లేత ముల్లంగి దుంపల కూర, పొట్లకాయకూర, బీరకాయ కూర తినవచ్చును. వెల్లుల్లిపాయలు తినవచ్చును. పులుపు, ఉప్పు, కారం కూరలలోను, పప్పులలోను వేసుకోవచ్చును. మేకమాంసం, కోడిమాంసం, వీని రసములు అన్నంలో కలుపుకొని భుజించవచ్చును. ఆవు మజ్జిగ త్రాగవచ్చును. జిగటు పదార్థములు భుజించవచ్చును. వేడిగల లఘుకర భోజనం యీ రోగులకు మంచిది. తగుమాత్రం సారాయి, బ్రాంధి వంటి పానీయములు త్రాగవచ్చును. మరుగు నీళ్ళు త్రాగుట మంచిది.

అపథ్యములు:—

క్రొత్త బియ్యపు అన్నం, చద్దన్నం, బిరుసైన అన్నం తినకూడదు. అనప కాయ కూర, దోసకాయకూర, బచ్చలికూర తినకూడదు. పారింజవంటి శీతలకర, శ్లేష్మకర ఫలాలు తినకూడదు. నేలపై పడుకోకూడదు. తరచు అభ్యంగనం చెయ్యకూడదు. తరచు చన్నీళ్ళతో స్నానం చెయ్యకూడదు. మల మూత్రముల వేగాన్ని నిరోధించకూడదు. కోపం, చిరాకు, విచారం మొదలగు మనోద్రేకాలకు లోనుకాకూడదు.

సేకరణ : అకుండి నారాయణమూర్తి

కాశీ విశ్వనాథం భార్యముఖంలోనికి చూశాడు.

భర్తమాటలు "అన్నపూర్ణమ్మకూడా ఆశ్చర్యాన్నే కలిగించాయి.

'రజనీకుమార్! నువ్వు యీ పూటకు మా యింట్లోనే భోజనం చెయ్! అయినా యీ పేరుకంటే 'కుమారస్వామి' అనే పేరే నాకు వచ్చింది. అందుచేత నేను అప్పుడప్పుడు నిన్ను ఆ పేరుతోనే పిలుస్తుంటాను. ఏమిటంటావు ?' అన్నాడు

అనగనగా...

కాశీ విశ్వనాథం.

'మీ యిష్టమండీ' — అన్నాడు రజనీకుమార్.

కాశీవిశ్వనాథం పక్కనే కూర్చుని రజనీకుమార్ ఆపూట భోజనం చేశాడు. భోజనం చేస్తున్నంతసేపూ కాశీవిశ్వనాథం యేవో కబుర్లు చెపుతూనే ఉన్నాడు.

దారిద్ర్యరేఖకి సరళే వడ్డించింది. ఆ సమయంలో సరళా, రజనీకుమారుల చూపులు అప్రయత్నంగా రెండుమూడు సార్లు కలుసుకొన్నాయి. సరళ చూపుల్లో యేదో కొత్తదనం రజనీకుమారుకు కన్పించింది.

మర్నాడు కాశీవిశ్వనాథం తాతయ్య యిల్లు శుభ్రం చేయించాడు. రజనీకుమారు నిమిత్తం మంచం, పరుపూ, కుర్చీ టేబులూవంటి సామానుకూడా అతను పంపించాడు.

సెలవు రోజుల్లో కాశీవిశ్వనాథం తనతో పాటు భోజనం చెయ్యడానికి రజనీకుమారును పిలుస్తుండేవాడు.


రజనీకుమార్ మద్రాసు వచ్చిన వెంటనే శాంత బొమ్మగీసి ఫ్రేము కట్టించాడు. దానిని గోడకు తగిలిద్దామని మొదట అతను అనుకొన్నాడు కాని తనే అక్కడ మారుపేరుతో ఉండడంవలన అతను ఆ బొమ్మను తన బట్టల పెట్టెలోనే ఉంచివేశాడు. తను యెవర్నైనదీ కాశీ విశ్వనాథానికి తెలిసిపోయిన వెంటనే రజనీకుమార్ శాంత పటాన్ని గోడకు తగిలించాడు. రోజూ అతను శాంత పటంవద్ద పువ్వులు ఉంచి నమస్కారం చేస్తుండేవాడు.

తను ఆశ్రమంలో ఉండగానే గీసిన రామమూర్తి పటాన్ని, స్వామిజీ పటాన్ని కూడా అప్పుడు బయటకుతీసి గోడలకు తగిలించాడు రజనీకుమార్. రోజూ అతను ఆ పటాలకూడా నమస్కరిస్తుండే వాడు.


సరళ తను కాలేజీకి వెళ్ళేటప్పుడు రజనీకుమారును కూడా కారులో తీసుకొని వెళ్ళి, బోసుగారివద్ద దిగబెడుతుండేది. తీరుబడి దొరికినప్పుడు వాళ్ళు 'కుమారస్వామి కబుర్లు' చెప్పుకొని నవ్వుకొంటుండే వారు.

రజనీకుమారును కాశీవిశ్వనాథం గౌరవంగా చూడడం తాతయ్యకు చాలా సంతోషాన్ని కలిగించింది.

(ఇంకా వుంది)



మీ రోగ నివారణకు మందు కావాలి, మరియు మీ బలమును తిరిగి యిచ్చుటకు 'హార్లిక్స్' అవసరము.




"'హార్లిక్స్' పుష్టిని చేకూర్చడానికి ప్రధాన సాధనం: అది స్నాయువులను పెంపొందించే మాంసకృత్తులు, శక్తినిచ్చే పిండి పదార్థములు, ఖనిజములు మరియు విటమిన్లు త్వరగా జీర్ణమయ్యే రూపములో నున్న మేలైన మిశ్రమము. 'హార్లిక్స్' మీ శక్తిని మీరు తిరిగి పొందుటలో సహకరించుటకు ఎక్కువ ఆరోగ్య లాభములను కలిగిస్తుంది. నేను రోజుకు రెండుసార్లు 'హార్లిక్స్'ను సిఫార్సు చేస్తాను, జబ్బులో మరియు రోగము నుండి కోలుకొంటున్నప్పుడు పోషణకు"

రోగము మీ దేహములోని మాంసకృత్తులను మరియు ఇతర పోషక పదార్థములను తీసివేసి, మిమ్మల్ని నీరసముగా చేస్తుంది. ఈ నష్టములను భర్తీ చేయుటకు మరియు మీకు మళ్లీ ఆరోగ్యమును కలిగించుటకు మీకు అదనపు పోషణ అవసరము.

'హార్లిక్స్' మీకు ఆ పోషణను, జీర్ణశక్తిని పోగొట్టుకొన్న మీ కడుపు కూడ సులభముగా అరిగించుకొనే రూపములో యిస్తుంది. మీరు త్వరగా రోగమునుండి కోలుకొనుటలో, మళ్లీ రోగము రాకుండా రోగనిరోధక శక్తిని కలిగించుటలో అది మీకు సహకరిస్తుంది. 'హార్లిక్స్' విశ్రాంతినిచ్చే నిద్రను పట్టిస్తుంది.

అందువలననే ప్రపంచమంతటా డాక్టర్లు రోగము తరువాత 'హార్లిక్స్'ను సిఫార్సు చేసేరు; దాదాపు 100 ఏళ్లాయి చేస్తున్నారు.



'హార్లిక్స్'—
మంచి పుష్టికరమైనది

'హార్లిక్స్' రెకమెండుచేయుచున్న ప్రతీ డాక్టరు...

పెద్దకథ

ప్రేమలో ప్రమాదం



(గత సంచిక తరువాయి)

ఎప్పుడ్నా వేడిగా [illegible] కొంగిగ [illegible] సౌనాన్యలతో స్నేహాలు — ఆయనకి నచ్చిన నారాయణరావు గారి అమ్మాయిగా గోపాలం [illegible]

స్త్రీల స్నేహాలు నిర్మలంగా ఉండవు కృత్రిమంగా ఉంటాయి అలాగే అనిపించింది గోపాలానికి [illegible] షిప్ లాంఛనంగా తీసుకున్న ఒకటి రెండు సీర్కు కంటె అక్కడికి పోలేదు

కాలం గడపడంకోసం - కథలు రాయాలని [illegible] తోచింది. సాయంత్రం వరకూ [illegible]నికి సేవచెయ్యడం - తరువాత [illegible] వచ్చి కథలు రాసుకోవడం. అలా తయారయ్యాడు గోపాలం.

అమ్మాయి పుట్టినా అతని కాట్టే ఆనందం కలగలేదు

మామగారు ఏర్పాటు చేసిన కార్యక్రమాల ప్రాపకం- అతన్ని మురిపించలేదు. అమ్మాయి [illegible]— ఆ [illegible] మామూలుగా [illegible]

శ్యామల — అమ్మాయి పుట్టడంతో కొంచెం దూరంగా ఉండసాగింది.

* * *

ఆ రోజు... ఉదయం [illegible] కుంది. ఉల్లి రెక్కలాటి తెల్లని చీర కట్టుకుని గోపాలం గదిలోకి వచ్చింది. 'గుడ్

అనగనగా...

తప్పిపోకుండా పూసగుచ్చినట్లుగా తల్లి తండ్రులతో చెప్పింది సరళ.

'హరి పిడుగా! అన్నాడు కాశీ విశ్వనాథం సంతోషంగా.

'అయితే నిన్ను సభకు రాకుండా చేయడానికి గాను యిన్ని కబుర్లు చెప్పేడన్న మాట' అన్నది అన్నపూర్ణమ్మ.

'అవునమ్మా' నేను సభకు వెడితే తన రహస్యం వెల్లడై పోతుందిగా! అందుచేత నేను సభకు వెళ్ళకుండా చేయడానికి యెన్ని అబద్ధాలు చెప్పాడనుకున్నావు! కాని తిరిగి యింటికి వెళ్ళకుండా. సినిమాకు వెడదామని నేను అనగానే, అతని యెత్తు సాగలేదు' అన్నది సరళ విజయగర్వంతో.

'అసలు యింతకూ రజనీకుమార్ మనతో మారు పేరు చెప్పవలసిన అవసరం యెందుకు వచ్చింది?' అన్నాడు కాశీ విశ్వనాథం.

'పోనీ, రజనీకుమార్ కుర్రవాడు కాబట్టి యేదో అబద్ధం చెప్పాడనుకొందాం. కాని తాతయ్య యింతవరకూ మనతో నిజం యెందుకు చెప్పలేదు? అన్నది అన్నపూర్ణమ్మ.

'అవును అది తేల్చవలసిందే' అన్నాడు కాశీ విశ్వనాథం.

'ఇదంతా చూస్తే, రజనీకుమార్ తాతయ్య మనుమడు కాడేమోనని నాకు అనుమానం వస్తున్నది' అన్నా అన్నపూర్ణమ్మ.

'అన్నీ యిప్పుడే తేలుస్తాను' అన్నాడు కాశీ విశ్వనాథం.

తరువాత అతను మాణిక్యాన్ని పంపి, తాతయ్యను పిలిపించాడు.

'ఏం బాబూ? యెందుకు పిలిపించారు?' అని అడిగాడు తాతయ్య.

'తాతయ్యా! నిజం చెప్పు! రజనీకుమార్ తన పేరు 'కుమారస్వామి' అని మాతో యెందుకు అబద్ధం చెప్పాడు? అతను అబద్ధం చెపితే మాత్రం నువ్వు యింత వరకు మాతో నిజం యెందుకు చెప్పలేదు? ఇంతకూ రజనీకుమార్ నీ మనుమడు అవునా? కాదా?' అని గుక్కతిప్పుకోకుండా కాశీ విశ్వనాథం తాతయ్యను ప్రశించాడు.

'ఈ ప్రశ్నల వల్లనే కాశీ విశ్వనాథం గారికి కొంత నిజం తెలిసిపోయిందని తాతయ్య గ్రహించాడు. ఇటువంటి విషయాల్లో అబద్ధం చెప్పి, తాత్కాలికంగ తప్పించుకోవడం కంటే, నిజం చెప్పడవే మంచి'దని అతను అనుకొన్నాడు.

రజనీకుమార్ శిశువుగా ఉన్నప్పుడ అతను రామ్మూర్తికి దొరకడం, తరవాత రజనీ కుమార్ ఆశ్రమంలో పెరగడం యిది వరకు తనకు సాంబయ్య చెప్పాడు కాబట్టి ఆ వివరాలన్నీ తాతయ్య కాశీ విశ్వనాథాని విపులంగా చెప్పాడు.

మద్రాసు రావడానికి ముందు రజనీ కుమార్ రామ్మూర్తి యింటికి వెళ్ళడం తాతయ్యకు తెలియదు కాబట్టి ఆ విషయం అతను కాశీ విశ్వనాథానికి చెప్పలేదు.

'బాబూ! మీరు, కుమారుబాబు నా మనమడు అనుకొని, యిక్కడే ఉండిపొమ్మన్నారు. ఈ ఊళ్ళో అద్దెకు గదులు దొరకడం కష్టం కాబట్టి నా దగ్గరే ఉండిపొమ్మని నేనే కుమారుబాబుతో అన్నాను

కాశీ విశ్వనాథంగారు పొరబాటు పడడం వలన నన్ను యిక్కడ ఉండమన్నారు కాని నిజంగా నేనెవరో తెలిసి ఉండమని అన లేదు. అందుచేత నేను యిక్కడే ఉండి పోయినట్లయితే అది వారిని మోసం చేయడం అవుతుంది. నేను యిక్కడ ఉండను' అని కుమారుబాబు నాతో చాల సేపు వాదించాడు కాని నేను బలవంతం చెయ్యడం వల్లనే అతను యిక్కడ ఉండి పోయాడు అందుచేత యీ తప్పు నాది కాని కుమారుబాబుది యెంత మాత్రం కాదు తరువాత మీ దయ' అన్నాడు తాతయ్య.

'సరే, అదంతా నేను చూస్తాను కాని నువ్వు వెళ్ళి కుమారస్వామిని అదే, రజనీ కుమారును పంపించు' అన్నాడు కాశీ విశ్వనాథం.

తాతయ్య వెళ్ళిపోయి, రజనీకుమారును పంపించాడు,

రజనీకుమార్ వచ్చి, కాశీ విశ్వనాథానికి కొంచెం దూరంలో నిలబడ్డాడు.

'రజనీకుమార్! నువ్వు చదువుకున్న వాడవు. మారుపేర్లు చెప్పడం నేరం అని నీకు తెలుసు. అయినా నీ పేరు కుమారస్వామి అని మాతో మారుపేరు యెందుకు చెప్పావు? తాతయ్య మనమణ్ణని మాతో యెందుకు అబద్ధం చెప్పావు? అని గంభీరంగా ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం.

మార్నింగ్—' కళ్ళు తెరిచాడు గోపాలం.

'ప్లీజ్ గెటప్... ఇవాళ—మన వెడ్డింగ్ యానివర్సరీ...'

శ్యామల మునుపటి కంటె వెయ్యిరెట్లు అందంగా కనిపించింది. ముఖ్యంగా ఆ చిరునవ్వు... గోపాలన్ని పూర్తిగా వశపరచుకుంది.

ఆవేళ ఆమె చెప్పినవన్నీ చేశాడు.

గోపాలాని కిష్టమయినవన్నీ డిన్నర్‌లో చోటు చేసుకున్నాయి.

ఆ రాత్రి...

గోపాలం గదిలోకి వచ్చింది శ్యామల.

అప్పటికి — కథ రాస్తున్నాడతను. శ్యామల తన గదిలోకి వస్తుందని అతనికి తెలియదు.

ఆనందంగానూ ఆశ్చర్యంగానూ చూశాడు.

ఎందుకో శ్యామల చిన్నబుచ్చుకుంది.

'డిస్టర్బ్ చేశానా?'

'లేదు' పెన్నూ ప్యాడూ టేబుల్ మీద పెట్టేసి — రాక్‌లోంచి అందమైన పెయింటింగ్ తీసి అందించాడు గోపాలం. నిజంగా 'నీకు నచ్చుతుందని తీసుకున్నాను. ఈ ప్రజెంట్ స్వీకరించు.'

'థాంక్స్... గోపాలం, నిజంగా నీకు నామీద కోపంలేదూ!'

'నీమీద ప్రేమతప్ప కోపం ఎప్పుడూ ఉండదు శ్యామలా!'

'నిజంగా?'

'నీముందు అబద్ధాలాడటం చేతకాదు.'

'థాంక్యూ వెరీమచ్. ఒక ప్రశ్నకి సమాధానం చెప్తావా?'

'ఊం.'

'పెళ్ళికిముందు అంతగానూ యిప్పుడూ నన్ను ప్రేమించగలుగుతున్నావా గోపాలం?'

'ఆహా!'

'అయితే నేనొక కోరిక కోరతాను. తీరుస్తావా?'

'ఏమిటి శ్యామలా! ఉద్యోగం, ఐశ్వర్యమూ—యివన్నీ యిచ్చిన దానివి నువ్వు. నీకేమివ్వగలను? ఇచ్చేందుకు నాదగ్గరేముంది.'

'ఉంది గోపాల్... ఉంది. ఇవ్వడానికి నువ్వు చాలా త్యాగం చెయ్యవలసి ఉంటుందేమో!'

'పరవాలేదు! నీకోసం అయితే అయితే ఏం చెయ్యడానికేనా సంసిద్ధుణ్ణే.'

'సరే. అడుగుతున్నాను మరి...'

అతని భుజంమీదకు వాలిపోయింది. శ్యామల.

ఆమెమెడ అతని భుజాన్ని కాసుకుంది.

శ్యామల అందంతో పటామె స్పర్శ కూడా వినూత్నంగా ఉంది గోపాలానికి.

మధుర భావనలలో ఉక్కిరి బిక్కిరౌతున్నాడు గోపాలం.

ఎన్నినెలలయి పోయింది శ్యామలా తనూ యింత చేరువై!

అతని చెవికి పెదవులాన్చి మెల్లగా అంది ఆమె— 'నాకోసం. నువ్వు నీ రచనా వ్యాసంగాన్ని త్యాగం చెయ్యాలి—'

అలా అని ఆమె అతని ముఖంలోకి చూడబోయింది.

గోపాలం ముఖం దించుకున్నాడు.

ఒకటి—రెండు నిముషాలు గంభీరంగా—మౌనంగా ఉండిపోయి చివరకు— 'సరే.' అన్నాడు నిస్సహాయస్థితిలో అన్నట్టు.

శ్యామల ముఖం వికసించింది.

ఆమె కన్నులలోకి ఒక్కసారిగా వింతో కాంతి వచ్చింది. ఆ కాంతి ఆమె అందాన్ని వందరెట్లు పెంచింది.

'నాకు తెలుసు గోపాలం...నువ్వు నా వాడివి. ఏనాటికీ...' సంతోషంగా అతని మెడచుట్టూ చేతులువేసి తనమీదకు అతని ముఖాన్ని లాక్కుంది.

గోపాలానికే మీ అర్థం కాలేదు.

మరోసారి హెచ్చరించింది శ్యామల— 'వాగ్దానం మరచిపోకూడదు మరి...'

అతనేమీ అనలేదు.

మౌనం అర్థాంగీ కార సూచకం.

'ఒక్కమాట చెప్పు శ్యామలా!... నేను కథలు రాస్తే—'

'ఇక ఆవిషయం వద్దు. సరదాగా కబుర్లు చెప్పండి—'

చాలా నెలల పిమ్మట—ఆరాత్రి అందంగా గడిచింది—శ్యామలా, గోపాలంల మధ్య. గోపాలం ఎన్నిసార్లడిగినా కారణం చెప్పలేదు శ్యామల.

* * *

కీర్తి అనేది కెరటంలాటిది. ఎంత త్వరగా పైకి లేస్తుందో అంత త్వరగానూ విరిగి పోతుంది.

గోపాలం కథలు రాయడం మానేశాక అతనికోసం వచ్చే అభిమానుల సంఖ్య క్రమక్రమంగా క్షీణించ సాగింది.

పత్రికలిచ్చే కీర్తి విలువ ఎంత అశాశ్వతమో అనుభవంలోకి వచ్చింది గోపాలానికి.

'ఇప్పుడు హాయిగా ఉంటూందికదూ! అభిమానుల గొడవలేకుండా? అబ్బబ్బ... రోజూ ఎవరో ఒకరు...నిన్ను కాల్చుకు తినేవాడు ప్రశ్నలతో...'

శ్యామల సానునయంగా అనేది.

గోపాలానికి చాలాకోపం వచ్చేది.

బయటకు చిరునవ్వు నవ్వినా—లోపల మాత్రం అగ్నిపర్వతాలు బ్రద్దలయ్యేవి.

రచయితగా ఆ జీవితం ఎంత చక్కగా ఉండేది!

ఎవరెవరో రావడం ... అమాయకంగా ఏవేవో అడగడం...

అభిమానులలో అందమైన అమ్మాయిలు...వాళ్ళతో కబుర్లు చెప్తూంటే ఎంత సరదాగా గడిచిపోయేది కాలం!

శ్యామలకు చేసిన వాగ్దానం ధర్మమూ అని తను కలం పట్టడం మానేశాడు.

అభిమానులతో ఇంటర్వ్యూలా లేవు: కరస్పాండెన్సూ లేదు.

ఇదేం జీవితం?

కారూ, బంగళా...ఉద్యోగం; హోదా ఉండగానే సరా?

తృప్తి అనేది వీటిలో ఎక్కడా కనిపించడం లేదు.

శ్యామలకోసం తప్పిస్తే—ఏనాడో వీటన్నిటినీ సన్యసించి మునుపటి జీవితంలోకి పారిపోయేవాడే.

కాని...శ్యామల:

ఆమె సౌందర్యం...ఆమెతో జీవితం...ఆమెమీది ప్రేమ.

ఎన్నిత్యాగాలు కోరుతూంది ప్రేమ!

అయినా—శ్యామల అటువంటి వాగ్దానం ఎందుకు తీసుకోవాలి?

తను రచయిత కాబట్టే కదా ఆమే తనూ ఏకమయ్యారు!

కథలు రాయని గోపాలాన్ని కనీసం కన్నెత్తి చూడనయినా చూసి ఉండేది కాదేమో ఆమె

ఏ ప్రత్యేకతకోసం ఆమె తనని పెళ్ళి చేసుకుందో ఆ ప్రత్యేకత యిప్పుడామె కెందుకంత కంటగింపు అయింది?

శ్యామల ఎంత అందమైనదో అంత చిత్రమైన అమ్మాయి.

ఆమె ప్రవర్తనా, అభిప్రాయాలూ తన కింతవరకూ అర్థం కాకుండానే ఉండిపోయాయి. సంవత్సరం పైగా సహజీవనం చేసినా ఆమె అంతర్యం లోతుపాతులు తనకి తెలియలేదంటే కారణం—తన అజ్ఞానం కాదు. ఆమె అంతే. అనాలిసిస్ కందని వ్యక్తిత్వం.

ఇంద్రధనుస్సులోని ఉదారంగునీ, విరిగి పడే కెరటపు వొంపులో మెరిసే వెండి జరీ మెరుపులనీ, పోక ఆకులమీద జాలు వారే పున్నమి వెన్నెలనీ మెచ్చుకుంటుంది శ్యామల. కళాతృష్ణ, అభిరుచీ కలిగిన శ్యామల—తను రచన చేయకుండా సంకెళ్ళు వేసింది.

ఏమనుకోవాలామె గురించి.

* * *

ఏం చెయ్యడానికీ తోచక — ఎదురుగా ఉన్న షిరాజ్‌మల్ ఆర్ట్ సెంటరులోకి నడిచాడు గోపాలం.

గోపాలాన్ని షిరాజ్‌మల్‌కి తెలుసు— నారాయణరావ్ అల్లుడిగా. అందుచేత ముఖమంతా నవ్వు చేసుకుని — కూల్‌డ్రింక్‌తో సహా వచ్చాడు గోపాలం దగ్గరికి.

స్వయంగా ఒక్కొక్క పీసూ చూపెడుతున్నాడు షిరాజ్‌మల్ గోపాలానికి బాగా తెలుసు — ఆ పీసులలో కళ తక్కువా, ఖరీదెక్కువా అని. కాని—షిరాజ్‌మల్ అదంతా ఆర్టే అంటూ ఒక్కొక్క పీస్‌నీ తనే మెచ్చుకుంటున్నాడు.

కష్టపడి—పళ్ళు పైకి పెట్టి షిరాజ్‌మల్ చేసిన దరహాసానికీ, అతనందించిన కూల్‌డ్రింక్‌కీ రుణపడి ఉండటం యిష్టం లేక — అరవై రూపాయలు చెల్లించి ఒక చిత్రమైన పీస్ తీసుకున్నాడు గోపాలం.

ఆ పీస్ చూడగానే గోపాలంలో ఒక భావం కదిలింది.

మగవాడిని ప్రేమించినంత మాత్రాన స్త్రీ అతని అంత స్వేచ్ఛనీ హరించే ప్రయత్నాలు చెయ్యకూడదు. అతనికి కొంత జీవితం మిగల్చాలి. అప్పుడే ఆ ప్రేమ పదికాలాలు జీవిస్తుంది.

ఆర్ట్‌లో ఉన్న అద్భుతమైన గుణం యిదే. ఆ పీస్ తయారు చేస్తున్నప్పుడు ఆర్టిస్ట్ మనసులో, అతని ప్రయత్నాలలో ఏ ఉద్దేశాలున్నాయో? ఆ పీస్‌ని చూసినప్పుడు మాత్రం గోపాలానికి ఒక సత్యం

ప్రేమలో ప్రమాదం

స్ఫురించింది.

ఇదే భావం శ్యామలలో మెదలాలని కోరుకున్నాడు గోపాలం. అలా జరిగి—ఒక్కసారి ఆమె చేసిన పొరపాట్లు తెలుసుకుని—కళ్ళు తెరచి తనకు యీ బంగారు సంకెళ్ళనుంచి కొంచం విముక్తి కలిగిస్తే ...అలా ఆశపడ్డాడు.

ఆ క్షణాలలో అతను — ఆర్ట్ అనేది అద్దం లాటిదనీ—అందులోకి ఎవరు తొంగి చూస్తే వారి భావాలే ప్రతిబింబిస్తాయనీ—మరచిపోయాడు.

ప్యాక్ పట్టుకుని కారు దగ్గరకి వచ్చాడు గోపాలం

'హలో షేక్స్‌పియర్...' చనువుగా పిలుపు.

భుజం మీద చెయ్యి పడింది.

బాధగా చూశాడు గోపాలం.

'నువ్వు కనిపించి ఎన్నాళ్ళయిందో తెలుసా?'

గోపాలం మౌనంగా ఉండిపోయాడు.

హఠాత్తుగా గొప్పవాడై పోయిన మనిషికి — పూర్వాశ్రమంలోని స్నేహితులూ స్నేహాలూ విచిత్రమయిన చిక్కులు తెచ్చిపెడతాయి. అవతలవాళ్ళు అంతస్తులు మరచి ఆప్యాయంగా పలకరించినా— ఆ ఆప్యాయతని వీళ్ళు స్వీకరించనూ లేరు, ప్రసాదించనూ లేరు.

'శ్యామల ఎంత అందమయినదయినా— మరీ యింతగా మారిపోకూడదు. కొత్త కాపురం — కొత్త కుండలో నీళ్ళలా తియ్యగా ఉంటుందనుకో కాని — మరీ ఎక్కువగా తీపితింటే అతిత్వరగా మొహం మొత్తుతుంది.'

'అదేమీ కాదులే.'

'మరి? పాత స్నేహాలూ, స్నేహితులూ— అన్నిటినీ మరచిపోయేంతగా నిన్ను లోబరుచుకున్న విషయం ఏమిటి?'

'.........'

'స్నేహాలూ, స్నేహితులూ— జీవితంలో వరాలు గోపాలం. మనిషిలోనూ, పరిస్థితులలోనూ ఎటువంటి మార్పులొచ్చినా— స్నేహాలను చెక్కుచెదరకుండా ఉంచుకోగలిగినవాడు ధన్యజీవి స్నేహం విలువ తెలిసినవాడెవడూ వాటిని నిర్లక్ష్యం చెయ్యడు'

నిజాలని కాదనేశక్తి మంచిమనుషులకి ఉండదు. గోపాలానికీ లేదు. కొన్ని పరిస్థితులలో ఆత్మరక్షణకి మౌనాన్ని మించిన కవచం మరొకటుండదు అనుభవపూర్వకంగా ఆ సత్యాన్ని తెలుసుకుంటున్నాడతను.

'ఒక్కసారి— మనమిత్ర చతుష్టయం కలుసుకోవాలి కొన్ని గంటలు...'

గోపాలం యిరుకులో పడ్డాడు.

మోహన్ ఆహ్వానానికి అర్థం తెలుసు. కాని—బ్రిడ్జ్ క్లబులుముందు కొన్నిగంటలు గడిపి— దాదాపు అర్థరాత్రి యిల్లు చేరితే— శ్యామలకి ఏం సంజాయిషీ యిచ్చుకోవాలి?

విచిత్రమైన తన జీవితంలో — స్వేచ్ఛ అనేది శూన్యం పైవాళ్ళకి తను ఎంత సుఖపడుతున్నట్లు కనిపిస్తాడో— నిజానికంత చికాకుగా ఉంది జీవితం.

'విశ్వానికి కథలపోటీలో మొదటి బహుమతి వచ్చినట్లు టెలిగ్రాం వచ్చింది. నేను నీకోసమే బయలుదేరాను విశ్వం చిన్న పార్టీ యిస్తున్నాడు. నిన్ను ఎలాగయినా తీసుకురమ్మని కోరాడు'

'ఏం? తను రాకూడదా?'

'సారీ బ్రదర్... నీమీద చాలా అపోహలేర్పడిపోయాయి మనవాళ్ళకి. వాటిని నిర్మూలించడానికైనా నువ్వొక్కసారి వచ్చి తీరాలి.'

బంగాళదుంప-పెరుగు-పచ్చడి

కావలసిన వస్తువులు —కొలతలు (నలుగురికి)

బంగాళదుంపలు	—115 గ్రా
పెరుగు	—225 మిల్లీ లీటర్లు
మిరప్పొడి	—5 గ్రా
ఉల్లిపాయలు	—15 గ్రా.
ఉప్పు	—సరి పడినంత

పద్ధతి —

బంగాళ దుంపలు మెత్తబడే దాక ఉడకనిచ్చి తొక్కలుతీసి ముక్కలు కోసుకోవాలి

పెరుగులో మిరపపొడి, ఉప్పు, తరిగిన ఉల్లిపాయ ముక్కలువేసినున్నగా కలుపుకోవాలి తరిగిన బంగాళ దుంపముక్కలు అందులో వేసుకోవాలి జీలకర్ర పొడిగాని, తరిగిన కొత్తిమీర గాని చల్లుకోవాలి. —కూ. రా.

'నా గురించి అపోహలా?' నివ్వెర పోయాడు గోపాలం.

'ఆహాఁ. అంతే. ఒకసారి విశ్వం వచ్చి– కథలగురించి ప్రస్తావించబోతే చాలా విముఖంగా ప్రవర్తించావుట.'

జ్ఞాపకం వచ్చింది గోపాలానికి.

ఇక కథలు వ్రాయనని — శ్యామలకి వాగ్దానంచేసి ఏన్నాళ్లో కాలేదప్పటికి. మనస్సు యింకా ఆ బాధకి కొంచమయినా అలవాటు పడలేదు. రచనా వ్యాసంగంకూడా ఓవిధమైన వ్యసనమే మెదడులో బరువు దింపుకోనంతసేపూ ఎంత బాధ!

అటువంటి బాధ అనుభవిస్తున్నప్పుడు విశ్వం—ఏదో కథ పట్టుకుని చదివి అభిప్రాయం చెప్పమన్నాడు. అప్పటికింకా అతను ప్రాథమిక దశలోనే ఉండేవాడు

ఏంతలో ఎంత ఎదిగిపోయాడు!

నిర్విరామంగా కృషిచేసి ఉంటాడు. కృషి ఎప్పుడూ ఫలితాన్నిచ్చి తీరుతుంది— త్వరగానో, ఆలస్యంగానో.

ఇప్పుడు— ఏమయినా పార్టీకి హాజరై తీరాలి తనమీద ఏర్పడిన అపోహలను చెదర గొట్టుకుందుకు కాదు. విశ్వాన్ని అభినందించేందుకు ఆనాటి తన ప్రవర్తనకు అపాలజీ చెప్పుకుందుకు

'కమిన్...కారు యింటిదగ్గర వదిలేసి వచ్చేద్దాం—'

'ఇంటికి వెడితే— మళ్లీ...'

'తిరిగిరానని సందేహమా?' పౌరుషం వచ్చేసింది గోపాలానికి నిజానికతనాక్షణాల్లో అనుకుంటున్న దేమిటంటే—ఇంటికి వెళ్ళి— కాదూ, ఖరీదైన డ్రెస్ వదిలేసి, మునుపటి గోపాలం అయి— తిరిగివచ్చి పాత కంపెనీలో హుషారుగా పాల్గొందామని పరిస్థితులూ, వాతావరణమూ అనుకూలంగా ఉంటే శ్యామలతో తను ఈ రాత్రి ఆలస్యంగా వస్తానని చెప్పడం...అది

'ఉహూఁ. ఇంకా అంత అస్వతంత్రుడిగా పరిగణించడంలేదు. నిన్ను ఆలస్యం ఔతుందేమో అని—'

'సరే ..పద ఇంటికి వెళ్లొద్దులే.'

కారు— హైవే వైపు మళ్లించాడు గోపాలం.

'డ్రైవింగ్ బాగానే నేర్చుకున్నట్లుంది' కాంప్లిమెంట్ చేస్తున్నట్లు అన్నాడు మోహన్.

'నీ ప్రాణాలకేం ఫరవాలేదు. ఇంకా నా మీద విశ్వాసం చాలకపోతే వెనక సీట్లోకి వెళ్ళి కూర్చో.'

'నీ సామర్థ్యం మీద నా కెప్పటికీ విశ్వాసం ఉండి తీరుతుంది.'

హఠాత్తుగా బ్రేక్ వేశాడు గోపాలం.

'ఎందుకని ?'

'వాడు మా కారు డ్రయివరు. సమయానికి కనిపించాడు.'

కారు దిగి—డ్రయివర్ని పిలిచి ఏవో చెప్పాడు.

గోపాలం, మోహన్ కాలినడకను బయలు దేరారు.

విశ్వం రూము అక్కడికి అట్టే దూరం లేదు.

పదినిముషాల నడకతో విశ్వం గదికి చేరుతున్నారు.

ఒక్క ముక్కలో ఆ వాతావరణం గురించి చెప్పాలంటే — సర్వాలంకారాలూ చేసుకుని ప్రాతలకోసం ఎదురు చూస్తున్న స్టేజీలా ఉంది విశ్వం రూము. మంద్రంగా ఇంగ్లీషు సంగీతం ప్రసారమౌతోంది.

పెద్ద రౌండ్‌టేబుల్ మీద—ప్లేట్లు. వాటిని కప్పుతూ సిల్కు గుడ్డలు. టేబులు మధ్యగా మధు పాత్ర.

గోపాలం ఆ గదిలో అడుగు పెట్టేసరికి ఒక్కసారిగా రెండు కంఠాలు 'వెల్‌కమ్ టు గోపాలమ్ ద గ్రేట్—' అని అరిచాయి ఆనందంగా.

అతనికి సిగ్గేసింది.

తాను ఎంత దూరం అయిపోయినా—వాళ్ళు మాత్రం అప్పటి అంత సన్నిహితంగానూ ఉన్నారు!

నిజమయిన స్నేహం నీడవంటిది. అనుక్షణమూ మనిషి ననుసరిస్తూనే ఉంటుంది —అతను గమనించినా మానినా.

నీడనుంచీ, నిజమయిన స్నేహంనుంచీ విడిపోవడం ఎవరితరమూ కాదేమో!

'కంగ్రాట్స్ మై డియర్ విశ్వం ఫర్ యువర్ అచీవ్‌మెంట్. విష్ యు మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది యీవెంట్.'

'థాంక్స్. నువ్వు పార్టిసిపేట్ చేసి ఉంటే—యీ పార్టీ యిద్దరమూ కలిసి యిచ్చేవాళ్ళం.'

'అదేమీ కాదులే.'

గాజుగ్లాసులు గాలిలోకి లేచాయి.

మధు సేవ సాగుతూంది.

ఛీర్స్ చెప్పుకున్నారు. ప్రతిగా గాజు గ్లాసులు గలగల లాడాయి.

డైనింగ్ ఉపక్రమించారు.

చిప్స్ నములుతూ అడిగాడు విశ్వం— 'గోపాల్ ; నువ్వు కథలు రాయడం మానేశావేం ?'

గోపాలం తాగిన మాట వాస్తవమే కాని —స్మిమితం తప్పేస్థితికి వెళ్ళిపోలేదు.

నిజం చెప్పకుండా నిగ్రహించుకో గలిగాడు వకొంతంతో.

'చెప్పు గోపాలం. నువ్వు గొప్పవాడివైనమాట వాస్తవమే కాని. కథలురాయడం బిలో డిగ్నిటీ ఏమీకాదుగా ?'

'ఛఛ...అటువంటి దేమీకాదు.'

'మరి ?'

'ఏమిటో అలా గడిచి పోతోందంతే. కంపెనీ వ్యవహారాలూ గట్రా కొత్త కదా ? మెదడు పెట్టి నేర్చుకోకపోతే ... చాలా నష్టం—'

నిజానికి కంపెనీ వ్యవహారాలో తను ఊడ బొడిచేసిందేమీ లేదు. కిందవాళ్ళు రకరకాలుగా పరీక్షలుచేసి కాగితాలు తయారు చేసి పంపితే కంట్రాక్టులమీద ఓసంతకం గీకి పారెయ్యడం, అంతే. కంట్రాక్టుల తాలూకు కండిషన్లయినా చదివే ఓపిక ఉండదు.

'వివాహం విద్యానాశాయ. శోభనం... సర్వనాశాయ...అలా కాదుకదా ?'

'కాదులే.' తేలిగ్గా నవ్వేశాడు గోపాలం.

'ఏమో, నిన్ను చూస్తూంటే అదే అనుమానంగా ఉంది. పెళ్ళయిన తొమ్మిది నెలలకి తండ్రి అయిపోవడం — కథలు రాయకపోడం—రమ్మనీ, స్నేహితులనీ మరచిపోడం...' నిషాలో వళ్ళు తెలియకుండా మాట్లాడుతున్నాడు విశ్వం. కథకి మొదటి బహుమతి రావడం ఒక నిషా...తరువాత... అతను తాగి ఉన్నాడు.

'ఇప్పుడు సాహిత్యంలో కొత్త ప్రయోగం ఏమిటో తెలుసా గురూ ?'

'ఏమిటి ?' అనాయకంగా అడిగాడు. గోపాలం.

'ఇద్దరూ, ముగ్గురూ కలిసి ఓ కథను తయారు చెయ్యడం.'

'ఒక్కకథకి యిద్దరూ ముగ్గురూ రచయిత లెందుకు ?'

'అదో వావెల్టీ. అంతే. ఫరవాలేదు. ఇద్దరేసీ ముగ్గురేసి రాసిన కథలు బాగానే పాప్యులర్ ఔతున్నాయి.'

రమ్మీ టేబులు రడీ అయింది.

'ఇవాళ ఫైవ్ అండ్ టెన్—ఇంటర్నేషనల్. అలా అయితే సెలిబ్రేషన్ కళ కడుతుంది.'

'కానివ్వండి—' అంటూ కార్డ్సు కట్ చేశాడు గోపాలం.

ఆట సాగుతోంది. మధ్యేమధ్యే పానీయం.

పెద్దగా ఎవరినీ వరించడంలేదు విజయలక్ష్మి. లక్ష్మి తన చంచల స్వభావాన్ని ప్రదర్శిస్తూ అటూయిటూ చేతులు మారుతోంది.

'కథలు రాయడం మరిచి పోయినా— కార్డ్సు మరచిపోలేదు గోపాల్—' డ్రాప్ చేసిన విశ్వం—గోపాల్ కిందముక్కని తీసి టి. సి, డి. సి. పెడుతూంటే అన్నాడు.

'ఎవరన్నారు నేను కథ్రలాయడం మరచిపోయానని ?'

'పోనీ, ఒకథ రాసి విశ్వం ముఖాన పారెయ్యరాదూ ?' అన్నాడు మోహన్.

'నిజమే గోపాలం. నీ కథలు చదివి చాలాకాలం ఐపోయింది. చక్కని ప్రేమకథ ఒకటి రాసి పత్రికల తుప్పు వొదలగొట్టు—' ప్రసాద్ ఉవాచ.

'రాస్తాను.' అన్నాడు గోపాలం.

గడియారం—గంట కొట్టింది—టైము రెండున్నర.

'వెరీగుడ్. ఇద్దరం కలిసిరాద్దాం, గోపాలం అండ్ విశ్వం...ఆ పేరుతో, ఏం?'

గోపాలం సమాధానం చెప్పకుండా ప్యాక్ లోంచి కార్డు తీశాడు; అల్ కౌంట్ పేక కాస్తా డిక్ అయింది.

'కమాన్ గోపాలం...లాస్ట్ రౌండ్... ఈ గ్లాసు తీసుకో. మనం జంటగా కథలు వ్రాయబోయే కార్యక్రమానికిది శుభారంభం.'

గ్లాసు ఖాళీచేసి—సిగరెట్ అంటించాడు గోపాలం.

అతని సిగరెట్‌తోనే తన సిగరెట్టూ అంటించుకున్నాడు విశ్వం.

'ఛాలెంజ్ చేసే ప్లాటుంది గోపాలం, మొదటి సగమూ నేను వ్రాస్తాను. రెండవ సగం నువ్వు వ్రాయాలి. నా భాగం చెప్పేదా?'

'ఊఁ...'

'అందమైన—కథలు రాసే అబ్బాయి ఉంటాడు.'

'అందమైన అనేది కథలకు చెందిన విశేషమా? అబ్బాయికా?'

'రెండిటికీని.'

'ఊఁ. కానియ్...'

'చాలా అందమైన అమ్మాయితో అతనికి పెళ్ళవుతుంది—'

'నాచురల్లీ...'

'నే నొప్పుకోను—' కలుగజేసుకున్నాడు మోహన్. 'అందమైన అబ్బాయిలకి అందమైన అమ్మాయిలతో పెళ్ళి అయ్యే ప్రాబబిలిటీ అతి తక్కువ కావాలంటే ఏ జంటనైనా చూడండి' మోహన్ ఎకామిక్సనే ఎమ్మే స్టాటిస్టిక్స్‌లో చేరాడు.

'అవి జీవితాలు. ఇవి కథలు—' అన్నాడు విశ్వం.

'కథలు జీవితాలకి దగ్గరగా ఉండాలిగా?' ప్రశ్నించాడు ప్రసాద్.

'జీవితాలే కథలయితే సాహిత్యం చప్పగా తయారవుతుంది. కళ—జీవితంలోని మెరుపులని బయటకు లాగేదిగా ఉండాలి. అందుకే కథలు — లాటరీలో ప్రైజురాని వాళ్ళగురించి కాక—ప్రయిజు వచ్చినవాడి గురించే చెప్తూంటాయి సాధారణంగా.'

'కథ కానియ్ విశ్వం—' అడిగాడు గోపాలం.

అతను ఆత్రుత పడుతున్నాడు. విశ్వం చెబుతున్నది తన కథ కాదు కదా అన్న అనుమానం అతన్ని పీక్కుతింటూంది.

'పెళ్ళయ్యాక—ఆమె అతన్ని అడుగుతుంది—ఇక కథలు వ్రాయొద్దని—'

'ఎందుకని?'

నవ్వాడు విశ్వం. 'నా భాగం అంతవరకే. ఇక ముగించవలసింది నువ్వు నువ్వూ రచయితవేగా? అందుచేత...'

'ఏదో కారణం ఉండి ఉండాలి లేకపోతే ఆమె అలా అడగదు.'

'నిజమే. సరి అయిన — బలమయిన కారణం ఉండితీరాలి. ఎటొచ్చీ అది ఏమిటనేదే మరం—సారీ—నువ్వు ఆలోచించాలి. ఆమెచేత చెప్పించే కారణం సమంజసమైనదయి ఉండాలి అప్పుడే కథకి పటుత్వం ఏర్పడుతుంది'

'ఔను. కాని...'

'ఏమిటి నీ సందేహం?'

'ఆడవాళ్ళు...ముఖ్యంగా — అందమైన అమ్మాయిలు చిత్రంగా ప్రవర్తిస్తారు. వాళ్ళ ఆలోచనావైఖరి ఒకపట్టాన అర్థం కాదు.'

'ఆడవాళ్ళ గురించి నావన్నీ ఊహలే తప్ప... నిజాలు నాకు తెలియకపోవచ్చు. బ్రహ్మచారిని కదా? అందుకే ముగింపు నీకు వదిలిపెట్టడం: పెళ్ళయినవాడివీ తండ్రివీ కనుక — కథ ముగింపు నీకే వదిలేశాను.'

'అది సరే, నువ్వేమాలోచించావ్?'

'నేనేమీ ఆలోచించలేదు' అన్నాడు విశ్వం.

'ఇంపాసిబుల్. రైటర్‌గా నన్ను మోసం చెయ్యలేవు మొదటిభాగం తీసుకున్నా — ముగింపు గురించి తప్పకుండా ఆలోచించి ఉండాలి నువ్వు. నీ ఆలోచనలో ఆ కథ ముగింపేమిటో చెప్పాలి.'

'నాకంటే అనుభవజ్ఞుడివైన రచయితవి నువ్వు నా ఆలోచనల ప్రభావం నీమీద ప్రసరిస్తే— అది నీ సమర్థతకు అడ్డు పడవచ్చు. కథ చెడిపోడం నా కిష్టం లేదు.'

'సరే.'

మరొక అరగంట ఆడాక — అందరికీ ఆవలింతలు ప్రారంభించాయి. ఇస్పేటూ ఆఠీనూ ఒకలాగే కనిపించడం మొదలు పెట్టేసరికి గడియారం మూడున్నర అని హెచ్చరించింది.

'గోపాలం... ఇప్పుడు ఇంటికేం వెడతావు' ఇక్కడే పడుకోరాదూ?'

'వద్దు.. ఫరవాలేదు.'

'నిన్ను బలవంతపెట్టం. పెళ్లయినవాళ్ల కట్టడిగురించి మాకేమీ తెలియదు

తెద...నిన్ను దిగవిడిచి వస్తాం.'

'అవసరంలేదు. నేను వెళ్ళగలను—'

గోపాలం బయటకు వచ్చాడు.

వెన్నెల చక్కగా ఉంది.

నిర్మానుష్యమైన నగరవీధులలో—అలా ఒంటరిగా— వెన్నెలలో నడక సాగిస్తున్న గోపాలంలో ఆలోచనలు చెలరేగాయి.

ఈ బంగారు బందిఖానా వొద్దు. మనిషికి కావలసింది— అంతస్తు, ఐశ్వర్యమూ— అవేవీ కావు. స్వేచ్ఛ కావాలి.

ఒకసారి పోగొట్టుకున్న స్వేచ్ఛను తిరిగి పొందడానికి చాలా మూల్యం చెల్లించవలసి ఉంటుంది.

ఏమయినా సరే — తను యిక స్వతంత్రంగా గడుపుతాడు.

నారాయణరావు గురించీ శ్యామలగురించీ తన జీవితం ఎదగకుండా మరమేకుల వటంలో బిగించుకోడం యిక తన తరం కాదు.

శ్యామలకిచ్చిన వాగ్దానాన్ని వెనక్కి తీసుకుని అయినాసరే తను మళ్ళీ కథలు వ్రాస్తాడు. యాంత్రికంగా సాగుతున్న జీవితంలో అవే కొంత ఊరటనిస్తాయి.

'కీర్తి'ని రుచిచూపిన మనిషి తాను. ఆ దాహం తీర్చుకుంటూ ఉండకపోతే జీవితం అతి త్వరలోనే ఎండిపోతుంది. అప్పుడప్పుడు వెనక్కి తిరిగి చూసుకుందుకు జీవితంలో మెరుపులుండాలి. అటువంటి మెరుపులు సృష్టించుకోకుండా ఉండలేడు తను. దీన్ని బలహీనత అన్నా సరే.

శ్యామల ప్రేమకంటె — మామగారి ఆదరంకంటె — గడుపుతున్న ఖరీదయిన జీవితంకంటె ఆ మెరుపులు ఎంతో ఎక్కువ విలువైనవి. తన శక్తి సామర్థ్యాలతో సృష్టించుకునే ఆ మెరుపులు తనకి అమూల్యాలు.

రేపు — తను — శ్యామలకిచ్చిన వాగ్దానాన్ని వెనక్కి తీసుకుని — మళ్ళీ రచన ప్రారంభిస్తాడు.

గోపాలం పడుకోబోయే ముందు కూడా ఆ నిర్ణయాన్ని మరోసారి మననం చేసుకున్నాడు.

* * *

గోపాలం లేచేసరికి పది గంటలైంది.

అతను కళ్ళు తెరిచేసరికి—అతని ఎదురుగా కనిపించింది శ్యామల.

ప్రేమలో ప్రమాదం

'గుడ్ మార్నింగ్ గోపాలం. ఇవాళ... వెడ్డింగ్ యానివర్సరీ.'

'అవును శ్యామలా!'

'డిన్నర్‌లోకి ఏం స్పెషల్స్ చేయించేది?'

'నీకు తెలియని యిష్టాలేమున్నాయి నాకు?' కొంచెం ఆగి అన్నాడతను.

'నీ కిష్టమైనవి చేయించు శ్యామలా!'

'రాత్రి—చాలా ఆలస్యంగా పడుకున్నట్లున్నావు!'

'ఔను శ్యామలా!...' నిజం చెప్పాలా వద్దా అని ఆలోచిస్తూనే అసంకల్పితంగా అనేశాడు. 'రాత్రి—మిత్రులతో కలిసి...'

'నాకు తెలుసు గోపాలం. ఇవాళ...' వాక్యం పూర్తి చెయ్యకుండానే వెళ్ళిపోయింది శ్యామల.

అరగంటలో తయారయ్యాడు గోపాలం.

డ్రయివర్‌ని పిలవబోతూంటే శ్యామల వచ్చి— 'ఇవాళ ఆఫీసుకి రావద్దన్నారు మిమ్మల్ని. ఆయనకి జ్ఞాపకం ఉంది— యివాళ మన వెడ్డింగ్ యానివర్సరీ డే అని.' అంది.

గోపాలానికి ఆ స్వేచ్ఛ అంత రుచించలేదు. కారణం—అది ఒకరిచ్చినది. తను తీసుకున్నది కాదు.

తన గదిలోకి వచ్చి ఆలోచిస్తూ కూర్చున్నాడు.

సప్పరూ, నిద్రా ... అన్నీ అయ్యేసరికి సాయంత్రం నాలుగు గంటలయింది.

శ్యామలకోసం చూశాడు.

'అమ్మగారు కారు తీసుకుని షాపింగ్‌కి వెళ్ళారు బాబూ!'

కొంచెంసేపు గార్డెన్‌లో తిరిగాడు — ఆలోచిస్తూ.

అతని ఆలోచనలలో— శ్యామల, మామగారు... తన గతజీవితం, వర్తమానం ... కథ ముగింపు. అన్నీ చోటు చేసుకున్నాయి.

మెల్లగా చీకటి పడింది.

కొంచెం సేపటికే పెద్ద ప్యాకెట్‌తో కారు దిగింది శ్యామల.

ఎనిమిదిగంటల ప్రాంతంలో డిన్నర్‌కి పిలిచింది గోపాలాన్ని.

భోజనం అయ్యాక— 'వెన్నెల చాలా బాగుందని— మేడమీద పక్కలు వేయించాను. నీకు వెన్నెలంటే ఎంతో యిష్టం కదూ గోపాలం?' అంది.

గోపాలం ఒంటరిగా మేడమీదకు నడిచాడు. సగం మెట్లు ఎక్కాక శ్యామల కందించవలసిన కానుక గురించి జ్ఞాపకం వచ్చింది. క్రిందకు దిగి— అది తీసుకుని మీదకు వెళ్ళాడు.

బాల్కనీలో వేశారు బెడ్స్.

వెన్నెలా, తెల్లదుప్పట్లూ పోటీ పడుతున్నాయ్. పరుపులమీది మల్లెమొగ్గలు విచ్చుకుంటూ సువాసనలు విరజిమ్ముతున్నాయి.

శ్యామల అభిరుచిని అభినందించకుండా ఉండలేకపోయాడు. తొమ్మిది దాటుతూంటే...

విశాఖ సంపెంగల వాసనలు వెంటబెట్టుకుని వచ్చింది శ్యామల;

మల్లెపూవు రెక్కపాటి చీర కట్టుకుంది. మృదువుగా...తెల్లగా ఉందా చీర. ఆ చీరలో శ్యామల అందం తెరమరుగున పాలరాతి బొమ్మలా అద్భుతంగా ఉంది. తలంటు జుత్తు విచ్చిన్నమైన పరిమళా లీనుతోంది.

అతనిపక్కన కూర్చుని చేతిలోకి చెయ్యి తీసుకుని మెల్లగా అంది శ్యామల. 'గోపాలం! నీకు నేనంటే ఎంత ప్రేమ!'

ఆశ్చర్య పడుతున్నట్లు చూశాడు గోపాలం.

'నిజంగా!' ఇవాళ నేనొక పందెం గెలిచాను తెలుసా?'

'ఏమిటి?' అడిగాడు.

'మెల్లగా చెప్తాను. ఈ సంవత్సరం పాటూ నిన్ను చాలా శ్రమపెట్టాను కదూ?'

'ఏ విషయంలో?'

'కథలు వ్రాయొద్దని వాగ్దానం తీసుకుని.'

గోపాలం మౌనం దాల్చాడు.

'నేను చాలా నేరంచేశాను. క్షమించవూ?'

'ఛ! దీనిలో క్షమించడాని కేముంది?'

'నేను—మామూలు ఆడదాన్ని గోపాలం. నీవంటి ఉన్నతుడికి తగను'

'ఏడుస్తున్నావా శ్యామలా! ఇవాళ... నీకేమైంది?'

'నన్ను శిక్షించు గోపాలం. అప్పుడే నాకు తృప్తి. ఒట్టి అసూయాపరురాలిని

నేను.'

'అర్థం కావడంలేదు శ్యామలా !' ఆమె కన్నీళ్ళు కొనగోటితో మీటాడు.

'క్రిందటేడు... నీ దగ్గర ఎందుకు వాగ్దానం తీసుకున్నానో తెలుసా ?'

'తెలియదు.'

'అయినా నాకు వాగ్దానం చేశావు! అంత ప్రేమ నేనంటే. కాని...నేనే నిలుపుకో లేక పోయాను. స్వార్థపరురాలినై పోయాను.

నేను అసూయపడ్డాను గోపాలం. అసూయపడ్డాను. నీకంతా చెప్పేస్తాను. ఆ రోజుల్లో — నువ్వంటే వెర్రిప్రేమ. నీకోసం అభిమానులమంటూ రకరకాల అమ్మాయిలు వచ్చేవారు. నవ్వకు గోపాలం. నేను భయపడేదాన్ని, నీ హృదయం వాళ్ళెక్కడ కరువౌతుందో అని! అది ఒక కారణం.

కథలు రాసేటప్పుడు — రెండుసార్లు పిలిస్తే తప్ప పలికేవాడివికావు.

అంతటి ఏకాగ్రత నాకు భయంగొల్పేది.

నిన్ను ప్రేమించినన్నాళ్ళూ నాకు నీ గురించి ఏ సందేహాలూ ఉండేవికావు. అదేమిటో—నిన్ను పెళ్ళి చేసుకున్నాక నీమీద అనుమానాలు రేకెత్తించేవి నీకథలు! ఒక్కొక్క కథలోని అమ్మాయినీ ఏకాంతంలో తలుచుకుని కుమిలిపోయేదాన్ని— ఆ అమ్మాయి సజీవురాలేమో అని.

నిన్నభినందించడానికి మొదటిసారి వచ్చినప్పుడు నాతో వచ్చిన రమణి జ్ఞాపకం ఉందా ? రమణికి ప్రేమలో రవంతయినా నమ్మకంలేదు. పట్టి పురుషద్వేషి. ఆడవాళ్ళు పూలని, మగవాడు తొట్టితుమ్మెదని వాదించేది. ప్రేమపట్ల విపరీతమైన హేళన అభిప్రాయాలు ప్రకటించేది.

ప్రేమకోసం ఏత్యాగానికయినా సిద్ధపడతానని నేనంటే—ఆమె పందెం కట్టింది. ఏడాదిపాటు నీచేత కథ రాయించకుండా ఉండగల్గితే నిజంగా ప్రేమకి శక్తి ఉందని అంగీకరిస్తుందట.

రమణితో పందెం గెలిచాను గోపాలం. కాని...' వెక్కివడసాగింది శ్యామల.

'శ్యా...మ...లా' ఆమె తలను తన వడిలోకి తీసుకుని మృదువుగా ఆమె కన్నీలు తుడిచాడు గోపాలం.

'నేను ఓడిపోయాను గోపాలం ... నీ ముందు...నీ ప్రేమముందు ... చిత్తుగా ఓడిపోయాను...'

'ఫరవాలేదు శ్యామలా ! నువ్వూ నేనూ యుద్ధరంకాడు. మనలో మనకి గెలుపూ ఓటమీ ఏమిటి ?'

'అదికాదు. సంవత్సరంపాటు నిన్నెంత కష్టపెట్టానో తలుచుకుంటే తల బ్రద్దలై పోతోంది. నేను నీచురాలిని గోపాలం. నిన్ను బాధపెట్టాను. తెగ బాధపెట్టాను.'

'ఆవేశపడకు శ్యామలా ! జరిగినదానిలో నీనేరం చాలా తక్కువ. అసలు నేను బాధపడవలసినదేం జరిగిందని ?'

'నువ్వు మనిషివికాదు గోపాలం. దేముడివి. క్షమామూర్తివి.'

'కథల్లోలా మాట్లాడుతున్నావు శ్యామలా !'

'నీ కథలు చదివాక — నాకూ కొంచం మెదడు వికసించింది. ఎంత చక్కగా రాస్తావు గోపాలం !'

గోపాలం ఆశగా ఆమెవంక చూశాడు.

'ఇవాళ నీకు చాలా చక్కని కానుక తెచ్చాను గోపాలం. నేను చేసిన నేరానికి నిష్కృతి...'

శ్యామల వెళ్ళి పెద్దప్యాక్ తీసుకు వచ్చింది.

గోపాలం తను తెచ్చిన ప్యాకెట్ విప్ప సాగాడు.

కానుకలు బయట పడ్డాయి.

'చూడు గోపాలం...ఇది ఖరీదైన పేపర్ ప్యాడ్. ఇది మౌంట్ బ్లాక్ ఫౌంటెన్ పెన్ ...వీటిని వినియోగించే అర్హత నీకే ఉంది.'

'థాంక్స్. ఈ ఆర్ట్ పీస్‌లో అందం నీకోసం. నీ అందంతో తులతూగగలిగే కానుక—ఎన్ని ఆర్ట్ సెంటర్లు తిరిగినా కనుపించలేదు.'

'నాకు తెలుసు గోపాలం, నీ హృదయం...' అతనికి అతిదగ్గరగా జరిగిందామె. 'నేనంటే నీకంత ప్రేమ.'

జాబిల్లి నవ్వుకున్నాడు—వెర్రి కాకపోతే పెళ్ళయి రెండేళ్ళయాక యీ ప్రేమ లేమిటి ? సరదాగా దెబ్బలాడుకోకుండా— అని.

(అయిపోయింది)

డిటెక్టివ్ సీరియల్



జరిగిన కథ

రాయం, రంగనాథం ఇద్దరూ రచయితలు. ఒక డిటెక్టివ్ నవల రాయాలనుకున్నారు రాయ డానికి ఒక స్థలం కావాలి గనక 'హాంటెడ్ హౌస్'లో ఒక గది అద్దెకి తీసుకున్నారు అక్కడ నవల రాయడం ఆరంభించారు పాత్రల పేర్లన్నీ హాంటెడ్ హౌస్లో పనిచేసేవారి పేర్లే పెట్టేశారు. వారు రాస్తున్నట్టుగా— వకుళాదేవి హత్య నిజంగా జరిగిపోయింది ఎస్సయ్ భోలానాథ్ పరిశోధన ఉపక్రమించాడు రాస్తున్నది యథాతథంగా జరగ డంతో ఇద్దరూ భయపడిపోయారు వకుళాదేవి బ్రతికే వుందని, హత్య మరింకెవరిదో అని తెలిసింది

6

స్నేహితు లిద్దరూ చెక్క కూర్పు చేసిన గోడకు గుచ్చుకున్న బాకును చూసి ఆశ్చర్యపోయారు.

'ఈ చెక్కలోనే యీ బాకు యింత లోతుగా గుచ్చుకుందే ... ఇక ... నీలోనో నాలోనో అయితే......!!' అంటూ ఆగాడు రంగనాథం.

'నీలోనో నాలోనో అయితే, పిడిలోసహా లోపలకు దిగిపోయేది.' అన్నాడు రామం.

'ఇది మనకో హెచ్చరిక — బెదిరింపు 'హ్యాండ్స్ ఆఫ్ అంటున్నాడు హంతకుడు.'

'అవును; వాడి సందేశం నిర్మొహ మాటంగా, నిస్సంకోచంగా— అసందిగ్ధంగా చెప్పాడు. ఇహ మనం నిర్ణయించు కోవాలి.'

'ఇప్పుడేం చెయ్యాలి ?' ఆలోచన సాగిం చాడు రామం. తీవ్రంగానే ఆలోచించాడు— చాలా సేపు.

'ఈ హంతకుణ్ణి పట్టుకోవటం మనవల్ల గాదు. పైగా ప్రాణమోసం.'

'నాకా—నీకా!' అన్నాడు రంగనాథం.

'బహుశా నీకూ—తర్వాత నాకూ; మొత్తా నికి వెనకో—ముందో యిద్దరికీ కనక మనకీ అపరాధ పరిశోధనా వద్దు, నవలా రచనా వద్దు పద తోకముడిచి వెళ్ళిపోదాం.'

'ఎల్లారా మనకి తోక లేదుగా. పైగా వెళ్ళొద్దన్నా ఎస్సయ్ భోలానాథ్ వదిలి పెట్టడు, కనక వుందాం ఎట్లాగో వుంటున్నాంగా ఊరికే కూర్చుని ఏం చేస్తాం? అందుకు హంతకుణ్ణి పట్టు కోవటానికి ప్రయత్నిద్దాం.'

అంతలోనే మోహనాంగి వచ్చింది— రెండు తలుపులు తెరుచుకుని. లేకపోతే ఆ దర్వాజాలో పట్ట .

'ఉన్నారా! ఏదో తీవ్రంగా ఆలోచిస్తు న్నట్లున్నారూ? చెప్పండి ఇంతకూ హంతకు డెవరయి వుంటారు యింతమందిలో ?'

రంగనాథం 'మీరూ' అన్నాడు — ఆ వినుగులో. తర్వాత మళ్ళీ 'ఎప్పుడంటే, హత్య జరిగిన సమయంలో మీరొక్కరే మెలకువ వున్నది మీరు హత్య చెయ్యలేకపోయినా గాని హంతకుడెవరో మీకు తెల్సి వుండితీరాలి. ఏరా రామం! అంతేగా ?'

మోహనాంగికి ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు నిజానికి బుద్ధిమంతురాలయితే అవుననో—కాదనో—చెప్పే సది. చూడబోతే మోహనాంగి అంత బుద్ధిమంతురాలు కాదల్లే వుంది.

దగ్గర్లో వున్న టేబుల్ దగ్గరకెళ్ళి నిర్లక్ష్యంగా నుంచుంది

'చెప్పండి హత్య జరిగిన సమయంలో మీరెక్కడున్నారు ? ఏం చేస్తున్నారా సమ యంలో? గది విడిచి బయటకు వెళ్ళాల్సిన అవసర మేమొచ్చింది?' అంటూనే వున్నాడు రంగనాథం.

మోహనాంగి మెదలకుండా గోడకున్న బాకు చేతో తీసుకుంది. వెనక్కి తిరిగింది. 'చెప్పక తప్పదా ?' అని అడిగింది.

'ఎందుకు తప్పదూ—తప్పతుంది బల వంతం ఏమీ లేదు మీకిష్టం లేకపోతే . పోనీ చెప్పొద్దన్నాడు రామం

మోహనాంగి కాసేపు ఆలోచించి 'అయితే చెప్తాను వినండి ఆ సమయంలో

'నేను ఫజుల్‌సాహెబ్ గదిలో వున్నాను.'

ఫజుల్‌సాహెబ్ గదిలోనా ? ఎందుకున్నట్లు? ఏం చేస్తున్నట్లు—! ఈ ప్రశ్నలన్నీ యిద్దరి స్నేహితుల బుర్రలో మెరిశాయి.

కాని పైకి మాట్లాడేలోగా మోహనాంగి అందుకుంది 'జాగ్రత్త. ఈ విషయం వివరికన్నా చెప్పారా, నేను హత్య చెయ్యక తప్పదు.'

రామం రంగనాధం వంక తిరిగాడు. రంగనాధం రామం వంక తిరిగాడు. ఇద్దరూ మోహనాంగి వంక తిరిగేసరికి— ఆమె గది విడిచి వెళ్ళిపోతోంది

అప్పటికే వకుళాదేవి గదిలోకి వస్తోంది. 'నేను గదిలోకి రావచ్చా ?' అంటూ.

'రావచ్చు. ఈ రంగనాధం గది తలుపులు ఎల్లప్పుడూ అందమైన ఆడపిల్లలకైతే తెరిచే వుంటాయి.'

'అయితే నేను అందమైన ఆడపిల్లనేగా' అంటూ వకుళాదేవి లోపలకు వచ్చి కూర్చుంది.

'ఇంతకూ మీరిద్దరూ హంతకులా ? డిటెక్టివ్‌లా ?' వకుళాదేవి ఊపిరి తీసుకోకుండా ప్రశ్న వేసేసింది

రామం ఊపిరి తిప్పుకోకుండానే ఎదురు ప్రశ్న వేశాడు. 'ఇంతకూ మీరు ఆ నిద్ర మాత్రలు ఎందుకు మింగినట్లు ?'

'ఓహో; అయితే తెలిసిపోయింది. మీరు డిటెక్టివ్ లన్నమాట; అంతేగా! అయితే మీరే చెప్పుకోండి—నేను నిద్ర మాత్రలు విందుకు మింగానో ?'

'బజార్లో అమ్ముతున్నారు గనక.'

'ఆ ?' అన్నాడు రామం.


'లేకపోతే తిని కూర్చోలేక, మాత్రలెందుకు మింగుతుందీ!'

వకుళాదేవి కిలకిలా నవ్వి 'కాదు' అన్నది.

'కాకపోతే మొగుడిమీద కోపం వచ్చి' అన్నాడు రంగనాధం.

'కంక్ట్' అంది వకుళాదేవి మళ్ళా 'మూడు గార్డినాల్ మాత్రలు మింగి యీ హోటల్‌లో పెద్ద గందరగోళం లేపేశాను గాదూ నా ఉద్దేశ్యం అదే. హెహెహె ..' అంటూ నవ్వసాగింది.

వకుళాదేవి మాటలూ, నవ్వులూ రంగనాధం వినటంలేదు. అతని మనసులో ఏదో



కొత్త ఆలోచన చిగురిస్తోంది.

వకుళాదేవి కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూస్తూ...'వకుళాదేవీ మీకు జంగ్‌బహదూర్ వెంగళరాయుడుగారు తెలుసా ?' అన్నాడు.

'తెలుసు. ఆయన మీకెట్లా తెలుసూ?'

'ఆయన మా రామానికి బాబాయి.'

'అరే!' అంది వకుళ.

'అంతేగాదు. ఆయన తదనంతరం ఆస్తికంతకీ వారసుడు వీడే! కాని ఈలోగా దమ్మిడీ యివ్వమన్నా నాలిక పీక్కుంటాడు' అని పూర్తిచేశాడు రంగనాధం

'నాక్కావల్సిందిస్నాడే అడిగితే !' అంది వకుళ.

'ఆయన మీకెట్లా తెలుసూ ?' రామం ప్రశ్న.

'బాగా తెలుసు. నన్ను పెంచిందీ—పెద్ద చేసిందీ ఆయనే. ఆయన చిన్నప్పుడు మా అమ్మను ప్రేమించారట. కాని మా అమ్మమ్మ ఆయన్ను పెళ్లాడితే ఉరిపోసుకుంటానని కూర్చుందిట అందుకని వాళ్ళ పెళ్ళి కాలేదుట మా అమ్మ వేరే పెళ్ళి చేసుకుని నన్ను కన్నదిట. ఆయన పెళ్ళి చేసుకోకుండా వుండిపోయార్ట. తర్వాత మా అమ్మా, నాన్నా చనిపోతే ఈయనే నన్ను పెంచాడు గూడా!'

'తల్లీ దండ్రీ లేనివాళ్ళందర్నీ ఈయన చేతదీసి పెంచుతాడన్నమాట. నేను మా రామాన్నే అనుకున్నా యిన్నాళ్ళూ, ఆయన కిట్లా పెంచటం అలవాటయిపోయినట్లుంది'

'లేదు. ఇప్పుడున్నది మే మిద్దరమే. ఆస్తి కూడా మా యిద్దరికే వస్తుంది. కాకపోతే — ఇద్దర్లో ఒకళ్ళు చనిపోతే— మిగిలిన వాళ్ళకి వస్తుంది.'

'అవును; బలే ఛాన్సు పోయిందే' అనుకున్నాడు రంగనాధం.

'ఏమిటా ఛాన్సు ?'

'రాత్రి మీరు పోయివుంటే — ఆస్తంతా మా రామానికే వచ్చేదిగా !'

వకుళాదేవి యీ విషయంలో కొంచె తీవ్రంగానే ఆలోచిస్తున్నట్లు కనిపించింది.

అంతలో ఫజుల్‌సాహెబ్ తలుపు దీసకు లోపలికి వచ్చాడు.

'అరే ! మీరిక్కడున్నారా !' అన్నాడు—వకుళను చూసి.

'మీరేమన్నా మాట్లాడుకోవాలా, అయితే

ఖబడ్దార్-ఖూనీకోర్

నే వెళ్తాలెండి.'

ఆమె వెళ్ళిపోయేదాకా వూరుకుని మొదలు పెట్టాడు ఫజుల్‌సాహెబ్.

'సాబ్, సాబ్ మీరు నన్ను కాపాడాలి. మీరే కాపాడాలి.'

'ఓ; అల్లాగే, అసలు విషయం చెప్పండి' అన్నాడు రంగనాధం.

'అదేనండి. ఆ మోహనాంగి రాత్రి నా గదిలో వున్నానని మీతో చెప్పిందటగా!'

'అవును; చెప్పింది' నిస్సంకోచంగా రంగనాధం అనేశాడు.

'అది బలే మోసగత్తె సార్; ఏడాదికి రెండుసార్లు వచ్చి యిక్కడ మకాం పెడుతుంది. వచ్చినప్పుడల్లా రెండు మూడువేలు నా దగ్గర కాజేసుకుపోతుంది. ఎరక్కపోయి దీని వలలో చిక్కిపోయాను.'

'అదంతా అట్లా వుంచండి. ఇప్పుడు మీకొచ్చిన ఆపదేమిటి ?'

'అదే సార్, అది రాత్రి నా గదిలో వుంది. ఉందని ఒప్పుకుంటే దాని భర్త నన్నూ ఈ హోటల్‌నీ అల్లరి పెడ్తాడు. లేదంటే ఎస్.అయ్. భోలానాధ్ మమ్మల్నిద్దర్నీ హంతకులుగా అనుమానిస్తాడు. అందుకని మీరు ఆ హంతకుడెవరో చెప్పేస్తే మా పీడ వదిలిపోతుంది. సాబ్, సాబ్ చెప్పెయ్యండి సాబ్.'

ఫజుల్‌సాహెబ్ ఇక కాళ్ళా వేళ్ళా పడబోతున్నాడు. అంతలో ఎస్.అయ్ భోలానాధ్ గబ గబా ప్రవేశించి ఏదో చెప్పబోయేలోగా, 'మిస్టర్ ఇన్‌స్పెక్టర్, మీరు జంగ్‌బహదూర్ వెంగళరాయుడుగార్ని కలుసుకుని స్టేట్‌మెంట్ తీసుకున్నారా?' పెద్ద ఆఫీసరులాగ ప్రశ్నించాడు రంగనాధం.

'లేదుసార్.'

'ముందాయన దగ్గరకెళ్ళిరండి.'

'యస్ సర్.' సెల్యూట్‌చేసి ఎస్. అయ్. భోలానాధ్ తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

* * *

ఎస్. అయ్. భోలానాధ్ వెనకనే అందరూ వెళ్ళిపోయినా—తర్వాత సావుగంటయినా—రామానికి పట్టిన వణుకు తగ్గలేదు పైగా ఎక్కువవుతుంది.

'ఒరే, మా బాబాయిని జైలుకు పంపిస్తే గాని నువ్వు వూరుకోవేరా' అన్నాడు.

'ఊరుకోను. న్యాయానికి బంధుప్రీతి వుండదు.'

'ఆయనే హత్య చేశాడని నీ నమ్మకమా ?'

'ఏమో! ఎవరైనా చేసివుండవచ్చు.'

ఆయన ఈ వజ్రాలహారం కోసం ఆశపడ్డాడంటావా ?'

'వజ్రాలహారం వకుళదిగా! హత్యకూ వజ్రాలహారానికీ ఏమీ సంబంధంలేదు—అది మనగదిలో కెట్లా వచ్చిందోగాని—ఇక పోతే మన తాళంచెవులు మనదగ్గరే వుండగా—మనకారు ఆ అమ్మాయి ఎట్లా తీసుకెళ్లింది ?

ఈ రెండు పాయింట్లూ మన కథలో జాగ్రత్తగా ఆలోచించి పెట్టాలి'

'ఇంకా కథా !! వాళ్లు పాతకాగితాలన్నీ ఎత్తుకు పోయారుగా.'

'అయితే ఏం ? కొత్త కాగితాలున్నాయిగా. రా. రా. కథరాద్దాం. బాబాయికో మోటీవ్...'

'నేను ఛస్తే ఆలోచించను'

'నేను ఆలోచించేశాను. చెప్తానాగు'

'వద్దురా బాబూ; చెప్పకు; చెప్తే—అదే నిజమయి కూర్చుంటుంది.'

'కాని—మరి— ఆలోచించేశానే! నాకీ హత్యాకారణం తెలిసి పోయింది — గాభరా పడకు, హత్యచేసింది మీ బాబాయిగాదు."

'అమ్మయ్య !' అనుకున్నాడు రామం.

'విను. ఈ హత్య చేసింది—నా ఉద్దేశ్యంలో వకుళాదేవి.' రామానికి మాటతో—ఆశ్చర్యం సంగతి దేముడెరుగు—నమ్మకం కూడాలేదు. 'నాన్‌సెన్స్' అన్నాడు. తర్వాత 'అసంభవం' అన్నాడు. తర్వాత 'నీ తెలివి తేటలిక కట్టిపెట్టు. ఆ సమయంలో వకుళాదేవి విద్యుద్మాత్రలు వేసుకొని బాత్‌రూంలో పడివుంది.' అన్నాడు.

రంగనాధానికి కోపంవచ్చి ప్రతివాదన చెయ్యబోయాడు. చేసేవాడేగాని...అంతలో భోలానాథ్ తలుపు తోసుకు వచ్చేశాడు. వెనకనే ఫజుల్‌సాహెబ్ వచ్చాడు. వస్తూనే భోలానాథ్ 'సార్; సార్; ఆ జంగ్‌బహదూర్ వెంగళరాయుడుగారి స్టేట్‌మెంట్ తీసుకున్నానండీ. ఆయనకింకా ఈ హత్య జరిగినట్టు తెలియదు. పాపం; ఆయన కొకటే కన్నీళ్ళూ. ఆ చచ్చిపోయిన పిల్లనీ

యనే పెంచుతున్నారట. సినిమాల్లో నటించాలని ఈ అమ్మాయి హైదరాబాదు వచ్చేసిందట. ఈ అమ్మాయి పెళ్ళి చేసేద్దామని — మాట్లాడటానికే ఈయన రాత్రి హోటల్‌కి వచ్చారట! 8½ నుంచి యిక్కడే వున్నారట! 10 గంటలకు మినిస్టర్ గారి పార్టీకి వెళ్లారట! రాత్రి యిక్కడే పడుకుని ఉదయాన్నే తనదగ్గరకు రమ్మని ఆ అమ్మాయితో చెప్పారట! ఉదయాన ఇంతసేపటికి రాకపోతే—మీరు ఈ హోటల్‌లో వున్నారని అప్పటికి తెలిసి, మీకు ఫోన్ చేశారట! మీరు మాట్లాడుతూ మాట్లాడుతూ మధ్యలో ఫోను పెట్టేశారట!! ఆయన ఖంగారు పడ్డారట! అక్కడ మినిస్టర్‌గారితో ఎంగేజ్‌మెంట్ వల్లగానీ, లేకపోతే ఈపాటికి ఇక్కడికి వచ్చేవారట.'

'ఆహా' అన్నారు మిత్రులిద్దరూ.

'ఆయనగారు మినిస్టర్‌గారితో మాట్లాడుతున్నారని నమ్మకమేమిటి?' అన్నాడు— ఫజుల్‌సాహెబ్.

'ఆహా! నేనంత తెలివితక్కువవాణ్ణేం గాదు. స్టేట్‌మెంట్ తీసుకున్నవెంటనే మినిస్టర్‌గారి పి.ఏ.కి ఫోన్‌చేశా అంతా అక్షరాలా నిజమేనని— ఆయన చెప్పేశాడు. రాత్రి 10 గంటల నుంచీ ఆయన అక్కడే వున్నార్ట. 10½ నుంచి పార్టీట. తర్వాతా అక్కడేపడి నిద్రపోయార్ట.'

'చూశావురా 'మోటివ్' - మోటివ్! అని గోలపెట్టావ్ మోటివ్ కనిపించిందా' అన్నాడు రంగనాథం, విజయగర్వంతో.

కాని రామానికదేం కనిపించలేదు. నిజానికి కళ్ళకు ఎదట వున్నదేదీ కనిపించటం లేదు.

'మోటివ్!! మోటివ్ ఏమిటంటారూ' అన్నాడు భోలానాథ్ ఆదుర్దాగా.

రంగనాథం వెంటనే అందుకున్నాడు

'ఈ రామం బాబాయే ఆజంగ్ బహదూర్ వెంగళరాయుడుగారు. ఆయన ఆజన్మ బ్రహ్మచారి. పెద్ద ఆస్తిగలవాడు కాని ఆయనకు ఆస్తిగలవారెవ్వరికీ లేని జబ్బు వుంది. బంధుమిత్రులెవరు చనిపోయినా వాళ్ళ పిల్లలను ఈయన పెంచుతాడు. అల్లాగే రామాన్నీ వకుళాదేవినీ, ఈ చచ్చిపోయిన అమ్మాయినీ పెంచుతున్నాడు ఇక ఆలోచించి చూడండి. మోటివ్ కనిపిస్తుంది. వకుళాదేవికి బాబాయి ఆస్తంతా కొట్టెయ్యాలనే దుర్బుద్ధి పుట్టిందిమధ్య. ఆస్తి కొట్టెయ్యాలంటే తేలిక ఉపాయం ఏమిటి! వారసులెవ్వరూ లేకుండా చేసుకోవటం. అందుకే రాత్రి మాయోపాయంతో ఆ అమ్మాయిని కారులో దోవలో చంపేసింది.'

అందరూ తెల్లబోయి కళ్ళప్పగించి— వింటున్నారు.

'మరి ఆ అమ్మాయికీ వకుళకీ పరిచయం ఎక్కడయింది? వకుళ ఆ కారులో కెట్లా వెళ్ళింది? ఎట్లా దాక్కుంది?' అంటూ రామం సందేహ పరంపర పూర్తిగా బయటపెట్టాడు

వెంటనే ఫజుల్‌సాహెబ్ — అందుకున్నాడు

'ఆ అమ్మాయితో వకుళాదేవి మాట్లాడటం నేను చూశాను సార్. ఆ పెద్దాయన వెళ్ళిన తర్వాత, ఆ గదిలోకి వకుళాదేవి వెళ్ళింది. కాసేపటికి బయటకు వచ్చేసింది. తర్వాత కాసేపటికి ఆ చచ్చిపోయిన అమ్మాయి బయలుదేరింది.'

'చూశారా. నేను చెప్పింది అక్షరాలా సరిపోయింది. వకుళాదేవే హత్యచేసింది. ముందుగావెళ్ళి కారులో వెనకసీటులో దాక్కుంది. కావాలంటే కారు వెనకసీటు ముందుచోటులో వకుళాదేవిని కుక్కి చూడండి. సరిగ్గా సరిపోతుంది. దోవలో సిల్కుతాడుతో హత్యచేసింది. వెంటనే వెనక్కి వచ్చేసి — నిద్రమాత్రలు వేసుకుని బాత్‌రూంలో కెళ్ళిపోయింది' అని రంగనాథం నవ్వటం మొదలుపెట్టాడు.

భోలానాథ్ ఈ కథను నమ్మి మింగలేకపోయాడు.

'అంతా బాగానే వుంది సార్. నిజమే అయి వుండవచ్చు కాని ఆమే హత్యచేసిందని కోర్టును నమ్మించటమెట్లా! హత్యను కళ్ళారా చూసినవాళ్ళంటేగాని — కోర్టు నమ్మదు. మనం యిప్పుడు అరెస్టు చేయాలన్నా, మన సందేహానికో బలమైన కారణం కావాలి. మీకు తెలియనిదేముంది! వకుళాదేవి కారులో ఎక్కటం చూసినవాళ్లున్నా వుంటే గాని, మనం ఏం చెయ్యటానికీ వీల్లేదు.'

'అల్లాగా!' అన్నాడు రంగనాథం. 'మరి రామంగాడు మోటివ్ వుండాలని గోల పెడ్డాడేం' అంటూ ఆశ్చర్యపోయాడు.

'మరా అమ్మాయి కారులో ఎక్కటం ఆ నైట్‌వాచ్‌మన్ చూసే వుంటాడు. పిలిపించండి' అన్నాడు భోలానాథ్. వాచ్‌మన్‌ను పిలిపించారు. వాడు కారు వెళ్లటం చూశాననీ, కారులో వెళ్ళిందా వకుళాదేవి లాగుందని చెప్పాడు. మరెవ్వరూ కారులో లేరని గట్టిగా చెప్పాడు. వకుళాదేవి తిరిగిరావటం చూడలేదని మరింత గట్టిగా చెప్పాడు. ఎంత దబాయించినా నిద్రపోయానని ఒప్పుకోలేదు. ఎస్ ఐ భోలానాథ్‌కి వాడి వాఙ్మూలం నిరాశే కలిగించింది.

'ఊ; పో' అని నిరాశగా చేత్తోనే చెప్పాడు.

వాడు బ్రతికాం జీవుడా అన్న వంతో వంతో తలుపు తీసేవరికి, ఎదురుగా సులేమాన్ కనిపించాడు.



కాల్గేట్—పామొలివ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్‌కి అధ్యక్షుడుగా, మేనేజింగ్ డయిరెక్టర్‌గా, డయిరెక్టర్‌గా నియమితులయిన శ్రీయుతులు వి. ఎల్. కొడయ్యకాల్, హెచ్. రాయ్. కె. ఎ. వారియర్‌గార్లు

ఆచార్యుని లక్షణం



బులుసు వేంకటరమణయ్య — ధర్మపథం

మతత్రయ ప్రవర్తకులైన శ్రీ ఆది శంకరులకు, శ్రీ రామానుజులకు, శ్రీమధ్వులకు ఆచార్యులనే ఉపపదం ఉన్నది వారు శ్రీ శంకరాచార్యులు శ్రీ రామానుజాచార్యులు శ్రీమధ్వాచార్యులు అని సుప్రసిద్ధులు. ఆచార్యస్థానం చాలా ఉన్నతమైన దన్నమాట.

విశిష్టాద్వైతులు నేటికి తొంభై పాళ్ళు 'ఆచార్య' పదాన్ని పేరు చివర చేర్చుకుంటారు. ద్వైతులలోనూ సంప్రదాయంపైన ఎక్కువ పట్టుదల కలిగిన కొన్ని కుటుంబాలవారు ఈ పద్ధతిని అనుసరించడం ఉన్నది.

'కోశపాచార్యః' అనే సూక్తి ఉన్నది. ఎక్కువ గ్రంథాలు దగ్గర పెట్టుకుని, పరిశీలన చేసేవారే ఆచార్యులని అర్థం. అర్థం తెలియకుండా పుస్తకాలు మాత్రం దగ్గర పెట్టుకున్నవారిని 'ఆచార్యు'లని పై సూక్తిని ఉదాహరించి హాస్యం చెయ్యడమూ ఉన్నది.

కోశాలు ఉన్నంతమాత్రాన ప్రయోజనం లేదు. అపూర్వాలూ, ప్రామాణికాలూ అయిన సిద్ధాంతగ్రంథాలను సేకరించి, వాటిలోని తత్త్వాన్ని గ్రహించాలి కొన్ని విషయాలు పరస్పర విరుద్ధాలుగా స్థూల దృష్టికి కనబడితే—చర్చించి వాటిని సమన్వయానికి తీసుకుని వచ్చి ఒక సిద్ధాంతానికి రావాలి అది అందరూ ఆచరించేటట్లు చూడాలి అందరూ ఆచరించాలంటే అది ఎంతో సముచితమై, అందరికీ ఆమోదపాత్రమై, కొంత ప్రయోజనాన్ని చేకూరుస్తూ ఉండాలి.

ఒకప్పుడు అట్టి దాని ఆచరణ కష్టసాధ్యమై ఉండవచ్చును. 'మీరు అడిగారు కాబట్టి చెప్తున్నాను. ఇది అందరూ ఆచరించదగినది' అని చెప్పి, తాను మాత్రం దానికి కట్టుపడకుండా తప్పించుకోకూడదు. దానికి నిష్కల్మషమైన హృదయం; విశాలమైన దృక్పథం ఉండాలి ఇలా ఉన్నవాడే నిజమైన ఆచార్యుడు. అతని లక్షణం ఇది—

'ఆచినోతి చ శాస్త్రార్థం
ఆచారే స్థాపయత్యపి,
స్వయ మాచరతే యస్తు
స ఆచార్య ఇతి స్మృతః.'

శాస్త్ర విషయాలను సంగ్రహించి సరియైన రీతిలో నిర్ణయించి వాటిని ఆచరణలో ఉండేటట్లు చూడాలి — అంటే జనులచేత ఆచరింపజేయాలి తానుకూడా వాటిని ఆచరించి తీరాలి ఇలా చేసినవాడే ఆచార్యుడు.

ఆచార్యునకు ఉండే గౌరవం అసాధారణమైనది. ఈ రీతిగా చెయ్యనివాడు పేరుకు మాత్రమే ఆచార్యుడు. ●

ఖబర్దార్ - ఖూనీకోర్

వాణ్ణి చూడగానే అందరికీ ఎందుకో సందేహం కలిగింది.

వాడిక్కడ ఏం చేస్తున్నట్లు !!

రంగనాథానికీ సందేహం కలిగింది.

'వాణ్ణి యిట్లా లోపలికి రమ్మనండి.' రంగనాథం ఒక్కసారే పెద్దకేక పెట్టాడు.

సులేమాన్ లోపలికి వచ్చాడు—చాలా నిర్లక్ష్యంగా—ఏదో నములుతూ రంగనాథం వంకే చూస్తున్నాడు.

రంగనాథాన్నే నమిలేస్తున్నట్టున్నాయి వాడి చూపులు.

రంగనాథం ఏవేవో ప్రశ్నలు వేద్దామనుకున్నాడు కాని భయపెట్టే మోసాడు.

భోలానాథ్ వాణ్ణి ప్రశ్నించాడు.

'ఏంచేస్తున్నావిక్కడ.'

'ఏం చెయ్యటంలేదు.'

'మరి అక్కడెందుకు నించున్నావ్?'

'మరెక్కడ నుంచోమా? ఇక్కడే నుంచుని — మీరు పిలిస్తేపలికి, మీరేం అడిగితే అవన్నీ తెచ్చిపెట్టటమేగా నాపని.'

రంగనాథానికేదో గుర్తు వచ్చింది. మారింత అనుమానం పుట్టుకొచ్చింది. ఏవో అంచనాలు వేసుకుని— 'వాణ్ణి అరెస్టుచెయ్యండి' అని కేకవేశాడు.

భోలానాథ్ వాడిచెయ్యి వెంటనే పట్టేసుకున్నాడు.

మరికొంత ధైర్యం తెచ్చుకుని రంగనాథం 'బేడీలు వెయ్యండి' అన్నాడు. వెంటనే ఒక పోలీసు వాడిచేతులకు బేడీలు వేసేశాడు

బేడీలు వేసినతర్వాత సులేమాన్ వాలకం మారిపోయింది: మనిషి మొహంలో యిప్పుడు నిర్లక్ష్యం లేదు

ధైర్యంగా రంగనాథం సులేమాన్‌వంకే నిశితంగా చూస్తూ అతనిచుట్టూ తిరగటం మొదలుపెట్టాడు

సులేమాన్‌కేదో బెదురు పుట్టింది.

ఎదురుగా భోలానాథ్ భయంకరంగా కనిపిస్తున్నాడు. అతనిబెల్టూ, అతని బూటూ చేతిలో బెత్తం—అతి భయంకరంగా కనిపిస్తున్నాయి

రంగనాథం సులేమాన్ చుట్టూ అప్పటికి మూడుసార్లు తిరిగాడు నాలుగోసారీ అయింది. అయిదోసారి వెనక్కివెళ్ళి—వెనకనుంచి సులేమాన్ లాగూజేబుమీద చెయ్యివేశాడు రంగనాథం.

వాడిజేబులో తలకు తొడుక్కునే పెద్ద ముసుగు వుంది. దాన్ని చూడగానే ఉగ్రనరసింహుడై పోయాడు భోలానాథ్. చెయ్యెత్తి ఒక్కటే దెబ్బతో వాణ్ణి చంపెయ్యబోయాడు.

(ఇంకా ఉంది)

విజ్ఞప్తి

26 1 73 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కాకినాడ ఫిలింఫాన్స్ సంఘసమావేశ హెచ్చరికను చూసి ఆశ్చర్యం, ఆవేదన పొందాను కారణమేమిటంటే మన నటరత్న శ్రీ రామారావు, నటసామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, నటసార్వభౌమ శ్రీ రంగారావు గారు మన ఆంధ్రజాతి కళారత్నాలు వారు మన ఆంధ్రజాతి ఆపదలో ఉన్న సమయాలో ఎంతో సేవ ఎన్నోసార్లు చేశారు. ఉదాహరణకు రాయలసీమ కరువు నివారణకు ఆనాడు రామారావు నడుం కట్టారు ఆలాగే మన దేశంపై చైనా, పాకిస్తాన్‌లు యుద్ధసమయాలో శ్రీ అక్కినేని మిగతా ఆర్టిస్టులంతా నడుం కట్టారు. ఆలాగే చదువుమీద ఉన్న మమకారంకొద్దీ ఎన్నో యూనివర్శిటీలకు, కాలేజీలకు విరాళాలిచ్చారు మన అక్కినేని ఆలాగే శ్రీయుతులు పద్మనాభం, చలం గార్లు వారిచిత్రాల తాలూకు ఒకరోజు వసూళ్లు సహాయంగా ఇచ్చారు. ఈమధ్య మన ఆంధ్రప్రాంత కరువు నివారణకు శ్రీ కృష్ణగారు నడుంకట్టి పెద్దల సహకారంతో నిధిని సేకరించారు ఆనాడు రాజమండ్రిలో కుండపోతగా వర్షం కురుస్తున్నా ప్రేక్షకుల ఉత్సాహం కోసం, ఇచ్చినమాటకోసం తడిసి ముద్దైపోతున్నా స్టేజీమీద జారిపోతున్నా ప్రదర్శనలిచ్చారు ఇదంతా ఎవరికోసం? మనకోసం? మనజాతికోసం మనం ఎప్పుడు ఏది అడిగినా అడగకపోయినా ముందుకు వచ్చి ఎన్నో చేశారు వారికున్న సాధకబాధకాలను మనం అర్థం చేసుకోవాలి అనస... మన తెలుగుమార్కెట్ అంతంతమాత్రం ఇక మనం వారి చిత్రాలను బహిష్కరిస్తే మనకంటిని మనవేలుతోనే పొడుచుకున్నవాళ్లమవుతాం అంతెందుకు ప్రస్తుత ఉద్యమంలో ఒక్కొక్క వూరిలో వివిధ రకాలైన సంస్థలు వెలిసి, విడి విడి కార్యక్రమాలు పెట్టి, అవసరమైన ఐక్యతను కొంతవరకు పోగొట్టుకుంటున్నాం. అందుచేత ముఖ్యంగా నేను కోరేదేమిటంటే వారి సహాయం మనం కోరవలసిన అవసరం ఈ సమయంలో ఎంతైనా ఉంది మనం యువకులం. ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితుల్లో ఎన్నో నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాం అలాంటప్పుడు మనకి సహాయం చేసేవారిని మనం జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఎంతైనా యుందని నా విన్నపం ఇదే విషయం మావూరిలో యున్న అభిమాన సంఘాల వ్యక్తులు కొంతమందికి చెప్పి కాకినాడవారికి తెలియచేయవలసిందిగా కోరాను. కావున దయచేసి మన కళాకారుల్ని మనం పరిగ్గా వినియోగించుకుందామని కోరుతూ శలవు

—ఆర్ వి రమణరావు, (సామర్లకోట)

వ్యాసాలు

26—1—73 సంచికలో కె అమర్‌నాథ్ గారి ఉత్తరం చూశాక నాకు ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది.

అమర్‌నాథ్ గారూ! సుధామగారికి, 'ముల్కీ' అన్న శబ్దానికి నిర్వచనం ఏమిటి? ముల్కీ రూల్సు

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

ఎలా వచ్చాయి? ఎవరి కిచ్చారు' ఈ ప్రశ్నలకు సమాధానం తెలియదనే అనుకొందాం. మీకు తెలుసుకదా! మీ రెందుకు వ్రాయలేదు?

ముల్కీ రూల్సు 50 సం. క్రితం నవాబుగారి పరిపాలనలో వారి ప్రజలకు ఇచ్చారు కాని ఇప్పటి మీ తెలంగాణా వారికి మాత్రం కాదు ఒకప్పుడు మీరు వెనుకబడ్డ జాతివారు. నిశితంగా ఆలోచించగల ఏ పెద్ద మనిషి ప్రస్తుతం మీరు వెనుకబడ్డ జాతివారని చెప్పరు.

ఒక్కసారి జరిగిన ఘట్టాలను గుర్తు చేసుకొండి ఎవరు ఎవరికి అన్యాయం చేశారో బాగా తెలుస్తుంది మేమేమి చేయలేదు అని ఆత్మవంచన చేసుకొన్నంత మాత్రాన సరిపోదు అమర్‌నాథ్ గారూ!

తెలంగాణావాళ్లను సోదరులుగా భావించి వాళ్ల అభివృద్ధికై తమ ఆదాయాన్ని కూడా వెచ్చించిన త్యాగశీలులు ఆంధ్రులు. అలాంటి ఆంధ్రులను 'తెలంగాణా వాళ్ల కడుపులు కొట్టి ఆంధ్ర ఉద్యోగులను నింపారు' అని అంటే మీరు ఎంతటి గొప్పవారో, ఎంత నిష్పక్షపాతంగా న్యాయాన్ని చూడగలరో అర్థమవుతుంది

16 సం క్రితం మాకంటే ఎంతో వెనుకబడివున్న మీరు మా సహాయంతో అభివృద్ధిలోకి వచ్చి మామీదే అత్యాచారాలు జరిపి 'మాకు రక్షణ కావాలి' అంటూ గోల చేసే మీతో కలసి ఉండటం ఇక ఆంధ్రులకు ఏలుపడదు.

ఇన్ని అవమానాలతో మీ పొత్తు మా కక్కరలేదు మీ దయా దాక్షిణ్యాలూ అక్కరలేదు ఇకనైనా ఇందిరమ్మ కళ్లు తెరచి మీతోటి మమ్మల్ని కలపకుండా మాకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్నిస్తే అభినందిస్తాం.

పి శైలజ, (గిద్దలూరు)

*

మా పత్రిక 26—1—73 లో 'మోరాచరా' (యాళ్లూరు) గారి భావ ప్రకటనచూచి యిది వ్రాయాలనిపించింది. తెలంగాణావాళ్ళతో కల్సి నట్లేట్లో మునిగిపోయామన్నారు. నిజంగా ఎవరు, ఎవరితో కల్సి మునిగిపోయారన్నది ఆంధ్రులైన మీరు మనసాక్షిగా చెప్పగలరా చెప్పలేరు. మీాకు (ఆంధ్ర) తెలంగాణావారికి కావల్సింది ప్రస్తుతము ప్రత్యేక రాష్ట్ర వాంఛ దానికొరకే పోరాడండి కాని యితర ప్రాంతాలవార్ని దూషించటము, అవే దూషణలను ఆంధ్ర పత్రికలు ప్రచురించటం హాస్యాస్పదం తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రవాంఛ కొరకు ప్రాణాలు అర్పించిన 350 మందిలో ఏ ఒక్క దిన పత్రికకాని, వార పత్రికకాని ప్రచురించిందా! కనీసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోర్కెగల మీరు అయిన సానుభూతి చూపించరా? కాని ఈనాటి మీా ఉద్యమంలో తెలంగాణవారు సానుభూతి చూపించుచున్నారుకదా! ఆంధ్రులు కరుణలో పుట్టారు, కరుణలో పెరిగారు, నిజమే. 1969 లో ప్రత్యేక రాష్ట్రం కొరకు 350 మంది ప్రాణాలు అర్పించినారు ఆరోజు మీా కరుణ ఏమయింది

ఏది ఏమైనా, కావల్సింది ప్రత్యేకరాష్ట్రం. దాని గురించి ఇతర ప్రాంతాలవారిని దూషించటం బాగుండదు జగిత్యాల సోదరులు అన్నట్లు నిజంగా యీ పత్రిక తెలుగువారిది అయితే తప్పనిసరిగా ప్రచురణ లవుతుందని నా అభిప్రాయం.

పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, (మిరియాలగూడ)

ఊహించరా! ముందు

సీ॥ పూజ్య బాపూజి నట్టేట కలిపెరా!
కాంగ్రెసు చీలికై రెండుకాగ,
పాత కాంగ్రెసంచు — కొత్త కాంగ్రెసంచు
కలసి వచ్చెరా (మన) — కొంపకూల్చ,
సరికొత్త కాంగ్రెసు రానున్నదేమోరా!
నరకమే వచ్చురా — నాకు నీకు.
కాంగ్రెసు కాదురా — మరెన్నో కలవురా,
ప్రాణాలు తీయును — అదను చూచి.

తే॥ తెలిసి మసలర మానమ్మందు — తెంపువేసి.
రాష్ట్ర విభజన మనకు — శ్రేష్ఠమనుచు,
ఉద్యమంబును చేబట్టి వేగ దూకు,
అమర వీరుల ఆత్మకు — శాంతి గలుగ.

—కె. శివశంకర్‌రెడ్డి

విజయం మనదే

ప్రత్యేక రాష్ట్ర విభజనకు మన ఆంధ్రులు విరామము లేకుండా పోరాడుచూ ఉన్నా, ఇంకా ఏంది రమ్మ సంప్రదింపుల ద్వారా చర్య తీసికోలేదు అంటే చాలా విచారించదగ్గ విషయం పోరాటమునకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు వారి అనుచరులు మరియు ప్రత్యేక రాష్ట్రవాదులు ఏకధాటిగా పోరాడుచు ఉన్నారంటే వారికి నా కృతజ్ఞత వెల్లడించున్నాను ప్రత్యేక రాష్ట్రము వచ్చువరకు వారు విశ్రమించరు ఇకనైనా కేంద్ర ప్రభుత్వము సులభ మార్గమును సంప్రదించి రాష్ట్ర విభజన చేసినచో రాష్ట్రవాదులు నిద్రపోగలరు! అంతవరకు వారికి విశ్రాంతిలేదు అట్లు కాకున్నచో విప్లవం చెలరేగి సముద్రమువలె పొంగి ఎటు పోవునో ఆ భగవంతునికే తెలుసు జై ఆంధ్ర

—డాక్టర్ కర్పాటి మల్లికార్జునరావు, (గుత్తి)

*   *   *

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ, ఆంధ్రలో జరుగు ప్రజా ఉద్యమములో పాల్గొనుటకు సిద్ధముగా ఉన్నాము ఆంధ్ర రాష్ట్ర కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీయుత బి వి సుబ్బారెడ్డిగారి అడుగు జాడలలో నిలచి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము వచ్చు వరకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమము లో పాల్గొనుటకు మేము సిద్ధముగా వున్నాము. అమరవీరుల త్యాగమును స్మరించుచు ఏ ప్రత్యేక రాష్ట్రముకొరకు వారి ప్రాణములను బలి చేసిరో వారి ఆశయసిద్ధి కోసం మేమునూ పోరాడుతాం

శ్రీమతి భాగ్యశ్రీ వెంకటేశ్వరరావు,
శ్రీ వేంకటేశ్వర రాజేశ్వరీ నాట్యమండలి,
(బుర్రకథ దళం) మదరాసు—17

*   *   *

టి. విశేషర్ అండ్ ఆర్ పృథ్వీధర్ (జగిత్యాల) వాళ్ళు వ్రాసిన లేఖ ది 26—1—73 తేది ఆంధ్ర సచిత్రవారపత్రికలో చదివి నవ్వాలో! లేక ఏడ్వాలో! అర్థంకాలేదు. 'మీ పత్రిక ఆంధ్రులదా? లేక తెలుగుభాష వారిదా' — 'మీ పత్రికను మా తెలంగాణాలో 'బ్యాన్' చేయాలి వస్తుంది — జాగ్రత్త' అని హెచ్చరించటంలో అర్థంలేదు.

'ఉడుత వూపులకు — చింతకాయలు రాలవు' అన్నట్లు మీ లేఖలో బలముంటే ఎడిటర్ తప్పక ప్రింటు చేసేవారు. ఆంధ్రా — తెలంగాణా అనే భేదం వుండదు. ప్రజలకు సంబంధం వుండి— ఎందుకో ఎటువంటి వుంటే తెలుగువారే కదా. ఎవరు వ్రాసినా ఎడిట్ చేస్తారు. ఇంతకూ మీ హెచ్చరికలు చూస్తుంటే అసలు ఎడిటర్ అప్పుదానికి సరిగ్గా అర్థం తెలియలేదనిపిస్తుంది ఈ హెచ్చరికలు తెలంగాణా — ఆంధ్ర నాయకులపై ప్రయోగించి — త్వరగా తెలుగునాడు రెండు రాష్ట్రాలుగా విభజింప చెయ్యండి అన్నట్లు మేమందరం అభినందిస్తూ సంతోషిస్తాం

— యస్. గురుపులరావు, కె వరాళ్ళ (బొంబాయి)

*   *   *

ఉత్తరాలు

20—1—73వ తేది ఆంధ్రపత్రికలో శ్రీ యాదవ్‌గారి ప్రకటన చూచి ఆశ్చర్య చకితుడనయ్యాను ఎందుకంటే అతని ప్రకటనలో అమూల్యమైన ప్రాణాలు, ఆస్తినష్టం జరగడం శోచనీయం, తమ అభిప్రాయాన్ని శాంతియుతంగాను, రాజ్యాంగ బద్ధమైన చర్యల వలన చెప్పొచ్చు'నన్నారు ఆంధ్రులు మొదటి శాంతియుతంగా నిరాహారదీక్షలు సమ్మెలు, ఊరేగింపులు జరిపినప్పుడు కేంద్రప్రభుత్వము ఆంధ్రులు అన్నవారు ఎవరు అని, వారెందుకోసం సమ్మెలు చేస్తున్నారో అని కూడా ఎటువైపు చూడనైనా చూడలేదు ఇప్పుడు ఆందోళనలు, కాల్పులు, నిప్పు పెట్టటము వగైరా ఉద్రిక్త పరిస్థితిని చూసి ఆస్తినష్టం జరగడం శోచనీయము అని ప్రకటించడము చూస్తే 'పిల్ల పుట్టిన 6 నెలలకు పేరు పెట్టినట్లుంది'' వీరి వైఖరి

అమాయకులైన బాలురు, ప్రజలను రెచ్చగొట్టి వారిని తుపాకీతో చంపించి 'ఓ! ఆంధ్రప్రజలారా! శాంతి భద్రతల రక్షించండి' అనటం కంటే ఘోరం ఇంకొకటుంటుందా? శాంతియుతంగాను, చర్చలు, సంభాషణలు ద్వారా సమస్యకు పరిష్కారము కుదుర్చుకుందాం అన్నారు నాయకులందర్నీ జైళ్ళలో పెట్టి, అమాయకులను చంపించి ఎవరుతో సంభాషణలు జరుపుతారు ప్రజాభిప్రాయం వెలిబుచ్చే నాయకులను బంధించి అమాయకులను ఉద్యమకారులను చంపించి మీ అభిప్రాయం చెప్పండి అనడం ఉచితముకాదు

పత్రికా ప్రతినిధుల ప్రశ్నపై సమాధానమిస్తూ 'ఆంధ్రతెలంగాణా అని మీరు ఎందుకంటున్నారు' అన్నారు. అయితే ఇంతకుముందు కేంద్రప్రభుత్వము తెలంగాణా, ఆంధ్ర అని ఆలోచించకుండానే తెలంగాణాకు ప్రత్యేక బడ్జెటు, ప్రాంతీయ సంఘం ఇచ్చినట్లా? ఆంధ్రులు అమాయకులు, అసమర్థులు, వారి అవసరాలు చెప్పలేనివారు అనియే కదా తెలంగాణాకు ప్రత్యేక సదుపాయములు సమకూర్చి, వారిని సంతృప్తి పరిచి మమ్మల్ని అంటే ఆంధ్రులను అన్యాయం చేసారు. అప్పుడు లేదా ఈ సమైక్య జ్ఞానం అప్పుడు మీకు తట్టలేదా రాష్ట్ర పరిధిలో అభివృద్ధి బోర్డులు పెట్టి అందర్నీ ఒకేలా చూడాలని

'ఆంధ్రులు చాలా వివేకవంతులు, యుక్తాయుక్త విచక్షణాపరులు, తమ శ్రేయస్సు తమకు తెలుసు' అని ఒకదగర శ్రీ చంద్రజిత్ యాదవ్ అన్నారు అలాంటప్పుడు, వారు వివేకంగాను, యుక్తాయుక్తంగాను, వారి శ్రేయస్కరంగా ఉండేటట్టు ప్రత్యేకాంధ్రను కోరుతున్నప్పుడు ఎందుకు వేర్పాటును కాదంటున్నారో అర్థం కావటం లేదు. మహారాష్ట్ర, గుజరాత్, ప్రభుత్వాలు ఏర్పడడానికి కారణం ఆందోళనలు కదా అన్న పత్రికా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానమిస్తూ 'కాదు అది ప్రజాభిప్రాయము మన్నించి చేసింది' అన్నారు. అలాంటప్పుడు ఇక్కడి ప్రజలు "ప్రత్యేకాంధ్రయే మా ఏకైక లక్ష్యం" అని ఎలుగెత్తి చాటుతున్నప్పుడు ఇక్కడ ప్రజాభిప్రాయమును మన్నించి ఎందుకు విభజన చెయ్యరు? అని నేనడుగుతున్నాను మహారాష్ట్ర, గుజరాత్ పేరుగల పౌరులు. ఇక్కడ ఆంధ్రుల పౌరులు కారా? వారి అభిప్రాయాన్ని మన్నించవచ్చు వీరి అభిప్రాయమును అణచివేయవచ్చునా?

ఇలాంటి కల్లబొల్లి మాటలు ఏ ఒక్క ఆంధ్రుని నమ్మించలేవు ఇటువంటి ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించడము మూర్ఖత్వమే అవుతుంది అందువలన ఇలాంటి ప్రకటనలు ఇవ్వవద్దని శ్రీ యాదవ్‌గారినే కాక అటువంటి ప్రకటనలు ఇవ్వదలచుకొన్న వారికి ఇదే ఆంధ్రుల తరపున హెచ్చరిక

—యం గురుమూర్తి, (భిలాయి)

సుఖ వ్యాధుల చరిత్ర

24 వ పేజీ తరువాయి)

లకి— ఫ్రాన్సులో అయిదవ చార్లెస్‌కి ఈ వ్యాధి వుండేదని తెలుస్తున్నది ఆ కాలంలోనే డ్యూక్ ఆఫ్ లంకేస్టర్‌కి సిఫిలిస్ వుండేది.

కొలంబసుకి సిఫిలిస్ వుండేదని థామస్ పరాన్ అనే వైద్యశాస్త్రవేత్త అన్నాడు. మూడవయాత్ర ఫలితంగా అతనికి సిఫిలిస్ వచ్చిందనీ— ఆ తర్వాత అతనికి మతిస్థిమితం తప్పిందనీ అతను అంటున్నాడు.

కొలంబస్‌కి ఈ వ్యాధి సోకి తర్వాత అతనిలో చాలా మార్పు వచ్చింది 'నేను దేవుడి దూతని' అంటుండేవాడు బోబదిల్లా గవర్నరు అతన్ని శిక్షించడానికి కారణం అదే కావొచ్చు — అన్నాడు ఈ వైద్యశాస్త్రవేత్త.

కొలంబస్ రోగపీడితుడైనప్పటికీ అతని యాత్ర మానలేదు. ఆఖరియాత్రని ముగించుకుని 1504 లో తిరిగి వచ్చాడు. అప్పుడతన్ని ఒడ్డుకి మోసుకు రావలసి వచ్చింది అతని శరీరం తూట్లు పడినట్లు అయిపోయింది అతని అవయవాలు స్తంభించిపోయాయి అతని మెదడు దెబ్బ తిన్నది. ఇవన్నీ తీవ్రమైన సిఫిలిస్ లక్షణాలు. అతను 1506 మే ఇరవయ్యవ తేదీన మరణించాడు.

(ఇంకా వుంది)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.



"ఊరికి ఉపకారి"లో చలం, ఆరతి

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

